# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com



శిష్టకరణ సాధికార సమితి ఆధ్వర్యంలో జోరుగా తెదేపా సభ్యత్వ నమోదు

సంపుటి:13 | సంచిక:166 | మంగళవారం | నవంబర్ 05, 2024 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :10 | వెల:రూ 5/-

published from Vijayawada, Ananthapuramu, Kadapa Circulated at AndhraPradesh & Telangana

## దేశంలోనే ఉత్తమ స్పోర్ట్స్ పాలసీగా

# నూతన క్రీడా పాలసీ

## ఉద్యోగాల్లో స్పోర్ట్స్ కోటా పెంపు


ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువస్తోన్న స్పోర్ట్స్ పాలసీపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. అన్ని రాష్ట్రాల కంటే మిన్నగా ఏపి స్పోర్ట్స్ నూతన పాలసీ ఉంటుందని సీఎం అన్నారు. అందరికీ క్రీడలు అనే విధానంతో తీసుకువచ్చిన పాలసీపై అధికారులతో సీఎం చర్చించారు. రాష్ట్రాన్ని క్రీడా కేంద్రంగా మార్చేందుకు నాలుగు మిషన్ ఆబ్జెక్ట్స్ తో పాలసీని సిద్ధం చేశారు. స్పోర్ట్స్ ఫర్ ఆల్, నర్చర్ టాలెంట్, స్పోర్ట్స్ ఎకో సిస్టం, గ్లోబల్ విజిబిలిటీ అనే అంశాల ప్రాతిపదికగా పాలసీని రూపొందించారు. ఈ నాలుగు మిషన్ ఆబ్జెక్ట్స్ లో అందరికీ ఆటలు, టాలెంట్ గుర్తింపు, ప్రపంచ స్థాయి శిక్షణ, ప్రోత్సాహకాలు, క్రీడాకారులకు మద్దతు, ఉద్యోగ భద్రత, ప్రపంచ స్థాయి సౌకర్యాలు, క్రీడా సంఘాలతో సమన్వయం, టెక్నాలజీ వాడకం, ప్రైవేటు రంగంతో కలిసి పనిచేయడం, జాతీయ, అంతర్జాతీయ స్థాయి ఈవెంట్స్ నిర్వహణ, స్పోర్ట్స్ టూరిజం వంటి అంశాలకు ప్రాధాన్యతనిచ్చారు.

ఇతర రాష్ట్రాల్లో ఉన్న పాలసీల కంటే మెరుగైన అంశాలను చేర్చారు. గ్రామ స్థాయి నుంచి క్రీడల ప్రోత్సాహకానికి అవసరమైన ప్రణాళికను పొందుపరిచారు. ఇందులో భాగంగా పలు ప్రతిపాదనలకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు. ఇప్పటి వరకు ఉద్యోగాల్లో ఉన్న క్రీడా కోటా రిజర్వేషన్ ను 2 శాతం నుంచి 3 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. యూనిఫాం సర్వీసెస్ లో 3 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని పాలసీలో ప్రతిపాదించారు.

శాప్ లో గ్రేడ్ 3 కోచ్ ల కోసం ఇంటర్నేషనల్ మెడల్స్ సాధించిన వారికి 50 శాతం రిజర్వేషన్ కల్పించనున్నారు. ఒలంపిక్స్, ఏషియన్ గేమ్స్, వరల్డ్ చాంపియన్స్, నేషనల్ గేమ్స్, ఖేలో ఇండియా గేమ్స్, నేషనల్ స్కూల్ గేమ్స్ లో పతకాలు పొందిన వారికి ఇచ్చే ప్రోత్సాహకాన్ని భారీగా పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు.

మిగతా 2లో



రాష్ట్రాన్ని క్రీడా కేంద్రంగా మార్చేందుకు నాలుగు లక్ష్యాలతో పాలసీ రూపకల్పన

ఉద్యోగాల్లో స్పోర్ట్స్ కోటా 2 నుంచి 3 శాతానికి పెంచుతూ నిర్ణయం

ఒలంపిక్స్, ఏషియన్ గేమ్స్ విజేతలకు ఇచ్చే ప్రోత్సాహకం భారీగా పెంపు

ఒలంపిక్స్ లో బంగారు పతకం సాధిస్తే ఇచ్చే ప్రోత్సాహకం రూ.75 లక్షల నుండి రూ.7 కోట్లకు పెంపు

స్పోర్ట్స్ ఫర్ ఆల్ విధానంతో నూతన క్రీడా పాలసీకి సీఎం చంద్రబాబు ఆమోదం

# నేను హోం మంత్రి అయితే పరిస్థితులు వేరేలా ఉంటాయి

## పోలీసులపై నిప్పులు చెరిగిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

ప్రజాభూమిప్రతినిధి,పిఠాపురం

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సొంత నియోజకవర్గం పిఠాపురంలో పర్యటించారు. పిఠాపురంలో ఏర్పాటు చేసిన సభ లో పాల్గొన్న పవన్ కల్యాణ్... రాష్ట్రంలోని పోలీసులపై నిప్పులు చెరిగారు. గత ప్రభుత్వ పాలనలో గరుడ్ అనే ఎస్పీ తనపై జులుం ప్రదర్శించాడని వెల్లడించారు. ప్రజలకు అభివాదం చేస్తుంటే, కూర్చోమంటూ తనను భయపెట్టే ప్రయత్నం చేశాడని వివరించారు. "నన్ను కూర్చోమని భయపెడతారు సరే.. మరి ఒక రేపిస్టును మీరు ఎందుకు వదిలేస్తారు? ఒక ముఖ్యమంత్రిని చంపేస్తామని చెప్పినవాడ్ని ఎందుకు వదిలేస్తారు మీరు? మాకు ఈ అన్యాయం జరుగుతోంది అని సోషల్ మీడియాలో పెడితే, అన్యాయానికి కారకులైన వారిని మీరు వదిలేస్తారు!

గత ప్రభుత్వ పాలన తాలూకు ఫలితాలు ఇవన్నీ. అప్పులు ఎలా వారసత్వంగా వస్తాయో, వీరు చేసిన నేరాలు కూడా అలాగే వారసత్వంగా వచ్చాయి. వీళ్లు చేసిన అలసత్వం కూడా వారసత్వంగా వచ్చింది. అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచి చెబుతున్నాను... లా అండ్ ఆర్డర్ బలంగా అమలు చేయండి అని చెబుతుంటే, పోలీసు ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదు. ఇదివరకేమో శాంతిభద్రతలు మొత్తం నియంత్రణలో లేకుండా చేసేశారు, ఇప్పుడేమో ధర్మబద్ధంగా శాంతిభద్రతలు అమలు చేయమంటుంటే ఆలోచిస్తున్నారు... ఎందుకు మీనమేషాలు లెక్కిస్తున్నారో అర్థం కావడంలేదు.

క్రిమినల్ కు కులం ఉండదు, క్రిమినల్ కు మతం ఉండదు... పోలీసు అధికారులకు ఎన్నిసార్లు చెప్పాలి? ఒకడ్ని అరెస్ట్ చేయాలంటే కులం సమస్య వస్తుందంటారు... కులం సమస్య ఎందుకు వస్తుంది? మూడేళ్ల ఆడబిడ్డను రేప్ చేస్తే కులాన్ని వెనుకేసుకొస్తారా మీరు? ఏం మాట్లాడుతున్నారు మీరు? మీరు ఐపీఎస్ చదివారు కదా... ఇండియన్ పీనల్ కోడ్ ఏం చెబుతోంది మీకు? క్రిమినల్స్ ను వెనకేసుకురమ్మని భారతీయ శిక్షా స్మృతి చెబుతోందా మీకు? పోలీసు అధికారులు మారాలి... ఇదే మీకు చివరి హెచ్చరిక!

మిగతా 2లో



సొంత నియోజకవర్గంలో పవన్ పర్యటన

పిఠాపురం సభకు హాజరు

పోలీసులు మీనమేషాలు లెక్కిస్తున్నారంటూ ఆగ్రహం

బాధ్యతగా వ్యవహరించాలని హోంమంత్రి అనితకు సూచన

పరిస్థితి చేయి దాటితే తాను హోం శాఖను తీసుకుంటానని వ్యాఖ్యలు

# అమరావతి అభివృద్ధి పనులకు తొలగిన అడ్డంకులు

-సాంకేతిక కమిటీ నివేదికలోని 23 ప్రతిపాదనల ప్రకారం పాత టెండర్లు క్లోజ్

-హైకోర్టు, అసెంబ్లీ మినహా మిగతా పనులకు డిశంబరు 31 లోపు నూతన టెండర్లు

-హైకోర్టు, అసెంబ్లీ భవన నిర్మాణాలకు జనవరి లోపు నూతన టెండర్లు

-రానున్న మూడేళ్లలో అమరావతి అభివృద్ధి పనులు అన్నీ పూర్తి

-రాష్ట్ర పురపాలక & పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

అమరావతి అభివృద్ధి పనులకు అడ్డంకిగా ఉన్న పాత టెండర్లను క్లోజ్ చేసే మార్గం సుగమం అయ్యిందని, త్వరలోనే నూతన టెండర్లను పిలిచే ప్రక్రియను ప్రారంభించి రానున్న మూడేళ్లలో అమరావతి అభివృద్ధి పనులను అన్నింటినీ పూర్తి చేస్తామని రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అధ్యక్షతన 39 వ సీఆర్డీఏ సమావేశం రాష్ట్ర సచివాలయంలో జరిగిందని... ఈ సమావేశంలో రాజధాని అమరావతి అభివృద్ధి పనులకు సంబంధించి పలు నిర్ణయాలు తీసుకో వడం జరిగిందని తెలిపారు. అమరావతి అభివృద్ధి పనులకు సంబందించి 2014-19 మద్యకాలంలో రూ.41 వేల కోట్ల విలువైన టెండర్లను పిలిచి, వాటిలో దాదాపు రూ.35 వేల కోట్ల విలువైన పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. వీటిలో హైకోర్టు, అసెంబ్లీ భవనాలతో పాటు ప్రధాన రహదారులు, ఇతర రహదారులు, హైకోర్టు జడ్జిలు, మంత్రులు, అధికారుల వసతి గృహాల నిర్మాణాలకు సంబందించిన పలు పనులను చేపట్టడం జరిగిందన్నారు.

మిగతా 2లో

## సముద్ర జలాలు కలుషితం కాకుండా అరబిందో, దివీస్ పరిశ్రమలు జాగ్రత్తలు పాటించాలి

### ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



ప్రజాభూమి, గొల్లప్రోలు

సముద్ర జలాలు కలుషితం కాకుండా అరబిందో, దివీస్ పరిశ్రమలు తగు జాగ్రత్తలు పాటించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. గొల్లప్రోలులోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం పవన్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన సభలో పవన్ మాట్లాడుతూ అరబిందో, దివీస్ పరిశ్రమలు శుద్ధి చేయకుండా వ్యర్థాలు సముద్ర జలాలలోనికి వదిలి వేస్తున్నా రని తరచూ తనకు మత్స్యకారులు ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. ఫార్మా పరిశ్రమల వల్ల దేశానికి ఆదాయం వస్తుందని అయినప్పటికీ తగు జాగ్రత్తలు పాటించవలసిన బాధ్యత ఆయా పరిశ్రమల యాజ మాన్యంపై ఉందన్నారు. రాష్ట్రంలో 974 కిలోమీటర్ల మేర సముద్ర తీర ప్రాంతం ఉందని సముద్ర జలాలు కలుషితం కావడం వల్ల సముద్రంలో జీవచరాలకు హాని కలుగుతుందని, దీనివల్ల వేలాదిమంది మత్స్యకారులు జీవనోపాధిని కోల్పోతారని తెలిపారు.

మిగతా 2లో



## కేంద్రమంత్రి జేపీ నడ్డాతో ఎంపీ లావు శ్రీ కృష్ణదేవ రాయలు భేటీ..!

## మరో ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు షెడ్యూల్ విడుదల




ప్రజాభూమిప్రతినిధి, అమరావతి:-

తూర్పుగోదావ రి- ప శ్చిమ గోదావరి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానంలో ఉప ఎన్నికకు రంగం సిద్ధమైంది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం నేడు షెడ్యూల్ విడుదల చేసింది. తూర్పుగోదావరి-పశ్చిమ గోదావరి ఉపాధ్యాయ ఎమ్మె ల్సీగా ఉన్న షేక్ సాబ్జీ రోడ్డు ప్రమాదంలో మరణించడంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. దీంతో ఇక్కడ ఉప ఎన్నిక కోసం ఈ నెల 11న నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు ఈసీ తెలిపింది. నవంబర్ 18వరకు నామినేషన్లు స్వీకరించి.. 19న నామినేషన్లను పరిశీలన చేపడతారు.

మిగతా 2లో




## గత ప్రభుత్వం చేసిన పనులతో మేము ఇబ్బందులు పడుతున్నాం -మంత్రి నిమ్మల

2

ప్రజాభూమి

## కార్టూన్లు వేసినా కేసులు పెడుతున్నారు : మనోహర్ రెడ్డి

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

వైసీపి సోషల్ మీడియాపై ప్రభుత్వం కక్ష కట్టి కేసులు పెడుతోంది. కృష్ణా జిల్లాలో నిన్న ఒక్కరోజే 42 కేసులు పెట్టారు. వరదల్లో జరిగిన అక్రమాలపై ప్రశ్నించారని కేసులు పెడుతున్నారు అని వైసీపి లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మనోహర్ రెడ్డి అన్నారు. మంచిపనుల మీద గత ప్రభుత్వాలు డ్రైవ్ చేసేవి. కానీ కూటమి ప్రభుత్వం ప్రత్యర్థులపై కేసులు పెట్టటానికి డ్రైవ్ చేస్తోంది. సుప్రీం కోర్టు మార్గదర్శకాలను కూడా పక్కనపెట్టి పోలీసులు వ్యవహరిస్తున్నారు. 41a నోటీసులు కూడా ఇవ్వకుండా అరెస్టులు చేస్తున్నారు. కుటుంబ సభ్యులకు కూడా సమాచారం ఇవ్వటం లేదు. నాలగైదు స్టేషన్లు తిప్పి భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. అధికార కూటమికి తలొంచి అక్రమ కేసులు పెడితే ప్రయివేటు కేసులు వేస్తాం. ప్రభుత్వం ఇచ్చిన లెక్కలతో కార్టూన్లు వేసినా కేసులు పెడుతున్నారు. టీవీల్లో వచ్చే వార్తలను పోస్టు చేసినా కూడా కేసులు పెట్టటం ఏంటి అని మనోహర్ రెడ్డి ప్రశ్నించారు.

# దేశంలోనే ఉత్తమ స్పోర్ట్స్ పాలసీగా నూతన క్రీడా పాలసీ

మొదటిపేజీ తరువాయి

ఇప్పటి వరకు ఈ ప్రోత్సాహకాల్లో హర్యానా రాష్ట్రం ముందుండగా...ముఖ్యమంత్రి సూచనలతో కొత్త పాలసీలో అన్ని రాష్ట్రాల కంటే ఎక్కువ ప్రోత్సాహాలు ప్రతిపాదించారు. పతకాలు సాధించే క్రీడాకారులకు భారీ ప్రోత్సాహకాలుపతకాలు సాధించే వారికి మంచి ప్రోత్సాహకాలు అందిస్తే క్రీడల పట్ల అందరికీ ఆసక్తి పెరుగుతుందని సీఎం అభిప్రాయపడ్డారు. ఆటలు ఆడేవాళ్లకు గుర్తింపు, గౌరవం ఇవ్వాలని సీఎం అన్నారు. ఒలంపిక్స్ లో బంగారు పతకం సాధించిన వారికి ఇప్పటి వరకు రూ.75 లక్షలు ఇస్తుండగా...దీన్ని ఇకపై రూ.7 కోట్లు ఇవ్వాలని నిర్ణయించారు. అలాగే రజత పతకం సాధించిన వారికి రూ.50 లక్షలు ఇస్తుండగా.....ఇకపై రూ.5 కోట్లు, కాంస్య పతకం సాధించిన వారికి ఇప్పటి వరకు రూ. 30 లక్షలు ఇస్తుండగా ఇకపై రూ.3 కోట్లు ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు. అలాగే ఒలంపిక్స్ లో పాల్గొన్న వారికి రూ.50 లక్షల చొప్పున ప్రోత్సాహకం ఇవ్వాలని సీఎం సూచించారు. అదే విధంగా ఏషియన్ గేమ్స్ లో బంగారు పతకం సాధించిన వారికి రూ.4 కోట్లు, రజత పతకం సాధించిన వారికి రూ.2 కోట్లు, కాంస్య పతకం సాధించిన వారికి రూ.1 కోటి చొప్పున ప్రోత్సాహకం ఇవ్వాలని అభిప్రాయపడ్డారు. ఏషియన్స్ గేమ్స్ లో పాల్గొన్న వారికి రూ.10 లక్షలు ఇవ్వాలని సూచించారు.

వరల్డ్ ఛాంపియన్ షిప్, వరల్డ్ కప్ పోటీల్లో బంగారు పతకం సాధించిన వారికి రూ.50 లక్షలు, రజతం సాధించిన వారికి రూ.35 లక్షలు, కాంస్యం సాధించిన వారికి రూ.25 లక్షలు ఇవ్వనున్నారు. నేషనల్ గేమ్స్ లో బంగారు పథకం సాధించిన వారికి రూ.10 లక్షలు, రజతం సాధించిన వారికి రూ.5 లక్షలు, కాంస్య పథకం సాధించిన వారికి రూ.3 లక్షల ప్రోత్సాహం ఇవ్వాలని ప్రతిపాదనలు చేశారు. ఖేలో ఇండియా గేమ్స్, నేషనల్ స్కూల్ గేమ్స్ లో బంగారు పతకం సాధించిన వారికి రూ.2.50 లక్షలు, రజత పతకం సాధించిన వారికి రూ.2 లక్షలు, కాంస్యం సాధించిన వారికి రూ.1 లక్ష చొప్పున ప్రోత్సాహం ఇవ్వాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఒలంపిక్, ఏషియన్ గేమ్స్ లో పతకాలు సాధించిన వారికి గ్రూప్-1 ఉద్యోగులుగా నియమిస్తామని తెలిపారు. అదే విధంగా స్పోర్ట్స్ సిటీగా అమరావతిని రూపొందించడంతో పాటు తిరుపతి, వైజాగ్, అమరావతిలో ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లు ఏర్పాటు చేయాలన్నారు. కడప, విజయవాడ, విజయనగరం క్రీడా పాఠశాలలు ఏర్పాటు చేయాలన్నారు. ఇందులో విజయనగరం క్రీడా పాఠశాల గిరిజనుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలన్నారు. మండల, నియోజకవర్గ స్థాయిలో క్రీడా వికాస కేంద్రాలు, గ్రామ పంచాయతీల్లో క్రీడా మైదానాలు ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాల్లో సాంప్రదాయ క్రీడలను ప్రోత్సహించాలన్నారు. ప్రస్తుతం దేశంలో అత్యంత పాపులర్ అయిన స్పోర్ట్స్ లీగ్స్ లో ఏపీ నుండి జట్లు ప్రాతినిధ్యం వహించేలా చూడాలన్నారు. ఏపీకి వరంగా సముద్ర తీరం, కొండలు, అడవులు ఉన్నాయని...మౌంటెయిన్ బైకింగ్, వాటర్ స్పోర్ట్, నేచర్ ఫోటో గ్రఫీ, ట్రెక్కింగ్ వంటి వాటిని ఏర్పాటు చేయాలన్నారు. ఆటలు అంటే క్రికెట్ ఒక్కటే కాదని...అన్ని ఆటలను ప్రోత్సహించాలని సిఎం అన్నారు. ఆటలను తమ గోల్ గా ఎంచుకునేవారికి ఉద్యోగ భద్రత కల్పిస్తే మంచి ఫలితాలు వస్తాయని...ఎక్కువ మంది ఆ వైపు ప్రయాణం చేస్తారని సిఎం అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తీసుకువచ్చిన విధానాల కారణంగా అనేక మంది క్రీడాకారులు తయారయ్యారని...వారు ఒలంపిక్స్ లో కూడా సత్తా చాటారని సిఎం అన్నారు. పిపిపి విధానంతో పాటు....స్వచ్ఛంధంగా ఆసక్తి చూపే వ్యక్తులు, సంస్థల ద్వారా మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలని అన్నారు. ఈ సూచనల ప్రకారం మార్పులు చేసి కేబినెట్ లో నూతన పాలసీ తీసుకురావాలని సీఎం అధికారులను ఆదేశించారు. సమీక్షలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, శాప్ ఛైర్మన్ అనిమిని రవి నాయుడు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేను హోం మంత్రి అయితే పరిస్థితులు వేరేలా ఉంటాయి

మొదటిపేజీ తరువాయి

పోలీసు అధికారులకు చెబుతున్నాను, డీజీపీ గారికి కూడా చెబుతున్నాను... ఇంటెలిజెన్స్ అధికారులకు, జిల్లా ఎస్పీలకు చెబుతున్నాను... జిల్లా కలెక్టర్లకు చెబుతున్నాను... అభివృద్ధికి లా అండ్ ఆర్డర్ చాలా కీలకమైనది. హోంశాఖ మంత్రి అనిత గారికి కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. వైసీపీ వ్యక్తులు ఇష్టం వచ్చినట్టు రౌడీల్లా వ్యవహరిస్తుంటే మీరేం చేస్తున్నారు? ఆడబిడ్డలను అవమానిస్తుంటే మీరు చర్యలు తీసుకోరా? మీరు బాధ్యతగా వ్యవహరించండి... చట్టపరంగా బలంగా వ్యవహరించండి. నేను పంచాయతీరాజ్ శాఖ మంత్రిని... హోంమంత్రిని కాను. పరిస్థితి చేయిదాటితే నేనే హోంశాఖను తీసుకుంటాను... నేను హోంశాఖను తీసుకుంటే యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ లా వ్యవహరిస్తాను. డిప్యూటీ సీఎం పదవి పోయినా ఫర్వాలేదు... ప్రజల కోసం పోరాటం చేయడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటాను.ఇళ్లలోకి వచ్చి రేప్ లు చేస్తాం అని సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు... అది భావప్రకటనా స్వేచ్ఛ అని వైసీపీ నేతలు అంటున్నారు. తెగేదాకా లాగకండి... ఈ ప్రభుత్వానికి సహనం ఎంతుంటుందో, ఈ ప్రభుత్వానికి తెగింపు కూడా పదింతలు ఎక్కువ ఉంటుంది. అధికారంలో ఉన్నాం కాబట్టే సంయయనం పాటిస్తున్నాం... చేతకాక కాదు" అని పవన్ స్పష్టం చేశారు.

# సచివాలయంలో ధరల పర్యవేక్షణపై మంత్రుల కమిటీ భేటీ..!

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

సచివాలయంలో రాష్ట్ర ఆహారం, పౌరసరఫరాల, వినియోగదారుల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన ధరల పర్యవేక్షణ పై మంత్రుల కమిటీ సమావేశం అయ్యింది. ఈ సమావేశంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అయితే ఇందులో బియ్యం, కందిపప్పు, టమోటా, ఉల్లి ధరల నియంత్రణపై చర్చ జరిపారు. టమోటా, ఉల్లి నిల్వ చేసుకునే పద్ధతులపై మంత్రుల కమిటీ అధ్యయనం చేసింది. ప్రస్తుత మార్కెట్ లో ధరల పరిస్థితిని సమీక్షించారు మంత్రులు, అధికారులు. ప్రత్యేక కౌంటర్లలో అమ్మకాల ద్వారా బియ్యం ధరల స్థిరీకరణ జరిగినట్లు అలాగే కందిపప్పు ధరలు తగ్గినట్లు గుర్తించారు.ఇక కేంద్రం దిగుమతి సుంకం పెంపుతో వంటనూనె ధరలు పెరిగినట్లు గుర్తించారు. పెరిగిన వంటనూనె ధరల నుంచి ప్రజలకు ఉపశమనం కలిగించడానికి కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రత్యేక కౌంటర్ల ద్వారా లీటర్ పామాయిల్ 110 రూపాయలకు అమ్ముతుంది ప్రభుత్వం. దిగుమతి దారులు, హోల్ సేల్ నిర్వాహకులు, రిటైల్ దారులతో ప్రభుత్వం చర్చలు జరిపి అనంతరం రాయితీ ధరలపై వంటనూనెను అమ్మకానికి క్యూ ఆర్ కోడ్ ద్వారా అమ్మకాలు చెప్పటింది. రాష్ట్రవ్యాప్తంగా బియ్యం కందిపప్పు పంచదారను సబ్సిడీ ధరలకు సప్లై చేస్తుంది.

# సముద్ర జలాలు కలుషితం కాకుండా అరబిందో, దివీస్ పరిశ్రమలు జాగ్రత్తలు పాటించాలి

మొదటిపేజీ తరువాయి

అరబిందో, దివీస్ పరిశ్రమల వల్ల సముద్ర జలాలు కలుషితం కావడం లేదని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు చెబుతున్నారని ఈ అంశంపై లోతుగా అధ్యయనం చేపట్టవలసిన అవసరం ఉందన్నారు. సముద్ర జలాల కలుషితంపై క్యాబినెట్లో చర్చిస్తానని తెలిపారు. ఈ అంశంపై దివీస్, అరబిందో పరిశ్రమల ప్రతినిధులతోనూ సంబంధిత అధికారులతోనూ సమావేశం ఏర్పాటు చేసి చర్చించవలసిందిగా జిల్లా కలెక్టర్ ను పవన్ ఆదేశించారు. పిఠాపురం అభివృద్ధికి ప్రత్యేక ఏజెన్సీ పిఠాపురంను మోడల్ నియోజక వర్గంగా తీర్చిదిద్దుతానని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చానని ఇందులో భాగంగా నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక ఏజెన్సీ ఏర్పాటు చేస్తున్నట్లు పవన్ తెలిపారు. పిఠాపురం ఏరియా డెవలప్మెంట్ ఏజెన్సీ ద్వారా అభివృద్ధి పనులు నిర్వహిస్తామని వివరించారు. ఇప్పటికే గొల్లప్రోలులోని శుద్ధ గడ్డ కాల్వపై బ్రిడ్జి నిర్మాణానికి 4 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు. స్థానిక సూరంపేటలో అసంపూర్తిగా నిలిచిపోయిన బ్రిడ్జి నిర్మాణానికి 24 లక్షలు, అసంపూర్తిగా నిలిచిపోయిన తహసీల్దార్ కార్యాలయ భవనానికి 28 లక్షలు, అర్బన్ హెల్త్ సెంటర్ భవనానికి 24 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు. గొల్లప్రోలులోని మొగలి సూర్యుడు మంచినీటి చెరువు ఆధునీకరణకు, చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. నియోజకవర్గ పరిధిలోని 33 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో సైన్స్ ల్యాబ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. త్వరలోనే కంప్యూటర్ ల్యాబ్ లు కూడా ఏర్పాటు చేస్తామని చెప్పారు. మనబడి మన భవిష్యత్తు పథకంలో భాగంగా గొల్లప్రోలు నెం.2 మండల పరిషత్ పాఠశాలలో 62 లక్షల రూపాయల వ్యయంతో అదనపు తరగతి గదులు నిర్మించామని, బాలుర ఉన్నత పాఠశాలలో తరగతి గదుల నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పిఠాపురంలోని పశువుల సంత ఆధునీకరణకు 1 కోటి 34 లక్షల రూపాయలు మంజూరు చేశామని నవంబరు నెలాఖరు నాటికి పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. పిఠాపురంలోని టీటీడీ కళ్యాణ మండపంలో భోజనశాల, మండపం అభివృద్ధి పనులకు 73 లక్షల రూపాయలతో పంచదార రూపొందించినట్లు వివరించారు. అలాగే రాబోయే రోజులలో 30 పడకలుగా ఉన్న పిఠాపురం ఆసుపత్రిని 100 పడగల ఆసుపత్రిగా తీర్చిదిద్ది ల్యాబ్, స్కానింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తామని ఇందు నిమిత్తం 39 కోట్ల ఏడు లక్షల రూపాయలు త్వరలోనే మంజూరు చేస్తామని తెలిపారు. యు కొత్తపల్లిలో 2 కోట్ల రూపాయల వ్యయంతో టిటిడి కళ్యాణ మండపం నిర్మిస్తామని, వన్నెపూడి గ్రామంలో ఎస్సీ స్మశాన వాటికకు 22 సెంట్ల భూమిని సేకరించి 28 లక్షల రూపాయల వ్యయంతో అభివృద్ధి చేస్తామని వివరించారు. అలాగే చేబ్రోలులో పట్టు రైతులసమస్యను అధ్యయనం చేసేందుకు శాస్త్రవేత్తల బృందాన్ని రప్పించామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో బకాయి ఉన్న ఇన్సెంటివ్ 2 కోట్ల 79 లక్షల రూపాయలు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాగా పట్టుపురుగులు గూడు పెట్టక నష్టపోయిన రైతులకు తక్షణ సహాయంగా 11 లక్షల రూపాయలను మంజూరు చేస్తున్నట్లు పవన్ ప్రకటించి రైతులకు చెక్కు అందజేశారు.



అంతకుముందు నియోజకవర్గ పరిధిలో 143 మంది దివ్యాంగులకు 30 లక్షల 56 వేల రూపాయల విలువైన ఉపకారణాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షాద్ మోహన్ షగిలి, ఎస్ పి విక్రాంత్ పాటిల్, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, జనసేన కాకినాడ జిల్లా అధ్యక్షుడు తుమ్మల బాబు, మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ, జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్, జనసేన నాయకులు కడారి తమ్మయ్య నాయుడు, బసా చిట్టిబాబు, శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ గొల్లపల్లి బాబి, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ బుర్రా కృష్ణంరాజు, తహసిల్దార్ సత్యనారాయణ,పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అమరావతి అభివృద్ది పనులకు తొలగిన అడ్డంకులు

మొదటిపేజీ తరువాయి

అయితే గత ప్రభుత్వం మూడు రాజధానులు అంటూ ఈ పనులన్నింటినీ నిర్వహించేందుకు ఏమాత్రము శ్రద్ధ చూపకుండా వదిలేయడం జరిగిందన్నారు. పనులను ప్రారంభించిన పలు కాంట్రాక్టు ఏజన్సీలు నిర్వహించిన పనులకు కూడా బిల్లులను చెల్లించ కుండా పెద్ద ఎత్తున బకాయిలను పెట్టడం జరిగిందన్నారు. ఈ పాత టెండర్లకు సంబందించిన పలు సమస్యలను పరిష్కరించిన తదుపరే నూతన టెండర్లను పిలవాలనే ఉద్దేశ్యంతో పాత టెండర్లను క్లోజ్ చేసేందుకు విధి విధానాలను రూపొందించేందుకై చీఫ్ ఇంజనీర్లతో కూడిన సాంకేతిక కమిటీని జూలై 24 న ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దాదాపు 23 పాయింట్లతో అక్టోబరు 29 న ఆ కమిటీ ఒక నివేదికను ప్రభుత్వానికి అందజేయడం జరిగిందన్నారు. నేటి సీఆర్డీఏ సమావేశంలో ఆ నివేదికపై పూర్తి స్థాయిలో చర్చించిన తదుపరి ఆమోదం తెల్పడం జరిగిందన్నారు. కమిటీ సిఫార్సు చేసిన 23 ప్రతిపాదనల ప్రకారం పాత టెండర్లను అన్నింటినీ క్లోజ్ చేసిన తదుపరి నూతన టెండర్లను పిలవడం జరుగుతుందన్నారు. హైకోర్టు, అసెంబ్లీ మినహా మిగతా పనులకు డిశంబరు 31 లోపు మరియు హైకోర్టు, అసెంబ్లీ భవన నిర్మాణాలకు జనవరి లోపు నూతన టెండర్లను పిలవడం జరుగుతుందని మంత్రి తెలిపారు. రానున్న మూడేళ్లలో అమరావతి అభివృద్ధి పనులు అన్నీ పూర్తి చేయడం జరుగుతుందని, ఐదేళ్లలో ప్రపంచంలోని ఐదు ఉత్తమ నగరాల్లో అమరావతి ఒకటిగా విరాజిల్లుతుందనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

అమరావతి అభివృద్ధి పనులకు సంబందించి ప్రపంచ బ్యాంక్ రూ.15 వేల కోట్లు ఇవ్వడానికి అంగీకారం తెలిపిందని, అయితే వరద నివారణా పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ఆ బ్యాంకు ప్రతినిధులు కోరడం జరిగిందన్నారు. అందుకు తగ్గట్టుగా అమరావతి రాజధాని 217 చ.కి. కోర్ క్యాపిటల్ పరిధిలోను మరియు బయట పలు చోట్ల రిజర్వాయర్లు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. క్యాపిటల్ సిటీ పరిధిలో కొండవీటి, పాలవాగు, గ్రావిటీ కెనాల్ రిజర్వాయర్లను మరియు క్యాపిటల్ సిటీకి బయట నీరుకొండ, కృష్ణాయపాలెం, శాఖమూరు మరియు ఉండవల్లి ప్రాంతాల్లో స్టోరేజ్ రిజర్వాయర్లను నెదర్లాండ్ డిజైన్ల ప్రకారం నిర్మించనున్నట్లు ఆయన తెలిపారు.అమరావతి చుట్టూ బైపాస్ రహదారులు నిర్మాణం జరుగుతున్నప్పటికీ గతంలో నిర్ణయించిన ప్రకారం ఇన్నర్ రింగ్ రోడ్డు,ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం చేస్తామన్నారు.

# కేంద్రమంత్రి జేపీ నడ్డాతో ఎంపీ లావు శ్రీ కృష్ణదేవరాయలు భేటీ..!



న్యూఢిల్లీ:కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డాతో టీడీపీ ఎంపీ లావు శ్రీ కృష్ణదేవరాయలు భేటీ అయ్యారు. నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఫార్మా సూటికల్ ఎడ్యూకేషన్ అండ్ రీసెర్చ్ త్వరగా ఏర్పాటు చేయాలని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి నడ్డాను కోరారు. నైపర్ సంస్థ గడిచిన ఆరేళ్లుగా ఆగిపోయిందని.. దానిని విశాఖపట్నంలో ఏర్పాటు చేసే విషయం పై చర్చించారు ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు. నైపర్ సంస్థకు భూమితో పాటు అన్ని విధాలుగా సహకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. దాదాపు 30వేల నుంచి 40వేల కోట్లు ఫార్మా ఎగుమతులు విశాఖ కేంద్రంగా జరుగుతున్నాయని కేంద్ర మంత్రికి తెలిపారు. వీటికి అనుగుణంగా నైపర్ ని విశాఖపట్టణంలో ఏర్పాటు చేస్తే.. బాగుంటుందని కేంద్ర మంత్రికి చెప్పానని వెల్లడించారు. కేంద్ర మంత్రి జేపీ నడ్డా సానుకూలంగా స్పందించారని ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు తెలిపారు. గల్ఫ్ దేశాలకు వెళ్లే వారికి చేయాల్సిన ఆరోగ్య పరీక్ష కేంద్రాలను ఉత్తరాంధ్రలో కానీ.. రాయలసీమలో కానీ ఏర్పాటు చేయాలని కోరినట్టు తెలిపారు.

# గత ప్రభుత్వం చేసిన పనులతో మేము ఇబ్బందులు పడుతున్నాం

ప్రజాభూమిప్రతినిధి,కర్నూలు

93 శాతం స్ట్రైక్ రేటులో ఎలా గెలిచామో.. రాబోయే ఎన్నికల్లో కూడా అదే స్ట్రైక్ రేట్ రావాలి. నాయకుల మధ్య.. కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టేందుకు వైసీపీ సోషల్ మీడియా పని చేస్తుంది అని మంత్రి నిమ్మల రామానాయుడు ఆరోపించారు. ప్రభుత్వం ఉచిత ఇసుక విధానం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుంది. ఇసుక వ్యాపారం చేయరాదు.. అమల్లో కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. గత ప్రభుత్వం ఇసుక లూటి చేయడంతో గ్రీన్ ట్రిబ్యునల్ కేసుల వల్ల కొన్ని ఇబ్బందులు పడుతున్నాం అని పేర్కొన్నారు.అలాగే పంచాయతీ సెక్రెటరీ లెటర్ తీసుకొని.. ఇంటికి ఇసుక తీసుకు వెళితే.. అధికారులు అడ్డుకుంటే వారిని సస్పెండ్ చేస్తాం. గోదావరి జిల్లాలో ఒక్కో రీచ్ కు రూ.30 కోట్లు కట్టేలా గత ప్రభుత్వంలో చేసింది. ఆ డబ్బును కట్టలేక కాంట్రాక్టర్లు ఆత్మహత్య చేసుకున్న సందర్భాలు ఉన్నాయి. అక్రమ వ్యాపారం చేస్తే.. తన మన అన్న బేదం లేకుండా అందరిపై చర్యలు ఉంటాయని సీఎం చంద్రబాబు చెప్పారు. ఇరిగేషన్ ప్రాజెక్టులు అవసరం ఉంది. 8 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. 2 లక్షల ఎకరాలకు నీళ్లు అందడంలేదు. నాడు ఎన్టీఆర్.. నేడు చంద్రబాబు నీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇచ్చారు. అసంపూర్తిగా ప్రాజెక్టులు పూర్తి చేస్తాం అని మంత్రి నిమ్మల మాట ఇచ్చారు.జనరల్ ఎలక్షన్స్ లో కూటమి 93శాతం స్ట్రైక్ రేట్ తో గెలిచిందని, ఇంక ముందు జరిగే అన్ని ఎన్నికల్లోనూ 93శాతం స్ట్రైక్ రేట్ దాటేలా కూటమి నేతలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. సాగునీటి సంఘాలు, కో ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ల ఎన్నికల్లో గెలుపుదిశగా కూటిమి నేతలు పనిచేయాలన్నారు. జిల్లాలో పెండింగ్ లో ఉన్న ఇరిగేషన్ ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేస్తామన్నారు. రాయలసీమ వరప్రదాయని హంద్రీనీవా ప్రాజెక్టు సామర్ధ్యం పెంచేలా ఈనెలలో పనులు పునఃప్రారంభిస్తామన్నారు.

వలసలను అరికట్టేందుకు చర్యలు చేపడతామన్నారు. సీజనల్ హాస్టల్స్ ను ప్రారంభించేలా మంత్రి నారాలోకేష్, ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తామన్నారు. వెంటిలేటర్ పై ఉన్న వైసీపీ అసత్యాలు, అబద్ధాలు ప్రచారం చేస్తున్నారన్నారు. కూటమి నేతల మధ్య వివాదాలు అంటూ సోషల్ మీడియాలో విష ప్రచారం చేస్తున్నారన్నారు. ఉచిత ఇసుకను ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నామన్నారు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో ఉన్న 8లక్షల ఎకరాల్లో 20శాతానికి కూడా సాగు నీరందడం లేదన్నారు. ఎవరేమనుకున్నా టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి మరో 30ఏళ్లు ఉంటుందన్నారు. దానికి తగ్గట్టుగా నాయకులు సిద్ధమై పని చేయాలన్నారు. నాయకులను వదులుకుంటాం కానీ 3పార్టీల పొత్తు మాత్రం వదులుకోమని గుర్తించాలన్నారు.హంద్రీనీవా ప్రాజెక్టులో 2014-19 లో చేసిన పనులు తప్ప, వైసీపీ పాలనలో ఒక్క రూపాయి ఖర్చు పెట్టలేదన్నారు. రాజధాని అమరావతి నుండి కర్నూలు రావడానికి ఒక్క ట్రైన్ సదుపాయం కూడా లేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో యురేనియం నిక్షేపాల సర్వేకు అనుమతులిచ్చి, ఇప్పుడు వైసీపీ నేతలు ఆందోళనలు చేస్తున్నారన్నారు. యురేనియం సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని, టమాటా, ఉల్లి రైతులను ఆదుకోవడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు.

# మరో ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు షెడ్యూల్ విడుదల

మొదటిపేజీ తరువాయి

నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు నవంబర్ 21గా పేర్కొన్నారు. డిసెంబర్ 5 (గురువారం)న ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ నిర్వహించి.. డిసెంబర్ 9న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు ప్రకటించనున్నట్లు ప్రకటనలో తెలిపారు.గతంలో తూర్పుగోదావరి- పశ్చిమ గోదావరి ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి పీడీఎఫ్ తరఫున గెలిచిన యూటీఎఫ్ నేత షేక్ సాబ్జీ గతేడాది డిసెంబర్ 15న రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన విషయం తెలిసిందే. ఆయన పదవీ కాలం 2027 మార్చి 29 వరకు ఉండటంతో ఇక్కడ ఉప ఎన్నిక నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయించింది.

అక్టోబర్,



## తిరుమాలి కైలాస భూమిని కాపాడండి మహాప్రభో

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం మండలం తిరుమాలి గ్రామంలో ఉన్న కైలాస భూమిని కాపాడాలని మీడియా ముఖంగా గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.ఏలేరు నదిని ఆనుకొని ఉన్న చుట్టు ప్రక్కల గ్రామాల వారు కాలువకి ఒక ప్రక్క గట్టుకి గోడలా నిర్మాణం చేపట్టడం వలన భారీ వర్షాలు కురిసినపుడు మా తిరుమాలి గ్రామం మునిగిపోవడంతో పాటు మా కైలాస భూమి కూడా నీట మునిగి గ్రామ ప్రజలు ఇబ్బంది పడతారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్బంగా కోరుకొండ అప్పారావు,దేశిలంక బాబ్జి మాట్లాడుతూ మా తాత ముత్తాతల నుండి ఉన్న కైలాస భూమిని కాపాడుకోవాలని సొంత ఖర్చులతో అభివృద్ధి పనులు చేయించినప్పటికీ పూర్తి కానీ సమస్య కాబట్టి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,సంబంధిత అధికారులు వెంటనే స్పందించి మా కైలాస భూమిని కాపాడాలని కోరారు.ఏలేరు నదికి ఒకప్రక్క గట్టుకు గోడలా నిర్మాణం చేపట్టడం వల్ల మా కైలాస భూమితో పాటు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూడా మునిగిపోయే అవకాశాలు ఉన్నాయని బోరున విలపించారు. సంబంధిత అధికారులు కైలాస భూమి ప్రాంతాన్ని పరిశీలించి మట్టితో ఎత్తుచేసేలా ప్రణాళికలు చేపట్టి తిరుమాలి గ్రామ ప్రజలకు ఆఖరి మజిలీ విషయంలో న్యాయం చేయాలని మీడియా ముఖంగా కోరారు.

## భాష్యం విద్యాసంస్థల ఆధ్వర్యంలో భాష్యం ప్రీమియర్ లీగ్

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణం ఆర్ఆర్ బిహెచ్ఆర్ గ్రౌండ్స్ నందు కాకినాడ జిల్లా భాష్యం విద్యాసంస్థలు ప్రతిష్టాత్మకంగా భాష్యం భాష్యం ప్రీమియర్ లీగ్, బిపిఎల్ ను ఘనంగా నిర్వహించారు.భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ, డైరెక్టర్ హనుమంతరావు,జోనల్ ఇంచార్జ్ గోవిందరాజు ఆధ్వర్యంలోభాష్యం ప్రీమియర్ లీగ్ క్రికెట్ మ్యాచ్ ను జూనియర్స్ సీనియర్స్ విభాగంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాలేజీ ప్రిన్సిపల్ కేశవరావు మరియు శ్రీసంస్థానంశ్రీ రాములు గా విచ్చేసి విద్యార్థులను అభినందించారు.ఈ క్రికెట్ మ్యాచ్ కు తూర్పుగోదావరి జిల్లా భాష్యం విద్యా సంస్థలైన తుని ,ఏలేశ్వరం, జగ్గంపేట సామర్లకోట,పిఠాపురం,కాకినాడ శాంతినగర్ అశోక్ నగర్,శశికాంత్ నగర్, రామచంద్ర పురం, రాయవరంతదితర పది బ్రాంచ్ లకు సంబంధించిన విద్యార్థులు ఈ క్రికెట్ మ్యాచ్ లో పాల్గొన్నారు.ఈ క్రికెట్ మ్యాచ్ ను జూనియర్స్, సీనియర్స్ విభాగంలో మూడు రోజులపాటు ఆర్ఆర్బీ హెచ్ఆర్ గ్రౌండ్స్ పిఠాపురం నందు జరుగుతాయని పాఠశాల ప్రిన్సిపల్ పోలుపర్తి వేణు తెలిపారు.తమ భాష్యం విద్యార్థులు చదువుతో పాటు ఆటలు,క్రీడల పట్ల ఆసక్తి కనబరుచుటకు భాష్యం విద్యా సంస్థలు ఎప్పుడు ముందుంటాయని విద్యార్థులులో ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఇటువంటి క్రికెట్ మ్యాచ్లు ఎంతో దోహదపడతాయని పాఠశాల ప్రిన్సిపల్ పోలిపర్తి వేణు మరియు కాకినాడ జిల్లా భాష్యం పాఠశాల ప్రిన్సిపల్స్ అందరూ కూడా వివరించారు.4వ తారీఖు జరిగిన సెమీ ఫైనల్ మ్యాచ్లో సీనియర్స్ విభాగంలో రామచంద్రాపురం భాష్యం పాఠశాల విద్యార్థులు విజయం సాధించారు.జూనియర్స్ విభాగంలో తుని పాఠశాల విజయం సాధించారు అని తెలిపారు.

## మద్యం షాపులలో పనిచేసే సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలి... ఏఐటీయూసీ డిమాండ్...

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ




గత ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 3600 ప్రభుత్వ మద్యం షాపులను ఏర్పాటు చేసి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ ఔట్సోర్సింగ్ ప్రాతిపదికన ఇంటర్వ్యూ, సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేసి ఔట్సోర్సింగ్ పరిధిలో రాష్ట్రవ్యాప్తంగా 15,000 మందిని ఎంపిక చేయడం జరిగిందని, కానీ 2024 జరిగిన సార్వత్రిక ఎన్నికల తర్వాత నూతన మద్యం పాలసీ ప్రైవేటీకరణ చేయడం జరిగిందని, దాని వలన సుమారు 15000 మంది ఉద్యోగాలు కోల్పోయి వారి కుటుంబాలతో సహా రోడ్డును పడడం జరిగిందని కాబట్టి వెంటనే రాష్ట్ర ప్రభుత్వం వీరందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఆ సంఘ గౌరవ అధ్యక్షులు చాపర వెంకటరమణ అన్నారు. కరోనా మహమ్మారి ప్రపంచాన్ని వనికిస్తున్న సమయంలో కూడా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్టి దృష్టిలో ఉంచుకొని వారి ప్రాణాలు సైతం లెక్కచేయకుండా కష్టపడి పనిచేశారని అలాంటి వారిని ఉద్యోగాలు లేకుండా చేయడం అన్యాయమని, వారికి బకాయి పడ్డ జీతాలు, బోనస్ లు కూడా చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని వారందరికీ ఉద్యోగ భద్రత కల్పించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ లో ఉద్యోగాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు డోల శంకరరావు, ఏఐటీయూసీ నాయకులు చిక్కాల గోవిందరావు , ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాసరావు , ఏపీ స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్ కాంట్రాక్ట్ %౮% ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ శ్రీకాకుళం నాయకులు కీర్తి ధర్మారావు, బొత్స సంతోష్, పోగోటి వాసుదేవరావు, బత్తిన శ్రీను పాల్గొన్నారు.

## ఎన్డీఏ హయాంలో అభివృద్ధికి పెద్దపీట : రాయుడు అనిల్

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో అభివృద్ధికి పెద్దపీట వేయడం జరుగుతుందని తెలుగుదేశం నాయకు లు, రమణయ్యపేట మాజీ ఎంపిటిసి రాయుడు అనిల్ స్పష్టం చేశారు. గత 15రోజుల క్రితం రమణ య్యపేట గ్రామం బూన్ స్కూల్ వీధి సిసిరోడ్డు పనులకు కాకినాడరూరల్ శాసన సభ్యులు పంతం నానాజీ భూమి పూజ చేయడం జరిగింది. ఆ పనులను రాయుడు అనిల్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ ఈ రోడ్డు చాలా లోతుగా ఉండటం వల్ల చిన్న పాటి వర్షం పడ్డా మునిగిపోయేదని, దాని వల్ల ప్రయాణికులు, ఇక్కడ నివసిస్తున్న వారు చాలా ఇబ్బందులు పడేవారన్నారు. ఈ విషయాన్ని శాసన సభ్యుల పంతం నానాజీ దృష్టికి తీసుకెళ్ళిన వెంటనే సిసిరోడ్డుకు ఎన్ఆర్ఇజిఎస్ నిధులను 20లక్షలను మంజూరు చేయడం జరిగిందని, తొలి విడతగా 10లక్షలు మంజూరయ్యాయని, పూర్తి పారదర్శకతతో రోడ్లు వేయడం జరుగుతుందన్నారు. సమస్యను చెప్పిన వెంటనే స్పందించి నిదులు మంజూరు చేసిన శాసన సభ్యులకు రాయుడు అనిల్తో పాటు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నరేంద్రకుమార్, అధికారులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి ఫుట్బాల్ పోటీల్లో కాకినాడ క్రీడాకారుడు...

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ




జాతీయస్థాయి సంతోష్ ట్రోఫీ ఫుట్బాల్ టోర్నీకి కాకినాడ జిల్లా క్రీడాకారుడు ఎస్ ప్రేమ్ నాథ్ ఎంపికయ్యారు. ఇటీవల గుంటూరు ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో జరిగిన సంతోష్ ట్రోఫీ రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలలో కాకినాడ జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించిన ఎస్ ప్రేమ్ నాథ్ రాష్ట్ర జట్టులో స్థానం సంపాదించి జాతీయస్థాయి పోటీలలో పాల్గొనేందుకు ఎంపికయ్యాడు. ఈ సంధర్భంగా కాకినాడ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ కార్యదర్శి రాజేష్ రావూరి మాట్లాడుతూ కాకినాడ జిల్లా నుండి యువ క్రీడాకారుడు ప్రేమ్ నాథ్ రాష్ట్ర జట్టులో స్థానం సంపాదించడం ఆనందంగా ఉందన్నారు. ఈనెల 15వ తేదీ నుండి 19వ తేదీ వరకు అనంతపురం ఆర్.డి.టి క్రీడ మైదానంలో జరగనున్న జాతీయస్థాయి సీనియర్ మెన్ సంతోష్ ట్రోఫీ ఫుట్బాల్ పోటీలలో ప్రేమ్ నాథ్ పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ మేరకు యువ క్రీడాకారుడు ప్రేమ్ నాథ్ ను, జిల్లా ఫుట్ బాల్ కోచ్ కోరుమిల్లి స్వామి శ్రీనివాస్ ను రాష్ట్ర ఫుట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు కోటగిరి శ్రీధర్, కాకినాడ జిల్లా అధ్యక్షులు సంతోష్ రాపేటి, కాకినాడ జిల్లా క్రీడాభివృద్ధి అధికారి బి.శ్రీనివాస్ కుమార్ అభినందించారు.

## టెక్నాలజీ తో పర్యావరణాన్ని కాపాడండి :డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

ప్రజాభూమి,కాకినాడ రూరల్




టెక్నాలజీ తో పర్యావరణాన్ని కాపాడాలని విద్యార్థిని, విద్యార్థులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ హితవు కోరారు.పి వెంకటాపురం గ్రామం లోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో విద్యార్థుల తో పవన్ కళ్యాణ్ ముచ్చడించారు.స్కూల్ లో సైన్స్ ల్యాబ్ ను సందర్శించి స్కూల్ లో పాఠాలు ఎలా చెబుతున్నారని సౌకర్యాలు ఏ విధంగా ఉన్నాయని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం విద్యార్థుల నిద్దేశించి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే దేశ భక్తి కలిగి ఉండాలన్నారు.పర్యవరణ కాపాడి,పర్యవరణ విలువ ప్రజలకు తెలిసేలా విద్యార్థులు కృషి చేయ్యాలని సూచించారు.తక్కువ డబ్బులతో ఎక్కువ లభాం వచ్చే విధంగా టెక్నాలజీ ఉపయోగించుకుని పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. ఉభయగోదావరి జిల్లాల్లో 30 స్కూల్ కి సైన్స్ ల్యాబ్స్ ఏర్పాటు కోసం నిధులు మంజూరు చేశామన్నారు.విద్యార్థులు అన్ని కళల్లో ప్రతిభ చూపిస్తే ఉన్నత స్థాయికి చేరుకుంటారన్నారు.విద్యార్థినులు యోగ,కరాటే తో బాటు సాంస్కృతిక విద్య పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.స్కూల్ కి వెళ్ళేటప్పుడు ఏదైనా ఇబ్బందుంటే అధికారులకు తెలపాలి.స్కూల్లో ఆకతాయిలు ఏడిపించినప్పుడు నిర్భయంగా వారిని ఎదుర్కోవాలని,కొత్త ప్రదేశాలు కు వెళ్లినప్పుడు సిసి కెమేరాలు ఉన్నాయో లేదో చూసుకోవాలి.చిన్నతనం నుండి నాయకత్వ లక్షణాలు అలవరచుకుని 2040 నాటికి మీరు నాయకులుగా ఎదగాలని అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే పంతం నానాజీ, కలెక్టర్ షన్మోహన్ సగిలి,డి ఇ ఓ పిల్లి రమేష్,ఎస్పీ విక్రాంత్ పాటిల్, డిఎస్పీ రఘు వీర్ విష్ణుతదితరులు పాల్గొన్నారు.

## కడియంలో జరిగిన అత్యాచార ఘటనపై విచారం వ్యక్తం చేసిన రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్

**మృతి చెందిన మహిళ కుటుంబాన్ని పరామర్శించి ప్రభుత్వం తరపున అండగా ఉంటామని హామీ ఇచ్చిన మంత్రి దుర్గేష్**

**అరెస్ట్ అయిన నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించిన మంత్రి దుర్గేష్**

**త్వరితగతిన కేసును పరిష్కరించిన పోలీసులను అభినందించిన మంత్రి కందుల దుర్గేష్**

**గంజాయి మత్తులో యువత నిర్వీర్యం అయిపోతుందని, గంజాయి పై ఉక్కు పాదం మోపాలని పోలీసులను ఆదేశించిన మంత్రి దుర్గేష్**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం




తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రీ రూరల్ కడియంలోని ఓ నర్సరీలో పనిచేస్తున్న వివాహిత మహిళపై గంజాయి మత్తులో కొందరు యువకులు అత్యాచారం చేయడం శోచనీయమని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం కడియం మండలం బూరిలంక గ్రామంలో మృతి చెందిన మహిళ కుటుంబాన్ని మంత్రి దుర్గేష్ పరామర్శించారు. ప్రభుత్వం తరపున అన్ని విధాలా ఆదుకుంటామని ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు. కుటుంబానికి రక్షణగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది. మహిళ మృతికి కారణమైన నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి దుర్గేష్ డిఎస్పీ భవ్య కిషోర్ ను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ బతుకుదెరువుకోసం పొట్ట చేతపట్టుకుని వచ్చిన అమాయకురాలిని కొందరు దుర్మార్గులు దారుణంగా హత్యాచారం చేసి హతమార్చడం క్షమించరాని నేరం అన్నారు. ఉపాధి కోసం వచ్చిన మహిళ కుటుంబం కొంతకాలంగా తూర్పుగోదావరి జిల్లా కడియంలో నివాసం ఉంటోందని ఈ ఘటనతో ఆ కుటుంబం రోడ్డున పడిందని మంత్రి పేర్కొన్నారు.స్థానిక శాసనసభ్యులు, ఎమ్మార్వో, ఎంపీడీవో, ఇతర అధికారులు, స్థానికుల సమాచారంతో విషయం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టి త్వరితగతిన నిందితులను పట్టుకోవడం అభినందనీయమన్నారు. ఈ తరహా ఘటనలు సభ్య సమాజం తలదించుకునేవన్నారు.. ప్రశాంతమైన కడియం నర్సరీ ప్రాంతంలో ఇలాంటి దుర్ఘటనలు జరగడం బాధాకరమని మంత్రి దుర్గేష్ అన్నారు.గత ప్రభుత్వంలో గంజాయి మత్తులో చెలరేగిన అవశేషాలు మిగిలిపోయిన అనడానికి ఈ ఘటన నిదర్శనం అన్నారు.. గంజాయి సాగు మీద వాడకం మీద ఉక్కు పాదం మోపాలని పోలీసులకు సూచించారు.. గంజాయి మూలాలను పూర్తిగా నిర్మూలించాలని, ఆకృత్యాలు అరికట్టాలని పోలీసులను ఆదేశించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవడంతో పాటు నిరంతరం నిఘా ఉంచాలని మంత్రి సూచించారు. గంజాయి మాదకద్రవ్యాలు అరికట్టేందుకు దీర్ఘకాలిక ప్రణాళికతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని మంత్రి అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించారని మంత్రి దుర్గేష్ వెల్లడించారు. మద్యం తాగారని గుర్తించేందుకు బ్రీత్ ఎనలైజర్ టెస్ట్ చేసినట్టుగా, గంజాయి స్వీకరించిన వారిని గుర్తించేలా పరీక్షలు స్పాట్లో చేయాలన్నారు. కఠినమైన శిక్షలు అమలు చేసి గంజాయి వాడకాన్ని పూర్తిగా అరికట్టాలన్నారు. త్వరలోనే దీనికి సంబంధించిన కార్యాచరణ రూపొందిస్తామని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. మంత్రి వెంట డిఎస్పీ భవ్య కిషోర్, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

## పీజీఆర్ఎస్ వచ్చిన అర్జీలు పెండింగ్ లో లేకుండా నిర్ణీత కాల వ్యవధి లోనే పరిష్కరించాలి.

### జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు.

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పీజీఆర్ఎస్ ) లో వచ్చిన అర్జీలను ఆయా శాఖల జిల్లా అధికారులు స్పందించి నిర్ణీత కాలవ్యవధిలోనే పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు పేర్కొన్నారు.సోమవారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు, డిఆర్ఓ టి. శ్రీరామ చంద్ర మూర్తి తో కలసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీజీఆర్ఎస్ లో వచ్చిన అర్జీలు ఏ ఒక్కటి పెండింగ్ లో ఉండకుండా నిర్ణీత సమయంలోనే పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకుండా పరిష్కరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పీజీఆర్ఎస్ కు అధిక ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. ప్రజల నుంచి వివిధ సమస్యలపై స్వీకరించిన అర్జీలను ఎప్పటి కపుడు పరిశీలించి, సకాలంలో నాణ్యమైన పరిష్కారాన్ని చూపాలన్నారు. సమస్యపై తీసుకున్న చర్యలతో అర్జీదారుడు సంతృప్తి చెందాలని, అర్జీ మరలా రీ ఓపెన్ అయ్యే పరిస్థితి ఉండరాదన్నారు.జిల్లాలో మొత్తం ప్రజల నుంచి పి జి ఆర్ ఎస్ లో 126 అర్జీలను స్వీకరించడం జరిగిందన్నారు. ఇందులో ఆన్ లైన్ 125 ఆఫ్ లైన్ 1 ఉన్నాయని పేర్కొన్నారు. ఇందులో భాగంగా రెవిన్యూ శాఖ కు 64, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి కు 19, హెూం శాఖకు 19,మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్మెంట్ కు 9, వ్యవసాయం మరియు సహకారంకు 3, మహిళలు, పిల్లలు, వికలాంగులు మరియు సీనియర్ సిటిజన్లు కు 2, వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు పౌర సరఫరాలు కు 2, సాంఘిక సంక్షేమం, జలవనరులుశాఖ, రవాణా, రోడ్లు మరియు భవనాలుశాఖ, పరిశ్రమలు మరియు వాణిజ్యం, విధ్యుత్ శాఖ,పశుసంవర్ధక, డెయిరీ డెవలప్మెంట్ మరియు ఫిషరీస్, ప్లానింగ్ శాఖలకు ఒక్కొక్క అర్జీ చొప్పున వచ్చాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డీ ఆర్ వో – టి. శ్రీరామ చంద్ర మూర్తి, సిపివొ అప్పలకొండ, డీఆర్డీఏ పిడి ఎన్ వివి ఎస్ మూర్తి ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు మేలు కోరే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం

**నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలం కాపవరంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్**

**రైతు పండించిన పంటను కొనుగోలు చేసి సకాలంలో డబ్బులు చెల్లిస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని తెలిపిన మంత్రి దుర్గేష్**

ప్రజా భూమి నిడదవోలు



రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని.. మనసా, వాచా, కర్మణ త్రికరణ శుద్ధిగా నమ్మి ప్రతి అడుగులోనూ కూడా రైతులకు మంచి చేసే దిశగా పనిచేస్తున్నామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు.సోమవారం నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలం కాపవరం గ్రామంలో మంత్రి కందుల దుర్గేష్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక కూటమి నాయకులు మంత్రి దుర్గేష్ కు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 24 నుంచి 48 గంటల్లో రైతుల ఖాతాలో నగదు జమ చేస్తున్నామని తెలిపారు.. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తొలుత కొవ్వూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారని, అనంతరం తాను నిడదవోలు నియోజకవర్గం లో పలుచోట్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించానని వివరించారు.. ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన అభిప్రాయం ప్రకారం రైతుల నుంచి ధాన్యం సేకరించిన రెండు మూడు గంటల్లోనే వారి ఖాతాలో నగదు జమ అవుతుందని తెలపడం సంతోషాన్ని ఇచ్చింది అన్నారు.. ఆరుగాలం శ్రమించి, ప్రకృతి వైపరీత్యాలను తట్టుకొని అన్నదాత పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే వారి ఖాతాల్లో సొమ్ము జమ చేస్తుండటం ప్రభుత్వ చిత్తశుద్ధికి తార్కాణం అన్నారు.కార్తీక మాసంలో కాపవరం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు.. యావత్ రైతాంగానికి ధాన్యం కొనుగోలు కేంద్రం ఉపయోగపడుతుందన్నారు. తాను ఎన్నికల ప్రచారానికి వచ్చిన తొలి గ్రామం కాపవరమని, ఇక్కడి ప్రజల అభిమానం, ఆప్యాయత వెలకట్టలేనిదని మంత్రి పేర్కొన్నారు.. స్థానిక ప్రజలు గెలుపు పై తనకిచ్చిన ధైర్యం భరోసానిచ్చిందన్నారు.. ఆ ధైర్యమే తాను ఎమ్మెల్యేగా గెలవడానికి కారణమైందని, అనంతరం ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి నేతృత్వంలోని టీం లో మంత్రిగా అవ్వడానికి ఉపకరించిందని మంత్రి కందుల దుర్గేష్ వివరించారు.గత ప్రభుత్వం రైతు భరోసా పేరుతో రైతులను నిలువునా ముంచిందన్నారు. ఈ నేపథ్యంలో రైతులకు ఇబ్బంది కలగకుండా స్థానికంగా రైతు సేవా కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేస్తున్నామని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. రైతుల మేలు కోరేది కూటమి ప్రభుత్వమని మంత్రి అన్నారు. అన్నం పెట్టే రైతు బాగుండాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు.. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వం పాటిమతో రైతాంగాన్ని అన్ని విధాల కాపాడుతామన్నారు.. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ,రైతన్నల సమస్యలు పరిష్కరిస్తూ, అవాంతరాలు అధిగమిస్తూ రైతులకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులదని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ సూచించారు.ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు, కాపవరం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రజాభూమి



## రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి శాసనసభ్యులు- బాలరాజు





ప్రజా భూమి, జీలుగుమిల్లి

రాష్ట్రం దేదీప్యమానంగా వెలు గొందాలని ఆ శివుని ప్రార్థి స్తున్నట్లు పోలవరం శాసన సభ్యులు బాలరాజు అన్నారు. పోలవరం మండలం కొత్త పట్టిసీమ గ్రామంలో ఏర్పాటు చేసినటువంటి కార్తిక మాస సందర్భంగా వనభోజన కార్యక్రమంలో పాల్గొన్న పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు , రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బోరగం శ్రీనివాసులు , జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి పాల్గొన్నారుఈ కార్యక్రమంలో పోలవరం మండల నాయకులు ఘన స్వాగతం పలుకుతు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల కూటమి అధ్యక్షులు,నాయకులు జనసైనికులు వీర మహిళలు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## ఏలూరు జిల్లాలో రజక వృత్తి చెరువులకు లీజులుతగ్గించాలి

ప్రజా భూమి, కామవరపుకోట



రజకులకు ఇచ్చిన చెరువులలో అధిక ఫీజు వసూలు చేస్తున్నా రని వెంటనే వీటిని తగ్గించాలంటూ జిల్లా యూనియన్ నాయ కులు కలెక్టరేట్ వినతి పత్రం అందజేశారు. ఏలూరు కలెక్టర్ ఆఫీస్ స్పందన లో జిల్లాలో రజకులకు కేటాయించిన చెరువులలో అధికారులు లీజులు రూపంలో అధిక మొత్తం లో వసూలు చేస్తున్నారని కామవరపుకోట మండలం ఆడమిల్లి గ్రామంలో రజకులు వృత్తి చేసుకునే చెరువులో అధిక మొత్తంలో లీజు కట్టాలని పంచాయతీ సెక్రెటరీ ఒత్తిడి చేస్తున్నారని ప్రభుత్వ 343 జీవోల ప్రకారం లీజు కట్టించుకొనేలా జిల్లా కలెక్టర్ వెట్రీ సెల్వీ చర్యలు తీసుకోవాలని కోరుతూ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా రజక సంఘం అధ్యక్షులు చాటపర్తి పోసిబాబు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ రజక సంఘం అధ్యక్షులు రాచకొండ రత్తయ్య, మోతే అప్పారావు, మోతే సోమయ్య, మోతే గంగరాజు, రాచకొండ రాఘవులు, రుద్రపాక దుర్గారావు, మోతే రామారావు, నిజపరపు జగన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగానికి గిట్టుబాటు ధర కల్పించాలని ధర్నా.

ప్రజాభూమి, వేలేరుపాడు



రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వాలని కోరుతూ ,సిపిఐ ఎమ్ ఎల్ ఆధ్వర్యంలో వేలేరుపాడు తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి తాసిల్దారి కి డిమాండ్స్ తో కూడిన వినతి పత్రం అంద జేశారు. ఈ ధర్నాకు విచ్చేసిన పార్టీ ఏలూరు జిల్లా కార్యదర్శి ఎస్ కే గౌస్ మాట్లాడుతూ. రైతాంగానికి గిట్టుబాటు ధరలు ఇవ్వాలని. అన్ని రకాల పంటల బీమా నమోదు చేయాలని. రైతాంగానికి రుణాలు ఇవ్వాలని, పెదవాగు ప్రాజెక్టు వరద బాధితులకు నష్టపరిహారం ఇవ్వాలని. స్వామినాథన్ కమిషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.పార్టీ జిల్లా నాయకులు సిరికొండ రామారావు మాట్లాడుతూ, పెదవాగు ప్రాజెక్టు గండిపడటం వల్ల పొలాల్లో ఇసుక మేటలు వేసి రైతాంగం నష్టపోయారని వారిని అన్ని విధాల ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .పార్టీ డివిజన్ నాయకులు సోయం ముత్యాలరావు, కారం సత్యవతి, కట్టం రాంబాబు, ఆశి లక్ష్మయ్య ,దుర్గారావు మడి కన్నమ్మ , డివిజన్ నాయకుల ఎస్కె మున్ని, వీరబోయిన రమణ, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రజలందరిదీ బాధ్యతే..

### ప్రధానోపాధ్యాయులు -ఉమ్మడి భీమరాజు

ప్రజాభూమి, కామవరపుకోట



ఏలూరు జిల్లా కామవరపుకోట మండ లంలోని రావికంపాడు ఉన్నత పాఠశాల మహాత్మ జ్యోతి రావ్ పూలే భారత్ స్కాట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు స్కాట్స్ ఫ్లాగ్ డే మరియు భారత్ స్కాట్స్ అండ్ గైడ్స్ ఏర్పాటు అయ్యి 75 సంవత్సరాలు పూర్తి చేసుకుని వజ్రో త్సవం జరుపు కొంటున్న సందర్భంగా స్కాట్స్ అండ్ గైడ్స్ వారోత్సవాలలో భాగంగా పాఠశాల స్కాట్ ఉపాధ్యాయులు బిరుదుగడ్డ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పరిసరాలు పరిశుభ్రముగా చేసి, మొక్కలు నాటియున్నారు. ప్రధానో పాధ్యాయులు ఉమ్మడి భీమరాజు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అనేది ప్రజలం దరికి సంబం దించినది. కాబట్టి అందరూ భాద్యత తీసుకుని మొక్కలు నాటి పెంచితేనే భవిష్యత్ బాగుంటుంది అని తెలిపియున్నారు. మొక్కలు నాటే కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం వెంటనే చేయాలి

ప్రజాభూమి,బుట్టాయగూడెం.

షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం వెంటనే చేయాలని,రాష్ట్రవ్యాప్తంగా షెడ్యూల్ ప్రాంతంలో ప్రత్యేక డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకటించాలని పలు గిరిజన సంఘాలు డిమాండ్ చేశాయి.ఈ మేరకు స్థానిక శివాలయం నుండి జంగారెడ్డిగూడెం ఆర్డిఓ ఆఫీస్ వరకు ఆయా సంఘాల ఆధ్వర్యంలో ద్విచక్ర వాహన భారీ ర్యాలీ నిర్వహించారు. ఆదివాసి సంక్షేమ పరిషత్, ఆదివాసి టీచర్స్ అసోసియేషన్, ఆదివాసి ఐక్య కార్యచరణ కమిటీ, ఆదివాసీ సేన, ఆదివాసి మహాసభ, ఆదివాసి కొండరెడ్ల సంఘం, ఆదివాసీ విద్యార్థి పరిషత్ ఆదివాసి నిరుద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీ జంగారెడ్డిగూడెం ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా చేపట్టి, జంగారెడ్డిగూడెం ఆర్డీవో కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వివిధ గిరిజన సంఘాల నాయకులు మాట్లాడుతూ షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం సాధనలో భాగంగా గిరిజన సంఘాలు గత 10 రోజులుగా ఆందోళన కార్యక్రమాలు చేస్తున్నట్లు చెప్పారు. షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం వెంటనే చేయాలని, ఏజెన్సీ ప్రాంతానికి ప్రత్యేక డీఎస్సీని నిర్వహించాలని, మా ఉద్యోగాలు మాకే ఇవ్వాలి, TACని వెంటనే ఏర్పాటు చేయాలని నినాదాలు చేశారు. త్వరలో విడుదల కానున్న మెగా డిఎస్సీ లో ఆదివాసుల ఉద్యోగాలను ప్రత్యేకంగా ప్రకటించకపోతే షెడ్యూల్ ప్రాంత ఎస్ టి లకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, మా ఆవేదనను ప్రభుత్వం అర్థం చేసుకొని వెంటనే షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకాలు చట్టం చేయాలని కోరారు.సమస్యను



ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్తామని జంగారెడ్డిగూడెం ఆర్డిఓ హామీ ఇచ్చినట్లు చెప్పారు. అనంతరం ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్య క్షులు కాకి మధు మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అరకు బహిరంగ సభలో జీవో 3 కు ప్రత్యామ్నాయంగా కొత్త చట్టం తయారు చేస్తామని, ఆదివాసీల ఉద్యోగాలకు రక్షణ కల్పిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అప్పటి ఆ హామీని నిలబెట్టు కోవాలని, లేనిపక్షంలో ఆదివాసులకు అన్యాయం చేస్తూ మెగా డిఎస్సిని ప్రకటిస్తే, షెడ్యూల్ ప్రాంతాన్ని దిగ్బంధనం చేస్తూ, అదే రోజు భారీ ఎత్తున ఏజెన్సీ బంద్ నిర్వహిస్తామని హెచ్చరించారు.ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ వైస్ చైర్మన్ మొడియం శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం లో షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం కొరకు టి ఏ సితీర్మానం ఆమోదం పొందిందని, సదరు తీర్మానం గవర్నర్ ఆమోదం కొరకు పెండింగ్లో ఉండబట్టి ప్రస్తుతం ఈ పరిస్థితి నెలకొందని, ఎస్ టి ఎమ్మెల్యే లందరూ టిఎసి ఏర్పాటు కొరకు ముఖ్యమంత్రిని సంప్రదించి, వెంటనే షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం చేయడానికి కృషి



చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ డివిజన్ కార్యదర్శి తెల్లం లక్ష్మణరావు, ఆదివాసి జేఏసీ నాయకులు సోదం ముక్కయ్య, తెల్లం రవి ప్రసాద్, సర్పంచులు కుంజా వెంకటేశ్వరరావు, సరియం చెల్లయ్య , జోడే సత్య దుర్గ ప్రసాద్, మాలసి వెంకన్న బాబు, ఉయకే బొజ్జి, మడకం రామలక్ష్మి, తెల్లం వెంకాయమ్మ, రవ్వ నాగు, ఎంపీటీసీ గాలి దుర్గారావు, ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు రవ్వా బసవరాజు, పోడియం కొవ్వాడయ్య, పూనా వెంకటేశ్వరరావు పొట్ట కామరాజు, నారం శంకర రావు, ఆదివాసీ సేన నాయకులు కుంజా ప్రసాద్, ఆదివాసి కొండరెడ్ల సంఘం నాయకులు పట్ల రమేష్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, విద్యార్థి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు తెల్లం శ్రీనివాసరావు, సోదేం క్రాంతి కిరణ్,పూసం శ్రీను, ఆదివాసి నిరుద్యోగులు కోటం లక్ష్మణరావు, కారం నవీన్, తోడం నాగరాజ, కుంజా కరుణ్ కుమార్, రవికుమార్, తెల్లం రమ్య, సవలం దుర్గాదేవి, సవలం రమేష్ ఆదివాసీ యువజన సంఘం నాయకులు సోదెం నవీన్, సరియం కన్నప్ప రాజు తదితరులు పాల్గొన్నారు.

## అన్యాక్రాంతమైన సీలింగ్ భూములను పేదలకు పెంచాలి:జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర రావు

ప్రజా భూమి, జీలుగుమిల్లి/ కొయ్యలగూడెం

అన్యాక్రాంతమైన సీలింగ్ భూములను అర్హులైన పేర్లకు పెంచాలంటూ తాసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్ జిల్లా కార్యదర్శి జొన్నకూటి వెంకటేశ్వరరావు అన్నారు. ఏలూరు జిల్లా కోయిలగూడెం మండలం తాసిల్దార్ కార్యాలయం నందు సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో కోయిలగూడెం మండలం మంగ దేవి పేట రెవిన్యూ పరిధిలో కబ్జాకు గురైన ఆర్ఎస్ నెంబర్ 18 ,19 లో 31 ఎకరాల సీలింగ్ భూములు కబ్జాకు గురి అయినవి సదరు సీలింగ్ భూములను ప్రభుత్వం వారు వెంటనే స్వాధీనం చేసుకొని పి ఓ టి యాక్ట్ ప్రకారం ఎవరైతే మంగాదేవి పేట రెవెన్యూ పరిధిలో ఆదివాసీలు దళితులకు భూమిలేని నిరుపేదలకు పంచాలని సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.



ఈ మేరకు సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి జొన్నకూటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మంగపతి దేవి పేట రెవిన్యూ పరిధిలోగల 31 ఎకరాల సీలింగ్ భూముల కోసం పేదలు గత రెండు సంవత్సరాల నుండి అర్జీల ద్వారా ఆందోళన ద్వారా సంబంధిత అధికారులకు విన్నవించుకున్నా సదరు అధికారులు కబ్జా చేసిన వారి డబ్బు రాజకీయ బలానికి లొంగిపోయి సమస్యలు పరిష్కరించకుండా తాత్సారం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా తాసిల్దార్ స్పందించి వెంటనే సదరు భూము లను స్వాధీనం చేసుకొని పేదలకు పంచాలని లేకపోతే పేదలే ఆ సీలింగ్ భూములను స్వాధీనం చేసుకొని వ్యవసాయం చేస్తారని ఇందుకు సంబంధిత అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ భూమిపైకి సంబంధించి రికార్డులను తాసిల్దార్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్ జిల్లా కమిటీ నాయకులు మడకం రామన్న , నవ్యాంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కలిటంపూడి సుందర్రావు, డి సామ్సోను ,ఎం నాగమణి దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## ఏలేరు ప్రాజెక్ట్ ఆవలిలో జలాలు మొనగాని ప్రాంతాలను రెవెన్యూ అధికారులు సోచిస్తున్న విధానాన్ని మార్చుకోవాలి

### సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా పార్టీ ఆధ్వర్యంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేరు ప్రాజెక్టు లో జే.అన్నవరం గ్రామ సమీపంలో నీరు చేరని భూములలో సాగు చేసుకుంటున్నా పేదల పొట్టలు కొట్టాలను కుంటున్న జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఏలేశ్వరం తాసిల్దార్ పెద్దాపురం ఆర్డీవోల వైఖరికి నిరసనగా ఏలేశ్వరం మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఎంఎల్ వినోద్ మిశ్రా పార్టీ నాయకత్వం లో పేదలు సోమవారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి బోసిరెడ్డి గణేష్ మాట్లాడుతూఏలేశ్వరం మండలం. జె అన్నవరం ఏలేరు మిగులు భూములలో సాగు చేసుకుంటున్నా పేదల పొట్టలు కొట్టడాని జిల్లా కలెక్టర్ ఆదేశాలతోఏలేశ్వరం మండల్ తాసిల్దార్ పెద్దాపురం ఆర్డీవో జే అన్నవరం ఏలేరుప్రాజెక్టు కు వచ్చి యాచరీ పద్ధతిలో ప్రాజెక్టులో చెరువులు తవ్వించి లీజులకు ఇచ్చుటకు కార్పొరేట్ సంస్థలకు అప్పగించుటకు టూరిజం కొరకు ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఎంతోకాలంగా జడ్డింగ్ అన్నవరంలో నిరుపేదలు ఆ మిగులు భూములలో సేద్యం చేసుకుంటూ కుటుంబాలను పోషించు కుంటున్నారని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా యంత్రాంగం పై విధంగా ఆలోచన చేస్తే ఏలేరు ప్రాజెక్టుని బహుళ జాతి కంపెనీలకు అమ్మకం పెట్టాలనుకుంటే ముందు పేద ప్రజలకి సాగులో ఉన్న వారందరికీ భూమి చూపించి ఆ తర్వాత మీరు నిర్ణయం తీసుకుని ఏలేరుప్రాజెక్టు మిగులు భూములపై నిర్ణయాలు తీసుకోవాలని కాని పక్షంలో





సాగులో ఉన్న పేదలు ఆత్మహత్యలకు చేసుకునేందుకు సిద్ధపడుతున్నారని, వారి ఆత్మహత్యలకు ప్రభుత్వ అధికారులే బాధ్యత వహించవలసి వస్తుంది ఆయన హెచ్చరించారు.ఏలేశ్వరం మండలంలో జే.అన్నవరం వలస భూస్వామి మా జేటి ఆక్రమణలో ఉన్న

భూమి సమస్య అలాగే ఉంది. జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసిన పెద్దాపురం ఆర్డీవో గాని ఏలేశ్వరం తాసిల్దార్ గాని తగిన చర్య తీసుకోకుండా జాప్యం చేయడంలో అంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. అంతేకాక మండలంలోని తిరుమాలి గ్రామ పేదలకు భూదానం పట్టాలి ఇచ్చిన సమస్య 15 రోజులలో పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చి నెలలు గడిచిన సమస్య పరిష్కారం కాలేదు ఆరోపించారు.హైకోర్టు ఇచ్చిన ఆర్డర్ ప్రకారం 37 మందికి భూ పంపిణీ చేయమని ఆర్డర్ ఇస్తేతాసిల్దారు జిల్లా కలెక్టర్ ఆర్డర్ ఇవ్వా లని కాలయాపన చేస్తూ రోజులు గడుస్తున్నాయని కావున తక్షణం ఈ యొక్క సమస్యకు పరిష్కారం చూపించకపోతే ఉద్యమాన్ని తీవ్రతం చేస్తామని సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా పార్టీ కార్యదర్శి కోసిరెడ్డి గణేశ్వరరావు హెచ్చరించారు. అలాగే 18 వందల 70 ఎకరాల విస్తీర్ణం గల ఏలేశ్వరం తిమ్మరాజు చెరువును ఆక్రమణలకు గురిచేసి అమ్మకాలు పెట్టించి చెరువులో చెరువులు తవ్వించి వ్యాపారం చేయించి రెవిన్యూ రికార్డులలో జిరాయితీలుగా మారిపోయిన తిమ్మరాజు చెరువు భూమినీ రికార్డులలో 700 ఎకరానికి చూపిస్తున్న వట్టిగడ్డ డివిజన్ అధికారులఇక మిగిలినది. ఏలేరు ప్రాజెక్టుపై బహుళ జాతి కంపెనీలు కన్ను వేస్తే అధికారులు సర్వేలు చేయటానికి పెద్దాపురం ఆర్డీవో ఏలేశ్వరం తాసిల్దార్ ప్రాజెక్టులోకి వచ్చి పరిశీల చేసినట్లు జే. అన్నవరం సాగులో ఉన్న పేద ప్రజలు. రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా ఆర్గనైజింగ్ కమిటీ నాయకులు గణేష్ అన్నారు.ఈ ధర్నా కార్యక్రమంలో ఏలేరు ముంపు బాధిత పేదలు సాగు రైతులు సిపిఐ ఎంఎల్. వినోద్ మిశ్రా పార్టీ కార్యకర్తలు కోసిరెడ్డి గణేశ్వరరావు గిరిజన సంఘం నాయకులు రెడ్డి ఆనందపద్ పాల్ దళిత నాయకులు కోణాల సత్తిబాబు. వల్లి కొండలరావు. పాక లావ బాబు. కందుల క్రాంతి కుమార్ దొమ్మేటి లక్ష్మి పాకాల లక్ష్మి పల్లయ్య మిరప లక్ష్మి గుమ్మడి గోనాపు సాయి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శిష్టకరణ సాధికార సమితి ఆధ్వర్యంలో జోరుగా తెదేపా సభ్యత్వ నమోదు

ప్రజా భూమి గాజువాక:



గాజువాక పట్టణంలోని తెలుగుదేశం కార్యాలయంలో తెలుగుదేశం అనుబంధ బీసీ విభాగం శిష్ట కరణ సాధికార సమితి ఆధ్వర్యంలో శిష్టకరణ కులస్తులు అందరూ తెదేపా సభ్యత్వం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు, స్థానిక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, శిష్టకరణసాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ అక్కుమహంతి రాజా పాల్గొని, కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ శిష్టకరణ కులస్తులు అందరూ తెదేపా పార్టీలోకి ఆహ్వానిస్తున్నామని, ఇంత పెద్ద ఎత్తున సభ్యత్వం తీసుకోవడం హర్షించదగిన విషయమని, సార్వత్రిక ఎన్నికల్లో కూటమి విజయానికి శిష్టకరణ సాధికార సమితి చేసిన కృషి మరువలేనిది అని తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనువాసరావు కొనియాడారు కచ్చితంగా శిష్టకరణ కుటుంబ సభ్యులందరికీ ప్రభుత్వ పరంగా, తెలుగుదేశం పార్టీ పరంగా అన్ని రకాలుగా ఆదుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శిష్ట కరణ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ అక్కుమహంతి రాజా మాట్లాడుతూ శిష్టకరణ కులస్తులు అందరూ తెలుగుదేశం పార్టీకి ఎప్పుడు అండగా ఉంటారని, ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో డా. వేపాడ చిరంజీవి రావు విజయానికి కృషి చేశారని, అలాగే సార్వత్రిక ఎన్నికల్లో కూటమి విజయానికి శిష్టకరణ కులస్తులు అందరూ ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు ఆవశ్యకత గురించి తెలియజేశారని, గత వైసీపీ పాలకుల నిర్లక్ష్యం కారణంగా శిష్టకరణ కులస్తులు ఓబీసీకి దూరంగా ఉండిపోయారని,శిష్ట కరణ కార్పొరేషన్ ఉన్నా కూడా ఎటువంటి ఉపయోగం జరగలేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో తొలిరోజు దాదాపు 200 మంది గాజువాక శిష్టకరణ కులస్తులు సభ్యత్వం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో 88వార్డు కార్పొరేటర్ మొల్లి ముత్యాలు నాయుడు మరియు శిష్టకరణ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు,జిల్లా కన్వీనర్ బలివాడ సత్య రావు,బాసంగి తిరుపతిరావు,ప్రతాపరావు శ్రీనివాసరావు, పశ్చిమ నియోజవర్గం కన్వీనర్ చక్రధర మహంతి కవిత,అనకాపల్లి జిల్లా కన్వీనర్ జక్కువ గోపీనాథ్ రావు పట్నాయక్, మహేంద్ర నాథ్ పట్నాయక్,మంత్రి వెంకట్రావు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతోకార్తీక దామోదర దీపోత్సవం

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



పవిత్ర కార్తీక మాసం సందర్భంగా భక్తిశ్రద్ధలతో సామూహిక కార్తీక దామోదర దీపోత్సవం జరిపారు.స్థానిక కొత్తపేటలోని శ్రీ నందగోకుల రాధాకృష్ణ స్వామి ఆలయంలో కార్తీక సోమవారం సందర్భంగా ఆలయ అర్చకుడు అనిపెద్ది రామకృష్ణ శర్మ వేదమంత్రోచ్ఛారణ మధ్య మహిళలు సామూహికంగా కార్తీక దామోదర ప్రత్యేక పూజ, కార్తీక దీపోత్సవం నిర్వహించారు. గోవర్ధనగిరి పురాణ గాధను సోర్న పుణ్య లక్ష్మి భక్తులకు వివరించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు కూచిపూడి రామకృష్ణ నాగమణి దంపతులు తీర్థ ప్రసాద వితరణ జరిపించారు.

## సిద్ధి వినాయక స్వామి వారి మండపం నిమిత్తం రిటైర్డ్ ఎమ్మార్వో గోదాసు వీర్రాజు రెండు లక్షల ఆర్థిక సహాయం

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణం కత్తులగూడెం నందు శ్రీ సిద్ధి వినాయక స్వామి వారి మండపం నిమిత్తం రిటైర్డ్ ఎమ్మార్వో గోదాసు వీర్రాజు,పాపయ్యమ్మ(లేటు) రెండు లక్షల రూపాయలు చెక్కు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా శ్రీ సిద్ధి వినాయక స్వామి ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి గోదాసు వీర్రాజు ఎంతో ఆర్థిక సాయం చేశారు అని, ఇది చూసి మరింత మంది భక్తులు ముందుకొచ్చి ఆలయ అభివృద్ధికి సహాయ సహకారాలు ఇస్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో కత్తుల గూడెం శ్రీ సిద్ధి వినాయక స్వామి ఆలయ కమిటీ సభ్యులు,పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
కాకినాడ

## పల్లెల్లో కార్తీక శోభ..శైవ క్షేత్రాల్లో శివ ఘోష

### మహాదేవునికి భక్తుల విశేషపూజలు




ప్రజా భూమి కోటనందూరు

శైవక్షేత్రాలు శివనామస్మరణతో మార్మో గాయి.పవిత్ర కార్తీక మాసం తొలి సోమవారం శివాలయాలు భక్తులతో పోటెత్తాయి. తెల్లవారుజాము మూడు గంట లకే శివాలయాల్లో గుడి గంటలు మోగాయి. శివదర్శనం,పంచా మృతా భిషేకాల కోసం తరలి వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు కిక్కిరిసాయి.వేకువజామునే నదీతీరాలకు చేరుకున్న మహిళలు పుణ్యస్నానాలు ఆచరించి కార్తీక దీపాలు వదిలారు అనంతరం శివాలయాలకు చేరుకుని ధ్వజస్తంబాల వద్ద దీపారాధన గావించిన మహిళలు ఉపాలయాల్లో పూజలు చేసారు మహాదేవునికి విశేషపూజలు పంచామృతాభిషేకాల నిర్వహించారు.కోటనందూరులోని(శ్రీ శ్రీ శ్రీసీతారామభోగ లింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసోత్సవాలు ఆద్యాత్మిక శోభతో ఉట్టిపడుతున్నాయి.కార్తీకం అన్నాళ్లు వచ్చే భక్తులకు ఆలయ కమిటీ సకల సదుపాయాలు కల్పించింది.అదేవిధంగా అల్లి పూడి తాండవ నదీపరివాహకంలో కార్తీకసందడి నెలకొంది.ఇక్కడి శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయంలో శివ ఘోష హెూరెత్తింది.

## పర్వత సురేష్ ఆధ్వర్యంలో అయ్యప్ప మాలదారులకు అన్న సమారాధన

ప్రజాభూమి శంఖవరం :



కత్తిపూడి గ్రామంలో గల శ్రీ అయ్యప్ప స్వామి సేవా సమితి ఆవరణలో అయ్యప్ప, శివ, సత్యదేవ, మాలాధారులకు శంఖవరం గ్రామానికి చెందిన టిడిపి నేత పర్వత సురేష్ ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన నిర్వహించారు. తొలుతగా పర్వత సురేష్ కుటుంబం సభ్యులతో అయ్యప్ప స్వామికి పూజ నిర్వహించి అనంతరం సుమారు 600 మందికి అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దివంగత నేత పర్వత చిట్టిబాబు కుమార్తె దేవి దుర్గ పాల్గొని స్వాములకు అన్న సమారాధన నిర్వహించారు. పర్వత సురేష్ మాట్లాడుతూ పవిత్ర కార్తీక మాసంలో అన్న సమారాధన చేయడం భగవంతుడు తనకు కల్పించిన వరంగా భావిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెన్నా ఈశ్వరుడు, మేకల కృష్ణ,బొమ్మిడి చిట్టిబాబు, జట్ల శ్రీను,పర్వత లీలా సతీష్, కీర్తి సుభాష్, తదితరులు పాల్గొన్నారు.

## పంట కోత ప్రయోగాలపై శిక్షణ



ప్రజాభూమి గండేపల్లి.

స్థానిక గండేపల్లి కార్యాలయం వద్ద సోమవారం క్షేత్ర స్థాయి సిబ్బంది కి పంట కోత ప్రయోగాలపై శిక్షణా కార్యక్రమం మండలం వ్యవసాయ అధికారి సద్గురు మూర్తి ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట కోత ప్రయోగాలు నియమాలు లోబడీ కచ్చితత్వం తో నిర్వహించాలని ఫారం-1, ఫారం-2 ఆన్లైన్ తో పాటు,ఆఫ్-లైన్ పేపర్ ఫారం సమర్పించాలని సూచించారు. వ్యవసాయ విస్తరణ అధికారి చంద్రమౌళి మాట్లాడుతూ పంట కోత ప్రయోగాలు లో తీసుకోవలసిన మెలకువలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, ఉద్యాన సహాయకులు పాల్గొన్నారు.

## మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించే బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలి

ప్రజా భూమి గండేపల్లి.



మండల అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు అధికారులు, నాయకులు సహకరించాలని, అభివృద్ధి పథంలో నడిపించే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని ఎంపీపీ చలగళ్ల దొరబాబు, ఎంపీడీవో నాతి బుజ్జి అన్నారు. సోమవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చలగళ్ల దొరబాబు అధ్యక్షతన, ఎంపీడీవో నాతి బుజ్జి ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జడ్పిటిసి సభ్యురాలు పరిమి వెంకటలక్ష్మి మంగతాయారు బాబు పాల్గొన్నారు.ఈ సమావేశంలో పలు శాఖ అధికారులు తమ శాఖ ద్వారా జరిగిన అభివృద్ధి మరియు భవిష్యత్తు కార్యాచరణ వివరాలను తెలియజేశారు. సోషల్ వెల్ఫేర్ హాస్టల్ వార్డెన్ మాట్లాడుతూ గండేపల్లి మండలానికి సంబంధించి బాల బాలికలకు హాస్టల్ సదుపాయం కల్పించాలని ప్రజాప్రతినిధులను కోరారు. దానికి వారు సానుకూలంగా స్పందించడం జరిగింది. అనంతరం సిడిపిఓ పూర్ణిమ ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు చే బాలికలను చదివిద్దాం,బాలికలను రక్షించుకుందాం అను నినాదాలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బిత్రా వెంకటలక్ష్మి, ఏవో చంద్రరావు, సర్పంచులు రుత్తుల లలిత,శీలామంతుల వీరబాబు, ముల్లంపాక సురేష్ బాబు, ఎంపీటీసీలు మద్దిపట్ల రామ కృష్ణ, బత్తుల వరలక్ష్మి వీరబాబు,కార్యదర్శులు,వార్డు మెంబర్లు,అధికారులు,నాయకులు పాల్గొన్నారు.

## పాదగయ్య క్షేత్రంలో పోటెత్తిన భక్తులు

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం రెండో కాశీగా పిలవబ డుతున్న శ్రీ ఉమా కుక్కేశ్వర స్వామి రాజ రాజేశ్వరి సమీప వార్ల పదవ శక్తిపీఠం పురోహితిగా దేవి వార్ల పాత గేయ క్షేత్రంలో కార్తీక మాసం మొదటి సోమవారం కావడంతో శ్రీ ఉమా కుక్కేశ్వర స్వామి వారు దేవాలయం క్షేత్రంలో తెల్లవారి జామున నాలుగు గంటల నుంచి భక్తి శ్రద్ధలతోమహిళలు పాదగయ క్షేత్రం కోనేరులో అరటి బొందల్లో ప్రమిదల్లో ఒత్తులు వేసి కోనేరులోని విడిచిపెట్టి దండం పెట్టుకుంటూ ఆ పార్వతీ పరమే శ్వరుడు ఈ కార్తీకమాసం మాసంలో మహిళలు అంతా భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తారు స్వామి పరమేశ్వర హర హర మహాదేవ శంభో శంకర అంటూ మమ్మల్ని ఎల్లవేళలా కాపాడు స్వామిని వేడుకున్నారు

## అయ్యప్ప శరణు ఘోష లో ఆంధ్రా శబరిమలై

ప్రజాభూమి శంఖవరం :

తివాచీ పరిచినట్లు, పచ్చని పంటపొలాలు, సహజసిద్ధమైన పచ్చని వాతావరణం, ఎత్తయిన కొండలు, లోయలు వేళంగి సమీపంలోని మల్లికార్జున స్వామి లొద్దిలో స్వచ్ఛమైన జలాధారల నడుమ ఆహ్లాదకరమైన వాతావరణంలో కొలువు దీరింది ఆంధ్రా శబరిమలై. భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా సిద్ధివారిపాలెంలోని ఆంధ్రా శబరిమలై నిత్యం అయ్యప్ప శరణుఘోషతో ప్రతిధ్వనిస్తోంది. కార్తీక మాసం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా మాలధారణ చేసిన భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామిని దర్శించుకుంటున్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరంలో దిగిన భక్తులు 25 కిలోమీటర్ల దూరంలో మల్లికార్జున స్వామి లొద్దికి, అంకంపాలెంలో ని ఉపాలయాలకు, సిద్ది వారి పాలెం అయ్యప్ప స్వామి ప్రధాన ఆలయానికి ప్రత్యేక వాహనాలు సమకూర్చుకుని వస్తున్నారు. మకర సంక్రాంతి వరకు ఈ ప్రాంతం భక్తుల కోలాహలం కొనసాగుతుంది. ఏటా మకర సంక్రాంతి పర్వదినం నాడు రాత్రి స్వామి సన్నిధికి వచ్చే భక్తులకు మకరజ్యోతి దర్శనం కలిగిస్తున్నట్లు ఆలయ నిర్మాణకర్త కుసుమంచి శ్రీనివాసరావు గురుస్వామి తెలిపారు. అయ్యప్ప స్వామి దీక్ష వేసుకున్న భక్తులకు మనస్సు పరిపక్వత చెందుతుందని, 41రోజులు సర్వం త్యజించి స్వామి ఆలోచనలతో లీనమవ్వడంతో ప్రశాంతత చేకూరుతుందని, సుఖవంతమైన శాంతియుత జీవనం సాగించవచ్చని కుసుమంచి శ్రీనివాసరావు గురుస్వామి అన్నారు. కార్తీకమాసంలో ఆంధ్రాశబరిమలై వద్ద ప్రతి బుధవారం భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్నట్లు శ్రీనివాసరావు గురుస్వామి తెలిపారు.









## జగ్గంపేట కొంగల రావి చెట్టుకు స్టేజి నిర్మించిన భారతీయ ధర్మ పరిషత్ జిల్లా అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి

### రావి చెట్టుకు పూజలు నిర్వహించిన టిటిడి బోర్డు మెంబర్ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మణి దంపతులు





ప్రజాభూమి జగ్గంపేట

పవిత్ర కార్తీక మాసం పురస్కరించుకుని జగ్గంపేట కొంగల రావి చెట్టుకు భారతీయ ధర్మ పరిషత్ కాకినాడ జిల్లా అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి కార్యదర్శి సత్య భారతి దంపతులు కొంగల రావి చెట్టుకు చుట్టూ స్టేజి నిర్మించి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. అనంతరం టీటీడీ బోర్డు మెంబర్ జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ మణి దంపతులను ముఖ్యఅతిథిగా పిలిచి ఆ రావి చెట్టుకు పూజలు నిర్వహించారు. ముందుగా రుచి నాగేంద్ర చౌదరి కుటుంబ సభ్యులు టీటీడీ బోర్డు మెంబర్ గా నియమితులైన జ్యోతుల నెహ్రూను వారి భార్య మణి దంపతులను ఘనంగా సత్కరించి వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని జ్ఞాపికగా అందించారు. ఈ సందర్భంగా నాగేంద్ర చౌదరి మాట్లాడుతూ పవిత్ర కార్తీక మాసం పురస్కరించుకుని వంగల రావిచెట్టు అపరిశుభ్రంగా ఉండటంతో మహిళలు సాక్షాత్తు మహా విష్ణు స్వరూపం లక్ష్మీ కటాక్షం ఇచ్చే రావి చెట్టును పూజించుకోవడానికి ఇబ్బందులకు గురవుతున్నారని అక్కడ శుభ్రపరిచి స్టేజి నిర్మించి ఉసిరి, మారేడు మొక్కలు నాటి భక్తులకు పూజలు చేసుకోవడానికి వీలుగా ఈ కార్యక్రమం చేయడం జరిగిందని హిందూ ధర్మాన్ని ప్రతి ఒక్కరూ పాటించి హిందూ ధర్మాన్ని కాపాడాలని ఈరోజు మా గురువులు జ్యోతులనెహ్రూ మరెన్నో ఉన్నత పదవులు చేపట్టి మరి ఎంతో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయనకు శివ కేశవుల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమానికి సహకరించిన ఆర్యవైశ్య పెద్దలు మానేపల్లి బంగారాజుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని నాగేంద్ర చౌదరి అన్నారు. అనంతరం శిలా పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, మండపాక అప్పన్న దొర, వైభోగుల కొండబాబు యాదవ్, బద్ది సురేష్, మారిశెట్టి రాధా, కొండ్రోతు శ్రీను, మానేపల్లి వీర్రాజు గుప్తా, లలిత్ బాబు, జగ్గంపేట పంచాయతీ సెక్రెటరీ రాజన్ రాజు, పుర్రే సూరన్న, కొట్టేటి సత్తిబాబు, మీసేవ అప్పారావు, మానేపల్లి రామకృష్ణ, పుర్రె వీరబాబు, వెంట్రా ప్రగడ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## హెూం శాఖామంత్రి వంగలపూడి అనిత కి మాస్ వార్నింగ్ ఇచ్చిన పవన్ కళ్యాణ్

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం




కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు జడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో జరిగిన మీటింగ్లో ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఉగ్ర నరసింహ అవతారం ఎత్తారు అత్యాచారాలు మాన బంధాలు జరుగుతుంటే హెూమ్ శాఖ మంత్రి ఏం చేస్తున్నారు, డిజిపి ఏం చేస్తున్నారు ఎస్పీలు, జిల్లా కలెక్టర్ కి మాస్ వార్నింగ్ ఇచ్చిన ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ గత ప్రభుత్వంలో జరిగిన తప్పుదాలు ఇప్పుడు కూడా అలాగే జరుగుతున్నాయి రాష్ట్ర ప్రభుత్వం మారిన పోలీసులు తీరు మాత్రం మారలేదు .మీరు మారాలి ఈ వ్యవస్థ మార్చాలి తప్పు చేసిన వారు ఎవరైనా ఏ కులం అయిన చూడకుండగా శిక్షించాలి,ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ నేను పంచాయతీరాజ్ శాఖ మంత్రిని మాత్రమే హెూం శాఖమంత్రిని కాదు పరిస్థితులు చేయి దాటితే నేను హెూం శాఖ తీసుకుంటాను, నేను తీసుకుంటే ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ యోగి ఆదిత్యనాథ్ తరహాలో వ్యవహరిస్తాను,డిజిపి గత ప్రభుత్వం లా వ్యవహరించకూడదు, బాధ్యత తీసుకోండి, పాత పద్ధతులు పాటిస్తాను అంటే చూస్తూ ఊరుకోను నా స్టైల్ వేరేగా ఉంటుంది, ప్రజలు ఇచ్చిన పదవి ఇది వారికి రక్షణ కల్పించాలి రక్షణ కల్పించకపోతే ఈ పదవికి అర్థం లేకుండా పోతుంది ఇక్కడ నుంచి అయినా బాధ్యతాయంగా వ్యవహరించండి కులాలు మతాలు చూడొద్దు తప్పు చేసిన ఎవరైనా సరే శిక్షించాలి పోలీసులకి ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ స్టైల్ లో మాస్ వార్నింగ్,

## హరిహర నామ స్మరణలతో నగర సంకీర్తన



ప్రజా భూమి గండేపల్లి.

గండేపల్లి మండలం మల్లేపల్లి కొత్తూరు రామాలయం వద్ద కార్తీక మాసాన్ని పురస్కరించుకొని హరిహర నామ స్మరణలతో తెల్లవారు జామున నగర సంకీర్తన చేశారు. ఎంతో పవిత్రమైన కార్తీక మొదటి సోమవారం సందర్భంగా మాజీ ఉప సర్పంచ్ వెలిది వెంకటేశ్వర రావు దంపతుల చేతుల మీదుగా అఖండ జ్యోతిని వెలిగించి గ్రామ పురవీధులలో ఓం నమశ్శివాయ, జయ శ్రీ మన్నారాయణ,హరే రామ హరే కృష్ణ అంటూ భక్తి పాటలు పాడుతూ, భజనలు చేశారు. ఈ కార్యక్రమంలో అడబాల గంగారావు వెలిది సుబ్రహ్మణ్యం,పడాల శ్రీను, కాపుగంటి బాబులు, చింతపల్లి వీరబ్బాయి,గొల్లవిల్లి విష్ణు, ఉండమంట్ల వెంకటేశులు,దిడ్డి బాబురావు ఆలయ కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మహిళల చేరువగా మహిళ రక్షక్

### మహిళల భద్రతే మహిళా రక్షక్ లక్ష్యం... జగ్గంపేట సీఐ వై ఆర్ కె శ్రీనివాస్

ప్రజా భూమి జగ్గంపేట

మహిళల భద్రత, మహిళలలో అవేర్నెస్ కొరకు కాకినాడ జిల్లా పోలీస్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళలకు చేరువగా మహిళా రక్షక్ అనే కార్యక్రమాన్ని జగ్గంపేట సర్కిల్లో సిఐ వైఆర్కె శ్రీనివాస్, ఎస్ఐల ఆధ్వర్యంలో జగ్గంపేట, కిర్లంపూడి, గండేపల్లి ప్రభుత్వ పాఠశాలల్లో విస్తృతంగా నిర్వహించారు.కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు పెద్దాపురం డీఎస్పీ పర్యవేక్షణలో సచివాలయ మహిళా పోలీసులు, ఉమెన్ పోలీసులు, పోలీస్ సిబ్బందితో పలుచోట్ల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశాలలో మహిళలకు సంబంధించి చట్టాల పట్ల, వారి యొక్క భద్రత పట్ల పలు అంశాలను వివరించి,అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో భాగంగా మూడు మండలాలకు సంబంధించి మహిళా పోలీసులకు మహిళా రక్షక ద్విచక్ర వాహనాలను కాకినాడ జిల్లా పోలీసులు అందజేసినట్లు సిఐ తెలిపారు.





## ఇథనల్ పరిశ్రమను మూసివేయాలి : ప్రజా సంఘాల డిమాండ్.

ప్రజాభూమి గోకవరం

గోకవరం మండలం గుమ్మల్ల దొడ్డి గ్రామంలో నిర్మించిన అస్సాగో ఇథనల్ పరిశ్రమ పొల్యూషన్ వలన సమస్యలు ఎదుర్కొంటున్న ప్రజలకు మద్దతుగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం, అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య, పి డి ఎస్ యు (విజృభణ) ,పారిశుద్ధ్య కార్మికుల సమాఖ్య తదితర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అస్సాగో ఇథనల్ పరిశ్రమ పరిశీలించడం జరిగింది. ముందుగా వీర్లంకపల్లి సెంటర్లో ప్రజాసంఘాల ప్రతినిధి బృందాన్ని పోలీసులు మోహరించి అడ్డుకున్నారు. ప్రజాసంఘ నాయకులు ఆందోళనకు దిగారు. కొంతసేపు పోలీసులకు ప్రజా సంఘ నాయకుల మధ్య వాగ్వాదం జరిగింది. పోలీసులు వారి ఉన్నతాధికారులతో చర్చించి అస్సాగో పరిశ్రమను పరిశీలించుటకు అనుమతి ఇవ్వడం జరిగింది. దీంతో ప్రజాసంఘ నాయకులు ఆందోళన విరమించి అస్సాగో ఇథనల్ పరిశ్రమను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ అస్సాగో ఇథనల్ పరిశ్రమ నుండి వెలువడుతున్న కాలుష్యం వలన చుట్టుప్రక్కల లిబాబుజిపేట, వీర్లంకపల్లి, వెదురుపాక, పెంటపల్లి, రంప ఎర్రంపాలెం ,అచ్యుతాపురం, గోకవరం వంటి గ్రామాల ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. ఇథ నల్ కంపెనీ వలన దుర్వాసనే కాకుండా భూగర్భ జలాలు కూడా కలుషితమై మంచినీటి కొరత ఏర్పడుతుందన్నారు. అధిక బోర్ బావులను త్రవ్వి భూగర్భ జలాలను తోడేస్తున్నారన్నారు. కనీసం గ్రామపంచాయతీ తీర్మానం లేకుండా ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా కేవలం నియంతృత్వ భావజాలంతో ప్రజలను భయపెట్టి ఈ ఫ్యాక్టరీని నిర్మించారన్నారు. ప్రజల కోసం పోరాడుతున్న ప్రజా సంఘాలపై నిర్బంధాన్ని విధిస్తున్నారని విమర్శించారు. ప్రజా ఆందోళన నేపథ్యంలో ప్రభుత్వం వేసిన లిఎంక్వైరీ కమిటీ చిత్తశుద్ధితో




, నిష్పక్షపాతంగాఎంక్వయిరీ చేసి రిపోర్టును గ్రామ సభలు పెట్టి ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. అలాగే లిస్థానిక ప్రజా ప్రతినిధి జ్యోతుల నెహ్రూ ,కలెక్టర్, ఆర్డిఓ, ఎమ్మార్వో ,ఉన్నత అధికారులు నాలుగు గ్రామాల ప్రజల మధ్యకు వచ్చి వారు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుని ప్రజాభిష్టం మేరకు ఆ కంపెనీని మూసివేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వల్లూరి రాజబాబు ,బి.రమేష్, ఏఐఎఫ్టీయు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కుంచె అంజిబాబు, పిడిఎస్యు విజృభణ రాష్ట్ర కార్యదర్శి కే. సతీష్, జిల్లా కార్యదర్శి శ్రీకాంత్, ఏపీ రైతు కూలీ సంఘం జిల్లా మడికి సత్యం,రామలింగేశ్వర రావు, సమాఖ్య పారిశుద్ధ్య కార్మికుల సమాఖ్య జిల్లా కన్వీనర్ బొచ్చ యేసు, ఏఐఎఫ్టీయూ జిల్లా నాయకులు డి. నారాయణమూర్తి, వీరన్న, డాన్ శీను, అర్జున్, జాన్,అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## కోలంకలో ఎమ్మెల్సీ ఓటు నమోదుపై కూటమి సమన్వయ కమిటీ సమావేశం.



ప్రజాభూమి, రామచంద్రపురం.

ఎన్. డి. ఏ కూటమి సమన్వయ కమిటీ ఆ ద్వ ర్యం లో కాజులూరు మండలం కోలంకలో మంత్రి వాసంశెట్టి సుభాస్, రామచంద్రపురం నియోజవర్గ జనసేన ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ పిలుపు మేరకు సమావేశం నిర్వహించారు.ఈమేరకు సోమవారం కాజులూరు మండల, జనసేన ,టిడిపి, బిజెపి , పార్టీల మండల అధ్యక్షులు సమన్వయంతో ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా అత్యవసర సమావేశం, ఓటు నమోదు కార్యక్రమం తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్సీఓటు నమోదు గడువు కేవలం రెండు రోజులు మాత్రమే ఉన్న సందర్భంగా ఈఅత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది,మండల జనసేన అధ్యక్షులు బొండా వెంకన్న అధ్యక్షతన కోలంక గ్రామంలో ఆయన స్వగృహం నందు జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టిడిపి మండల అధ్యక్షులు పేపకాయల నారాయణరావు (బాబ్జి) విచ్చేశారు, ఈ సందర్భంగా బొండా వెంకన్న మాట్లాడుతూ, వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికలలో టిడిపి బిజెపి జనసేన కూటమి అభ్యర్థిగా పేరాబత్తుల రాజశేఖర్ ని నియమించటం, ఆయన రామచంద్రపురం నియోజవర్గంలో నియోజకవర్గ స్థాయి సమావేశం పెట్టి, సభ్యత్వాల నమోదు అత్యధికంగా నియోకవర్గంలో చేయాలని ఆయన కోరడం జరిగిందన్నారు. ఈసందర్భంగా కాజులూరు మండల కూటమి నాయకులందరూ ప్రతి ఒక్కరూ బాధ్యతతో ఎమ్మెల్సీ ఓటు నమోదు కార్యక్రమం చేపట్టాలని, అన్ని గ్రామాల్లో ఓటు నమోదు అత్యధికంగా చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యఅతిథి పేపకాయలు బాబ్జి మాట్లాడుతూ మంత్రి కాజులూరు మండలంలో ఎమ్మెల్సీ ఓట్ల నమోదు ప్రక్రియలో ప్రతి ఒక్కరూ చురుగ్గా పని చేయాలని చెప్పారని, తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు సలాది వీరబాబు, బిజెపి జిల్లా సెక్రెటరీ తలాటం అమ్మాజీ క్లస్టర్లు వనుం వీరబ్రహ్మం ,సలాదిసాయిబాబా, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా పిర్యాదులు పరిష్కార వేదికలో 9 అర్జీలు!



ప్రజాభూమి, రామచంద్రపురం.

రామచంద్రపురం రెవెన్యూ డివిజినల్ అధికారి కార్యాలయంలో జరిగిన మీకోసం కార్యక్రమంలో 9 ప అర్జీలు వచ్చినట్లు ఆర్డీవో దేవరకొండ అఖిల తెలియ జేశారు. ఈమేరకు సోమవారం నిర్వహించిన ప్రజా పిర్యాదులు పరిష్కార వేదికలో 09 అర్జీలు రాగా వాటిలో మూడు రీ సర్వే పై ఫిర్యాదులు, రెండు మద్యం దుకాణాలపై ఫిర్యాదులు,మరో రెండు పిర్యాదులు ఆక్రమణలు తొలగించాలని అలాగే దారి మార్గము కల్పించవలసినదిగా ఒకటి పంచాయితీలో పరి శుభ్రత గురించి మరో పిర్యాదు వెరసి తొమ్మిది పిర్యాదులు వచ్చినట్లు ఆర్డీవో ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

## తాడిపర్రు ఘటనపై ఎంపీ పురందేశ్వరి దిగ్భ్రాంతి

### ఆస్ట్రేలియా నుంచి ఫోన్ ద్వారా సోమవారం ఉదయం సందేశం పంపిన ఎంపీ

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు నియోజక వర్గం ఉండ్రాజవరం మండలం తాడిపర్రులో నలుగురు యువకులు మృతి చెందిన ఘటనపై రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ సందర్భంగా సోమవారం తెల్లవారుజామున ప్లెక్సీ కడుతూ బొల్ల వీర్రాజు(27), కాసగాని కృష్ణ(27), మారిశెట్టి మణికంఠ(29), పామర్తి నాగరాజు(26) కరెంట్ షాక్ తో మృతి చెందడం పట్ల ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఆస్ట్రేలియాలో జరుగుతున్న 67వ కామన్వెల్త్ పార్లమెంటరీ కాన్ఫరెన్స్ కి హాజరైన ఆమె తాడిపర్రు దుర్ఘటన గురించి తెలుసుకుని విచారం వ్యక్తం చేసారు అధికారులతో మాట్లాడి విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన కోమటి అనంతరావు(39) కు మెరుగైన వైద్యం అందించాలని ఎంపీ పురందేశ్వరి సూచించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని ఆమె పేర్కొన్నారు.

## తాడిపర్రు లో విషాద ఘటన ప్రాంతాన్ని పరిశీలించిన కలెక్టర్ పి ప్రశాంతి



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం / తాడిపర్రు

ఇష్టానుసారంగా , ప్రమాదకర స్థాయిలో ఫ్లెక్సీ లు ఏర్పాటు చెయ్యవద్దనీ, కొద్దిపాటి నిర్లక్ష్యం కారణంగా విలువైన ప్రాణాలు కోల్పోవడం బాధాకరం అని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. సోమవారం ఉండ్రాజవరం మండలం తాడిపర్రు గ్రామంలో కలెక్టరు, ఆర్డీఓ , పోలీసు అధికారులు, ఇతర అధికారులు పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి గ్రామస్థులతో ముఖా ముఖి సంభాషించి పరిస్థితిని తెలుసుకోవడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఘటన నేపథ్యంలో తీవ్ర విచారం వ్యక్తం చేయడంతో పాటు మృతుల కుటుంబాలకు ఐదు లక్షలు చొప్పున పరిహారం ప్రకటించడం జరిగిందని తెలిపారు. ఉండ్రాజవరం మండలం తాడిపర్రు గ్రామంలో సర్దార్ పాపన్న విగ్రహావిష్కరణ సందర్భంగా ఫ్లెక్సీలు కడుతుండగా సోమవారం తెల్లవారుజామున కరెంట్ షాక్ కు గురై మృతి చెందిన ఘటన తీవ్ర ద్రిగ్బాంతి కలుగ చేసిందనీ పేర్కొన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని మంత్రి కందుల దుర్గేష్ క్షేత్ర స్థాయిలో పర్యటించి అధికారులకు ఆదేశించినట్లు తెలిపారు.ఫ్లెక్సీ లను ఏర్పాటు చేసే క్రమంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. భారీ ఫ్లెక్సీల ఏర్పాటు చేయరాదని , అటువంటి వాటిని తక్షణం తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు ప్రజలు కూడా సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. తాడిపర్రులో జరిగిన విషాద ఘటన ఒక గుణపాఠం గా నిలవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.సర్దార్ పాపన్న విగ్రహావిష్కరణకు ఫ్లెక్సీలు కడుతుండగా ఐదుగురు యువకులు విద్యుత్ ఘతానికి గురి అయ్యారనీ, వీరిలో బొల్లా వీర్రాజు(26), మారిశెట్టి మణికంత (28), పామర్తి నాగేంద్ర (23), కాసగాని కృష్ణ(20) మరణించగా, . కోమటి అనంత రావు (38) అనే వ్యక్తి కి చికిత్స అందజేస్తున్నట్లూ తహసిల్దార్ ప్రసాద్ వివరించారు.కలెక్టరు వెంట ఆర్డీవో రాణి సుస్మిత, డిఎస్పీ జి . దేవ కుమార్, తహసిల్దార్ పీ ఎన్ డి ప్రసాద్, గ్రామస్తులు ఉన్నారు.

## ప్రజాసేవలో మంత్రి సుభాష్ ది అలుపెరుగని కృషి!

**అర్హులందరికీ ఉచితంగా ఉపకరణాలు అందిస్తాం**

**మంత్రి తండ్రి వాసం శెట్టి సత్యం.**

**ఉపకరణాల గుర్తింపు శిబిరాన్ని ప్రారంభించిన వాసంశెట్టి సత్యం.**

**శిబిరంలో 350 మందికీ ఉపకరణాలు గుర్తింపు.**





ప్రజాభూమి, రామచంద్రపురం.

దివ్యాంగులకు, వయోవృద్ధులకు సేవ చేసేందుకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అలు పెరగని కృషి చేస్తున్నారని తెలుగు దేశం పార్టీ నాయకులు, మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం తెలిపారు. సోమవారం రామచంద్రపురంలోని ఎన్ వి ఆర్ ఫంక్షన్ హాల్ లో విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, ఎంఎల్ ఎంసిఓ సంస్థ సౌజన్యంతో నిర్వహించిన దివ్యాంగులు, వయోవృద్ధులకు ఉచితంగా ఉపకరణములు పంపిణీ చేసేందుకు నిర్వహించిన గుర్తింపు శిబిరంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులు పట్ల మంత్రి సుభాష్ ఒక నిర్దిష్టమైన ప్రణాళిక కలిగి ఉన్నారని, అవసరమైన, అర్హులైన ప్రతి ఒక్కరికి సహాయం చేసేందుకు కృషి చేస్తున్నారని అన్నార. నేటి సమాజంలో సాటి మనిషికి సహాయం చేయాలనే మనసు కలిగి ఉండటమే గొప్ప విషయమని, దివ్యాంగులకు, వృద్ధులకు సేవ చేసే అవకాశం రావడం అదృష్టంగా మంత్రి భావిస్తున్నరని అన్నారు. ఆపదలో ఉన్నవారికి వ్యక్తిగతంగా, ఆర్థికంగా సహాయం అందించడం ఎంతో సంతృప్తినిస్తుందన్నారు. విభిన్న ప్రతిభావంతులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ శిబిరానికి హాజరైన దివ్యాంగులకు త్వరలోనే ఉపకరణములు పంపిణీ చేస్తామని చెప్పారు. ఉపకరణములు పంపిణీ చేసేందుకు ముందుకు వచ్చిన సంస్థ ప్రతినిధులు ఈడీపీ ప్రసన్న కుమార్ రష్మీ రంజన్, రాజా బాబు తదితరులను అభినందించారు. ఆ సంస్థ ప్రతినిధులు మాట్లా డుతూ ఈ గుర్తింపు శిబిరానికి సుమారు 400 మంది హాజరు కాగా 350 మంది వరకు అర్హులను గుర్తించా మన్నారు .వీరికి త్వరలోనే ఉపకరణములు అందజేస్తామని తెలిపారు. ఈ శిబిరంలో మున్సిపల్ చైర్మన్ గాదంశెట్టి శ్రీదేవి, వైస్ చైర్మన్ మేడిశెట్టి సూర్యనారాయణ, ఎంపిపి అంబటి భవాని, ఎంపీడీవో కె. పద్మజ్యోతి, కూటమి నాయకులు పాల్గొని రామచంద్రపురం నియోజకవర్గ ప్రజలకు మంత్రి సుభాష్ అందిస్తున్న సేవలను ప్రసంశించారు.ముఖ్యంగా వికలాంగులకు, నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపేం దుకు మంత్రి సుభాష్ చేస్తున్న సేవలు ఆదర్శనీయమన్నారు. ఈ శిబిరంలో రామచంద్రపురం, మండపేట నియోజక వర్గాలకు చెందిన విభిన్న ప్రతిభావంతులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## పాసవికంగా హత్య చేసినదోషులను కఠినంగా శిక్షించాలి!

**సెలపాక నుండి గొల్లపాలెం పోలీస్ స్టేషన్ వరకు వందలాది మంది రాస్తారోకో.**

**ఎస్సై మోహన్ కుమార్ కు డిమాండ్లతో కూడిన వినతి పత్రం.**

**ట్రాక్టర్లు పై కలెక్టరేట్ కుతరలి వెళ్ళిన దళితులు.**





ప్రజాభూమి ,రామచంద్రపురం.

అత్యంత పాశవికంగా ముగ్గురిని హత్య చేసిన దోషులను వెంటనే శిక్షించాలని శెలపాక దళిత ప్రజలు మూకుమ్మడిగా ఆందోళన చేపట్టారు. ఈ మేరకు సోమవారం శలపాక గ్రామ దళితులు మూకుమ్మడిగా వందలాది మంది దళితులు నలబజ్జీలు దరించి శాంతియుతంగా రాస్తారోకో చేస్తూ శలపాక నుండి గొల్లపాలెం పోలీసుస్టేషన్ కు తరలోవచ్చారు. అనంతం గొల్లపాలెం ఎస్సై మోహన్ కుమార్ కు తమ డిమాడ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు.అనంతరం పలువురు దళిత నేతలు మాట్లాడుతూ కాజులూరు మండలం, శలపాక గ్రామ దళితులు తమ గ్రామంలో గురువారం దీపావళి రోజు రాత్రి సమయంలో అత్యంత పాశవికంగాను, అటవీకులు కూడా అసహ్యించుకునే విధంగా ముగ్గురిని హత్య చేశారని హత్య చేయడమే కాకుండా వారిని శరీర భాగాలను చిద్రం చేసి ప్రజలందరినీ భయకంపితులను చేశారని ఆరోపించారు. మరణించిన తర్వాత కూడా మానవ మాతృలేవరు ఊహించని రీతిలో శవాలపై వాహనాలను కూడా నడిపించారని ఇంతటి దారుణాన్ని ఊహిందలేని గ్రామ ప్రజలందరూ ఇప్పటికీ భయభ్రాంతులతో జీవినంసాగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఆ మానవ మృగాలు చేసిన ఈ అరాచక చర్యలను ఆపేందుకు కూడా ఎవరూ రాలేని భయానిక పరిస్థితిని సృష్టించారని. ఘటన జరిగి నాలుగు రోజులు గడుస్తున్న కనీసం సాక్ష్యం చెప్పడానికి కూడా ఎవరు ముందుకు రావడం లేదంటే ఆ ఘాతుకాన్ని ఊహించడానికే భయంకరంగా ఉందని అన్నారు.ఇంతటి ఉన్మాదంతో ప్రవర్తించిన ప్రధాన నిందితులుగా ఉన్న పొట్లకాయల నాగేశ్వరరావు పొట్లకాయల బేబీపొట్లకాయల సుబ్రహ్మణ్యంపొట్లకాయల దొరబాబు పొట్లకాయల వినోద్ పొట్లకాయల సాయికిరణ్ లు గ్రామంలో సృష్టించిన దారుణాన్ని ప్రజలు మూకుమ్మడిగా ఖండించారు. వీరుగ్రామానికి తిరిగి వస్తారేమో అని భయం ప్రజలందరిలోనూ ఉన్నారనీ ఈ నరరూప రాక్షసులు కానీ, వారి కుటుంబ సభ్యులు కానీ,గ్రామానికి తిరిగి వస్తే మరల రక్త పాతం జరిగి అవకాశాలు ఉన్నాయని , బాధిత కుటుంబా సభ్యులు నిందితులపై ప్రతీకారం తీర్చుకునే అవకాశాలు చాలా ఎక్కువగా కనిపిస్తు ఉండడం తో ప్రజల్లో భయం దోళనలునెలకొన్నాయని అన్నారు . ఇప్పటికే గ్రామంలో చాలామంది వేరే ఊర్లకు వెళ్లిపోయారని

ఈ నేపథ్యంలో మా గ్రామస్తులందరిని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు నేరస్తులు, హంతకులుగా చూస్తున్నాని ఇది మా అందరికీ మానసిక వేదన గురిచేస్తుందన్నారు.మా జీవితాలలో నిరాశలు అలుముకుని జీవచ్ఛావాలుగా బ్రతికే పరిస్థితి తలెత్తిందని ఈ ఘటనల నేపథ్యంలో గ్రామములో చదువుకునే పిల్లలు, విద్యార్థులు, ఉద్యోగ ప్రయత్నాల్లో ఉన్నవారు కూడా చాలా మానసిక వేదనకు గురై వారి చదువులపై కూడా శ్రద్ధ పెట్టలేకపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.ఈ విషయాలన్నింటినీ దృష్టిలో పట్టుకుని, మా గ్రామ ప్రజలందరూ కలిసి నిందితులకు సంబంధించిన ఎటువంటి గుర్తులు మా గ్రామంలో కనిపించిన, అది మరలా మరొక ఘోరం జరుగుతుందేమోనన్న భయంతో వారి కుటుంబ సభ్యులను గ్రామం నుంచి దూరం పెట్టాలని నిర్ణయించుకున్నామని అన్నారు. భవిష్యత్తులో ఎటువంటి ప్రతీకార చర్యలకు దిగకూడదని ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. బాధిత కుటుంబాన్ని మరలా బాధపెట్టి హంతకుల గుర్తులను కూడా తొలగించేందుకు కూడా నిర్ణయించుకున్నారు.మనుషులనే వారెవ్వరూచెయని ఇటువంటి దారుణాన్ని రేపటి తరాలను ప్రభావితం చేయకుండా మా గ్రామస్తులందరూ కలిసి మా చుట్టుపక్కల గ్రామాల వారిని కూడా సంప్రదించి ఈ నిర్ణయం తీసుకున్నాంని తెలిపారు ఇంతటి దారుణాలు మరలా జరగకూడదని గ్రామ శ్రేయస్సు కొరకు మా గ్రామస్తులందరూ తీసుకున్న ఈ నిర్ణయానికి మానవతా దృక్పథంతో మీరు సహకరించాలని కోరారు. అనంతరం ట్రాక్టర్లుపై కాకినాడ కలెక్టరేట్ కు భయలు దేరి వెళ్లారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ పోతుల గనిరాజు,ఎంపీటిసి దడాల రమేష్, పోతురాజు భీమారావు, వందలాది మంది దళితులు పాల్గొన్నారు.



## ఉండ్రాజవరం మండలం తాడిపర్రు లో విషాదం

**ఘటనపై రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ దిగ్భ్రాంతి**

**మృతుల కుటుంబాలను, క్షతగాత్రులను తణుకు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి పరామర్శించిన మంత్రి కందుల దుర్గేష్**

**మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించిన మంత్రి దుర్గేష్**

**క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని మంత్రి కందుల దుర్గేష్ అధికారులకు ఆదేశం..**



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం / ఉండ్రాజవరం

ప్రమాదానికి కారణాలు అధికారుల నుంచి తెలుసుకున్న మంత్రి దుర్గేష్ మృతుల కుటుంబాలకు అధైర్య పడవద్దని, ప్రభుత్వం తరపున ఆదుకుంటామని ధైర్యం చెప్పిన దుర్గేష్.తొలి కార్తిక సోమవారం. అందరూ ఉదయాన్నే శివాలయాల్లో దీపారాధనకు సిద్ధమవుతున్నారు. ఈక్రమంలోనే ఆ ఊరిలో నలుగురు యువకులు చనిపోయారు. ఉమ్మడి ప.గో జిల్లా తాడిపర్రులో జరిగిన విషాద ఘటన ఇది. సర్దార్ పాపన్న విగ్రహావిష్కరణకు ఫ్లెక్సీలు కడుతుండగా ఐదుగురు యువకులు విద్యుత్ ఘతానికి గురి అయ్యారు. వీరిలో బొల్లా వీర్రాజు(26), మారిశెట్టి మణికంత (28), పామర్తి నాగేంద్ర(23), కాసగాని కృష్ణ(20) చనిపోయారు. ఎదిగి వచ్చిన కుమారులు చనిపోవడంతో 4 కుటుంబాల్లో విషాదం నెలకొంది. ఒక వ్యక్తి కి చికిత్స అందజేస్తున్నారు.

## నల్లజర్ల లో 2.850 మెట్రిక్ టన్నుల బియ్యం పట్టివేత

### సీజ్ చేసిన రూ.1,29,000 ఖరీదైన పిడిఎస్ బియ్యం

### లంక వెంకటకృష్ణ పై " 6 ఏ " కేసు నమోద- డి ఎస్ వో ప్రసాద్



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం / నల్లజర్ల

ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సరఫరా చేసే బియ్యాన్ని దారి మళ్లిస్తే అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా పౌర సరఫరాల అధికారి జె వి ఎస్ ప్రసాద్ హెచ్చరించారు.సోమవారం పౌర సరఫరాల అధికారులు ఏ ఎస్ వో ఎమ్. నాగంజనేయులు అధ్వర్యంలో నల్లజర్ల గ్రామంలో దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఎస్ వో ప్రసాద్ వివరాలు తెలియచేస్తూ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పిడిఎస్ బియ్యం అక్రమ నిలవ, తరలింపు చేసే వారిపై దాడులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో నల్లజర్ల రైస్ మిల్లు పై దాడులు నిర్వహించగా శ్రీ రామచంద్ర రవమిల్లు పక్కన గల షెడ్డులో లక్షా ఇరవై తొమ్మిది వేల రూపాయల ఖరీదైన తే 2.850 మెట్రిక్ టన్నుల పిడిఎస్ రైస్ పట్టుకోవడం జరిగిందన్నారు. ఈ మేరకు లంక వెంకటకృష్ణ పై 6 ఎ కేసు నమోదు చేయడం జరిగిందనీ ప్రసాద్ తెలియ చేశారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సరఫరా చేస్తున్న పీ డి ఎస్ బియ్యాన్ని అక్రమ మార్గాల్లో తరలించడం, నిలవ ఉంచడం చట్ట ప్రకారం నేరంగా పరిగణించడం జరుగుతుందనీ పేర్కొన్నారు.ఎక్కడైనా అక్రమంగా పిడిఎస్ బియ్యం సంబంధించి సమాచారం ఉంటే సంబంధిత మండల కేంద్రము ఫిర్యాదు చెయ్యాలని, అటువంటి వారి సమాచారం గోప్యంగా ఉంచడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ దాడుల్లో పాల్గొన్న ఏ ఎస్ వో ఎమ్. నాగంజనేయులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాభూమి



# మార్కాపురం సిఎంఆర్ షాపింగ్ మాల్ ఆధ్వర్యంలో లక్కీ డ్రా

**కారు గెలుచుకున్న కంభం వాసి మహేష్.. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే సోదరుడు కందుల రామిరెడ్డి.**

ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం పట్టణంలోని సీఎంఆర్ షాపింగ్ మాల్ నందు గిఫ్ట్ కూపన్ డ్రా కార్యక్రమం నిర్వహించారు. షాపింగ్ మాల్ చైర్మన్ మావూరి వెంకటరమణ ఆధ్వర్యంలో దసరా మరియు దీపావళి పండగ పురస్కరించుకొని సెప్టెంబర్ 25వ తేదీ నుండి అక్టోబర్ 31వ తేదీ వరకు 500 రూపాయలు కొనుగోలు చేసిన కస్టమర్లకు సుమారు 25 వేల గిఫ్ట్ కూపన్ లు పంపిణీ చేశారు. ప్రతిరోజు 9 గిఫ్ట్ కూపన్ డ్రా తీసి కస్టమర్లకు గిఫ్ట్ అందజేశారు. అంతేకాకుండా వారానికి ఒక గిఫ్ట్ చొప్పున మూడు బైకులు 2 స్కూటీలు గిఫ్ట్ కూపన్ డ్రా





తీశారు. చివరి వారం గిఫ్ట్ కూపన్ డ్రా కార్యక్రమం మేనేజర్ నాగరాజు మరియు టీమ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సోదరుడు కందుల రామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో చిన్నారుల డ్యాన్స్ ఎంతగానో అలరించింది. అనంతరం వారం వారం గెలుపొందిన కస్టమర్లకు కందుల రామిరెడ్డి చేతుల మీదుగా గిఫ్టులను అందజేశారు. చివరి గిఫ్ట్ కూపన్ డ్రా ను కందుల రామిరెడ్డి చేతుల మీదుగా బాక్స్ నుండి కూపన్ తీసి బంపర్ డ్రా విజేతను ప్రకటించారు. కంభం కు చెందిన మహేష్ కు గిఫ్ట్ కూపన్ డ్రాలో కారు గెలుచుకున్నట్లు స్వయంగా రామిరెడ్డి కస్టమర్ మహేష్ కు తెలియజేశారు. ఈ సందర్భంగా రామిరెడ్డి మాట్లాడుతూ వెనకబడిన పశ్చిమ ప్రాంతంలో సీఎంఆర్ షాపింగ్ మాల్ ఏర్పాటు చేసి ఎంతోమంది నిరుద్యోగులకు అవకాశం కల్పించిన చైర్మన్ వెంకటరమణ ను అభినందించారు. అంతేకాకుండా వ్యాపార రంగంలో కస్టమర్లకు తక్కువ ధరలో నాణ్యమైన వస్త్రాలను అందజేస్తూ దీపావళి దసరా పండుగలకు బహుమతులు అందజేసిన సీఎంఆర్ వారిని అభినందించారు.

## బులియన్ మర్చంట్ అషోసియేషన్ కమిటీ అధ్యక్షుడుగా గ్రంధే సురేష్ ఎన్నిక

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్టణంలో నూతన బులియన్ మర్చంట్ అసోసియేషన్ నూతన కమిటీని ఆదివారం నాడు కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు. బులియన్ మర్చంట్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా సత్య జ్యువెలర్స్ అధినేత గ్రందె సురేష్ నీ ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. కార్యదర్శిగా జి.ప్రవీణ్కుమార్, ట్రేజర్ అరవీటి కేశవ,గౌరవ అధ్యక్షుడు తిరివీధి వెంకట సత్యనారాయణ, అచ్యుత పెద వెంకటేశ్వర్లు తో పాటు మిగతా సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా గ్రందే సురేష్ మాట్లాడుతూ బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నన్ను ఎంపిక చేసిన కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు .అనంతరం తనకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించి ఎలాంటి ఆటంకాలు లేకుండా కమిటీ సభ్యుల సహకారంతో అభివృద్ధి బాటలో నడిపిస్తానని ఆశాభావం వ్యక్తపరిచారు.

## పదవివిరమణ చేసిన ఉపాధ్యాయుడికి సన్మానించిన వాసవి విజన్ క్లబ్ సభ్యులు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శత వసంతాలు ఎ ˇ ్రా రి ్త చేసుకొని ఉపాధ్యాయ వృత్తి నుండి పదవీ విరమణ చేయుచున్న యక్కలి కోటేశ్వరరావు వారి సతీమణి నీ దుశాల్వా పుష్పగుచ్ఛమిచ్చి ఘనంగా సన్మానించిన వాసవి విజన్ క్లబ్ సభ్యులు ఈ సందర్భంగా రీజినల్ చైర్ పర్సన్ పోలేపల్లి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో ఎంతో పేరు తెచ్చుకొని ఎంతోమంది విద్యార్థులను ప్రోత్సహించారు ఆయన. శివ కార్యక్రమాల్లో ముందుండేవారని పేద పిల్లలకు తన వంతుగా హార్దిక సహాయం అందించే వారు అని. ఎప్పుడు నవ్వుతూ పలకరించి అక్కలి కోటేశ్వరరావు పదవి విరమణ చేయడం ఒక ఇంత బాధ అయినా ప్రతి ఉద్యోగి పదవి విరమణ అనేది తప్పదని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలోపాల్గొన్న ట్రెజరర్ లింగం పూర్ణచంద్రరావు,సీనియర్ నాయకులు వేముల పిచ్చిరావు, ఆవోప దేవిశెట్టి రామ శేఖర్, మరి కొంతమంది ప్రముఖులు పాల్గొనడము జరిగినది.

## పసికందు.పైహత్యాచానిందితుడుతగినశిక్షఅనుభవించాల్సిందే

**సామాజిక కార్యకర్త మరియు స్వతంత్ర అభ్యర్థి పొట్టి సుబ్బారావు**

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం తిరుపతి జిల్లా వడమాల పేట మండలంలో మూడేళ్ల చిన్నారిపై జరిగిన అత్యాచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మార్కాపురం స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన పొట్టి వెంకట సుబ్బారావు అన్నారురాష్ట్రంలో చిన్నారుల నుంచి వయోవృద్ధుల వరకు రక్షణ లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఇంత జరుగుతున్న కూటమి ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. నాడు జగన్ ప్రభుత్వంలో తాడేపల్లి ప్యాలెస్ పక్కనే ఎన్నో అఘాయిత్యాలు, అదే పదంలో నేడు కూటమి హయాంలో ఆడపిల్లలపై ఎన్నో ఘోరాలు జరుగుతున్నాయని మండిపడ్డారు. అభం శుభం తెలియని చిన్నారికి చాక్లెట్ల ఆశ చూపి దారుణానికి పాల్పడడం హేయమైన చర్యని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి ఇటువంటి ఘోరాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు పెద్దారవీడు జడ్.పి. హైస్కూల్ విద్యార్థుల ఎంపిక

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పెద్దారవీడు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు. ఎంపిక య్యారని. ప్రధానోపాధ్యాయురాలు ఎం.కనక దుర్గ సోమ వారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఈనెల 2వ తేదిన చీమకుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన అండర్ – 14, అండర్ – 17 బాల బాలికల విభాగంలో పాఠశాల తరపున పాల్గొన్న జి.చరణ్య, జి.వైష్ణవి, జి.ప్రత్యూషా రెడ్డి, జి.పావని, వి.వెంకటేశ్వర్లు, ఎం.విజయ కాంత్, ఎం సుభాష్ నాయుడులు అత్యంత ప్రతిభ కనపరిచటంతో రాక్ష స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. వీరు ప్రకాశం జిల్లా జట్టు తరపున ఈ నెల 6, 7, 8 తేదిలతో పాటు ఇదే నెలలో 29, 30 తేదీలలో తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలులో జరిగే పోటీలలో పాల్గొంటున్నారని తెలిపారు. ఈ పోటీలకు ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం. కనకదుర్గ, ఎస్.ఎం.సి చైర్మన్ జి.శివ శంకర్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుడు పి. దామోదర రెడ్డి ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, పాఠశాల విద్యార్థులతో పాటు గ్రామస్తులు అభినందించారు.

## హెూం శాఖ మంత్రికి ఘన స్వాగతం

ప్రజాభూమి, అనంతపురము



నగరంలోని సప్తగిరి సర్కిల్ లో ఉన్న అలెగ్జాండర్ హెూటల్లో సోమవారం సాయంత్రం జిల్లా పర్యటనకు విచ్చేసిన గౌరవ రాష్ట్ర హెూం వ్యవహారాలు, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనితను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. వీ. మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందిం చి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఉన్నారు.

## గుంటూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ నూతన ప్రారంభించిన ఎమ్మెల్యే కందుల

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం గుంటూరు కోపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్నూతన బ్రాంచ్ ప్రారంభించిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆహ్వానం మేరకు. ముఖ్యఅతిథిగాహాజరైన.జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ ఈ కార్యక్రమంలో టీడీపీ మార్కాపురం నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసులురావు, పరమేశ్వరరెడ్డి, పిన్నెబోయిన శ్రీనివాసులు, జిల్లా ప్రోగ్రామ్ కమిటీ సభ్యులు ఆవుల వెంకట్ వీరిశెట్టి శ్రీనివాసులు, బొందిలి శివ సింగ్, దుగ్గి రామిరెడ్డి మరియు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత పశుగర్భకోశ చికిత్స శిబిరం

ప్రజాభూమి, ముదిగుబ్బ



ముదిగుబ్బ మండల పరిధిలోని సిద్ధనగారిపల్లిలో జిల్లా పశుగణాభివృద్ధి ఆధ్వర్యంలో సోమవారం పశువులకు ఉచిత పశుగర్భకోశ చికిత్స నిర్వహించడం జరిగింది.జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్య నిర్వహణ అధికారి, డిప్యూటీ డైరెక్టర్ డా.సుధాకర్, ముదిగుబ్బ పసవైద్యాధికారి డా.రామేశ్వరరావు పశువులను పరీక్షించిపశువులలో చూడి నిర్ధారణ, ఎదకువస్తూ కట్టకుండా నిలిచిపోవడం, పూర్తిగా ఎదకురాని పశువులు సుమారు 36 వాటిని గుర్తించి గర్భకోశ పరీక్షలు నిర్వహించారు. అనంతరం నట్టల నివారణ మందులు 50 పశువులకు తాపారు. సాధారణ పశువులకు తగు వైద్యం అందించి రైతులకు, పాడి, పసుకాపరులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. ముఖ్యంగా, పాడి పశు వులలో మంచికట్టు శాతం రావటానికి ఆఖరు దశలో ఉన్నపుడు కృత్రిమ గర్భధారణ మాత్రమే చేయిస్తే చూడి నిలుస్తుందని తెలియపరిచారు. సుమారు 10-15 ఎద లక్షణాలు ఉన్నప్పటికీ, 2,3 చూపినా ఆపశువు ఎదలో ఉందని రైతు గుర్తుంచుకోవాలని సూచించారు. స్థానికంగా ఎక్కువగా లభ్యమవుతున్న సుబాబుల్ ఆకు వాడకం, ఈనిన మూడు నెలల లోపే కృత్రిమ గర్భధారణ చేయించడం, ఎద సూది వేయించిన తర్వాత 20 రోజుల పాటు బెల్లం, నీళ్లు, టెంకాయ నీళ్లు లాంటివి త్రాగించడం, రోజుకి 100 గ్రాముల ఎముకల పొడి తినిపించడం, మునగాకు, కరివేపాకు మేపడం లాంటి చిన్న చిన్న చిట్కాలు పాటించడం లాంటి విషయాలు రైతులకు తెలియపరుస్తూ అవగాహనా కల్పించారు.

పశువులకు సరైన పోషణ కొరకు పచ్చి మేత, దాణాలతొ పాటు కొండచిగిరాకు, మునగాకు, కరివేపాకు, మొలకెత్తిన పెసలు, ఉలవలు, సద్దలు, రాగులు మేపినట్లైతే హార్మోన్స్ లోపం, పోషకార లోపాలు లేకుండా చూసుకుంటే పశు వులను త్వరగ చూలు కట్టించ అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. గర్భకోశ వ్యాధులతో ఉన్నవాటిని, ఎదలక్షణాలు కలిగిన పశువులను, చూడి పశువులను పశువైద్యులకు, సిబ్బందికిచూపించి తగుజాగ్రత్తలు, నివారణోపాయాలు తెలుసుకొని పాటించాలన్నారు. పశువైద్య శిబిరంలో డా.టివి సుధాకర్ రైతులకు, పశువుల పెంపకం దారులకు, %ూనాూ% లకు, పశు వైద్యం, చిట్కాలపై ప్రత్యేక శిక్షణ, మెలుకువలు ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా పశు వైద్య శాఖ డిప్యూటీ డైరెక్టర్ డా.సుధాకర్ తోపాటు స్థానిక పశువైద్యాధికారి డా.రామేశ్వరరావు, మండల వీహెచ్ఏలు , జిఎంఎస్ లు, సిద్ధనగారిపల్లి ఉప్పలపాడు రైతులు పాల్గొన్నారు.

## ఎంత అణగదొక్కితే అంతగా లేస్తాం..!

**భావ ప్రకటన స్వేచ్ఛను హరిస్తున్న కూటమి ప్రభుత్వం**

**వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తల అరెస్ట్ అప్రజాస్వామికం**

**వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి స్పష్టీకరణ**

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము



"బంతిని ఎంత బలంగా కొడితే అంత బలంగా పైకి లేస్తుంది. అధికారం ఉంది కదా అని ప్రతిపక్షాన్ని అణగదొక్కాలని చూస్తే అంతే బలంగా లేస్తాం" అంటూ వైఎస్ఆర్సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను అమలు చేయకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తుంటే వైసీపీ శ్రేణులు, సోషల్ మీడియా కార్యకర్తలను అక్రమంగా అరెస్ట్ చేస్తున్నారని మండిపడ్డారు. సోమవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వైఎస్ఆర్సీపీ ఎస్సీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు టీజేఆర్ సుధాకర్బాబుతో కలిసి ఆయన మాట్లాడారు. చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక సూపర్ సిక్స్ హామీల అమలులో వైఫల్యం చెందారన్నారు. ప్రభుత్వ తప్పిదాలను ఎత్తి చూపుతుంటే అన్యాయంగా, అక్రమంగా అరెస్టులు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రతిపక్షాలను, మరీ ముఖ్యంగా వైఎస్ఆర్సీపీ శ్రేణులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు. చిలకలూరిపేటలో మహిళా నేత కృష్ణవేణి, సోషల్ మీడియా కార్యకర్త ఇంటూరి కిరణ్, సత్యసాయి జిల్లా రొద్దంలో బాలాజిరెడ్డి, ఉదయగిరిలో సోషల్ మీడియా కన్వీనర్లను అక్రమంగా అరెస్ట్ చేశారని అన్నారు. రాష్ట్రంలో అంబేడ్కర్ రాజ్యాంగం కాకుండా లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందన్నారు. భావ ప్రకటన స్వేచ్ఛ అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు అని, అందుకు విరుద్ధంగా రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని విమర్శించారు. విదేశాల్లో ఉన్న లోకేష్ రెడ్ బుక్ థర్డ్ చాప్టర్ ఓపెన్ చేస్తామంటూ వ్యాఖ్యానించడం బ్లాక్ మెయిల్ చేయడమేనని అన్నారు. మీలాంటి వాళ్లను ఎంతో మందిని చూశామని, ఎవరికీ భయపడే పరిస్థితి లేదని స్పష్టం చేశారు. ప్రజల తరపున ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటం చేస్తామన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే మద్యం, ఇసుక అక్రమ రవాణా చేస్తూ అరాచక పాలన సాగిస్తున్నారని మండిపడ్డారు. ఎక్కడైనా ఇసుక అక్రమ రవాణా చేస్తే పీడీ యాక్ట్ పెడతామని చంద్రబాబు చెప్పడం హాస్యాస్పదమన్నారు. చంద్రబాబు చెప్పే మాటలకు అర్థాలు వేరని.. ఆయన అవునంటే కాదని, కాదంటే అవునని అర్థమని ఎద్దేవా చేశారు. వైఎస్ఆర్సీపీ తరపున 11 మంది ఎమ్మెల్యేలే ఉండొచ్చని, ప్రజల గొంతుకను బలంగా వినిపిస్తామని చెప్పారు. ఎన్ని ఇబ్బందులకు గురి చేసినా వైసీపీ శ్రేణులకు అండగా నిలుస్తామని స్పష్టం చేశారు.

## వంద శాతం పన్నుల వసూళ్లు పూర్తి చేయాలి

**-సమీక్షా సమావేశంలో కమిషనర్ సంఘం శ్రీనివాసులు**



ప్రజాభూమి, హిందూపురంటౌన్

పురపాలక సంఘం వ్యాప్తంగా ఇంటి, ఖాళీ స్థలం, నీటి పన్నులను నిర్దేశించిన గడువులోగా వంద శాతం వసూళ్లు పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు ఆదేశించారు. పన్నుల వసూళ్లపై సోమవారం మున్సిపల్ కమిషనర్ తన చాంబర్ లో నోడల్ అధికారులు, సూపర్ వైజర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిరోజూ పన్ను వసూలుకు ఒక లక్ష్యాన్ని ఎంచుకుని, ఆ లక్ష్యం పూర్తి చేయాలన్నారు. అధిక పన్నులు చెల్లించాల్సిన వారు వివరాలను సేకరించి వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుని, వారి నుంచి పన్నులను వసూలు చేయాలని ఆదేశించారు. వంద శాతం పన్ను వసూలుకు అవసరమైన అన్ని చర చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ అధికారి సుధాకర్, ఆర్. ఐ.లతో పాటు నోడల్ అధికారులు, సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రులను కలిసిన మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్ సెంట్రల్ సీడ్ డైరెక్టర్

**-సమస్యలు పరిష్కరించాలని వినతులు**



ప్రజాభూమి, హిందూపురం టౌన్

పుట్టపర్తిలో సోమవారం జరిగిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రులు అనగాని సత్యప్రసాద్, సత్య కుమార్ యాదవ్ , సవితమ్మ, ఎంపీ బీకే.పార్థసారథి తదితర ఎమ్మెల్యేలను మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్ సెంట్రల్ సీడ్ డైరెక్టర్ రమేష్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా రమేష్ రెడ్డి హిందూపురం నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయా మంత్రులకు వినతి పత్రాలను అందజేసినట్లు తెలిపారు. సమస్యల పరిష్కారానికి ఆయా మంత్రులు సానుకూలంగా స్పందించినట్లు రమేష్ రెడ్డి వివరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి, తెలుగుదేశం,జనసేన పార్టీల కూటమి నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర హెూం శాఖ మంత్రికి ఎంపీ, ఎమ్మెల్యేల ఘన స్వాగతం

ప్రజాభూమి, అనంతపురం

సోమవారం సాయంత్రం జిల్లా పర్యటనకు విచ్చేసిన గౌరవ రాష్ట్ర హెూం వ్యవహారాలు విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనితను నగరంలోని సప్తగిరి సర్కిల్ లో ఉన్న అలెగ్జాండర్ హెూటల్లో అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హెూం మంత్రికి ఎంపీ పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, మాజీ మేయర్ మదమంచి స్వరూప తదితరులు ఉన్నారు.



# చిరుధాన్యాల ఆహారం ఆరోగ్యానికి శ్రేయస్కరం ఎంపీడీవో బి సోమశేఖర్

ప్రజా భూమి ఒంటిమిట్ట:



సిరి ధాన్యాలతో చేసిన ఆహారం సేవించడం వల్ల ప్రతి ఒక్కరి ఆరోగ్యం శ్రేయస్కరంగా ఉంటుందని ఎటువంటి అనారోగ్య సమస్యలు దరిచేరవని స్థానిక ఎంపీడీవో బి సోమశేఖర్ అన్నారు కార్తీక మాసం తొలి సోమవారం సందర్భంగా ఒంటిమిట్ట చెరువు కట్టపై వెలసిన కాశీ విశ్వేశ్వర ఆలయంలో సిరి ధాన్యాలతో చేసిన ఆహార (రాగులు) పదార్థాలను పేదలకు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగరిక సమాజంలో పాస్పోర్ట్ కల్చర్ అలవాటు పడి అనారోగ్య సమస్యలతో సతమతం అవుతున్నారని బిపి,షుగర్, థైరాయిడ్, ప్రధానంగా గ్యాస్ ట్రబుల్,లాంటి దీర్ఘకాలిక వ్యాధులకు గురవుతుండడం చాలా బాధాకరమని సిరి ధాన్యాలైన టువంటి రాగులు, జొన్నలు,కొర్రలు,సజ్జలు, అంటుకోరలు,తో చేసిన ఆహార పదార్థాలు మన పూర్వీకులు సేవించడం వల్ల చాలా ఆరోగ్యకరంగా జీవించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయ కులు తుమ్మలకుంట ఈశ్వరయ్య, శివాలయం ధర్మకర్త గుంద్రాతి మహేశ్వరయ్య, సీనియర్ జర్నలిస్ట్ యనమదాల కిరణ్ స్వామి, తెలుగుదేశం పార్టీ బీసీ నాయకుడు బోర్సు శీను, కత్తి ఐవారయ్య, భక్తులు పాల్గొన్నారు.

# తిరుమలకు గోవింద స్వాములు పాదయాత్ర

ప్రజాభూమి పులివెందుల టౌన్



పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం మండలం సింహాద్రిపురం గ్రామంలో గోవింద స్వాములు తిరుమల కు పాదయాత్ర కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ పాదయాత్ర గ్రామంలోని లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి ప్రారంభించారు. పాదయాత్రకు వెళ్లే గోవింద స్వాములకు ఆలయ అర్చకులు హరి ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ పాదయాత్ర నిడిల్ల ,అగ్రహారం అంకాలమ్మ గూడూరు, బలపనూరు, రాయలాపురం మీదుగా పులివెందుల చేరుకుంది. పాదయాత్రగా వస్తున్న గోవిందు స్వాములను గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఉదయం బలపనూరు వద్ద యల్లప్ప గారి శివశంకర్ రెడ్డి కుటుంబ సభ్యులు గోవింద స్వాములకు అల్పాహారం ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం బొగ్గుడుపల్లే చేరుకున్న పాదయాత్ర బృందానికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. దుర్గసాని నాగేంద్ర నాథ్ రెడ్డి కుటుంబ సభ్యులు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. రాయచోటి, పీలేరు మీదుగా ఆదివారం తిరుమల చేరుకొని స్వామి సన్నిధిలో పూజలు నిర్వహిస్తామని గోవింద స్వాములు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంటలు బాగా పండాలని పల్లెలకు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ఈ పాదయాత్రను ప్రారంభించినట్లు తెలిపారు.

# శివనామస్మరణతో మార్మోగిన శివాలయాలు

## శివ క్షేత్రాలలో భక్తులకు అన్నదానాలు

ప్రజాభూమి, పులివెందుల





పులివెందుల మండలంలోని శివ క్షేత్రాలు హర హర మహాదేవ శంభో శంకర నామస్మరణతో మార్మోగా యి.పులివెందుల మండలం లోని మిట్టమల్లేశ్వర స్వామి దేవాలయం,పార్నపల్లి రోడ్డు లోని శివాల యం, నామాల గుండు, కోన మల్లేశ్వర స్వామి ఆలయం, గుండాలయ్య కోన, పంచలింగాల కోన తదితర శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుంచే అర్చకులు స్వామివారికి రుద్రాభిషేకం,పంచామృతాభిషేకం, పాలాభిషేకం లు నిర్వహించి స్వామివారిని ప్రత్యేక పుష్పాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక మాసం మొదటి సోమవారం పురస్కరించు కొని మహిళలు తెల్లవారుజామునే చల్లనీటితో తల స్నానాలు ఆచరించి శివాలయాలు వద్దకు చేరుకొని వారు చేసిన 101 ఒత్తులను , గోధుమ పిండితో దీపం తయారుచేసి అందులో ఒత్తులు వెలిగించి హర హర మహాదేవ శంభో శంకర అంటూ స్వామి వారిని మనసులో ధ్యానించుకొని వారి కోరికలను నెరవేర్చాలని స్వామివారిని వేడుకున్నారు.పట్టణం లోని మిట్ట మల్లేశ్వర స్వామి దేవాలయంలో ఆలయ అర్చకులు మఠం రుద్రమూర్తి స్వామి వారిని అర్ధనారీశ్వర అలంకారంతో ప్రత్యేక పూజ లు నిర్వహించారు.శివాలయాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు అలాగే పలు శివ క్షేత్రాలలో భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

# ఇసుక త్రవ్వకం ప్రైవేటు ఏజెన్సీలకు ఇవ్వరాదు

## - జిల్లా అధ్యక్షుడు బల్లారపు ఆంజనేయులు

ప్రజాభూమి, వేంపల్లె




ఇసుకపై అన్ని రకాల పన్నులు ఎత్తివేయాలి, భవన నిర్మాణ కార్మిక సంఘం బోర్డు పునరుద్ధరించాలి అని ఏఐటీయూసీ ఆంధ్ర ప్రదేశ్ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ విజ్ఞప్తి. 2024 నవంబర్ 11న రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్ కార్యాలయాల వద్ద ఆందోళన. జిల్లా అధ్యక్షుడు బల్లారపు రామాంజనేయులు విజ్ఞప్తి మేరకు ఇసుక తవ్వకం ప్రైవేటు ఏజెన్సీలకు ఇవ్వడం నిలిపివేయాలి ప్రభుత్వమే ఇసుక ర్యాంపులు నడపాలి ఇసుకపై అన్ని రకాల పన్నులు ఎత్తివేయాలి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వకర్మ పథకాన్ని అమలు పరచాలి, విశ్వకర్మ కార్డు కలిగిన కార్మికులకు షరతులు లేకుండా బ్యాంకులో లోన్ ఇవ్వాలి, భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పున ప్రారంభించాలి. పెండింగ్ లో ఉన్న 42 వేల క్లయములకు నిధులు మంజూరు చేయాలి, కార్మిక సంక్షేమ బోర్డు నుండి గతంలో దారి మళ్లించిన నిధులను బోర్డుకు జమ చేయాలి, ఇతర రాష్ట్రాల తరహాలో ఆంధ్రప్రదేశ్ లో సంక్షేమ బోర్డు చట్టం 1996 ను నిర్వహించాలి, సిమెంటు, ఐరన్, కలప, ఎలక్ట్రికల్ , పెయింట్స్, స్టోన్ లాంటి గృహోపకరణాల ధరల నియంత్రణ చేయాలి. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు దస్తగిరి, కార్యదర్శి బాలాజీ, ఉపాధ్యక్షుడు నాగేశ్వరరావు, కిట్టయ్య, ఆంజనేయులు, టోపీ, సుబ్బయ్య బాబు, శేఖర్, సుబ్బారావు పాల్గొన్నారు.

# అనంత ఆర్డీఓగా కేశవ నాయుడు

ప్రజాభూమి, అనంతపురము



అనంతపురం ఆర్డీఓగా గుత్తా కేశవ నాయుడు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఉమ్మడి జిల్లా సమయంలో అనంతపురం నూతన జిల్లా పరిధిలో డిప్యూటీ తాసిల్దారు స్థాయి నుంచి, వివిధ హోదాల్లో ఆయన పని చేశారు. అనంతరం ఆర్డీవో గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ, అనంతపురం జిల్లాలో వివిధ హోదాల్లో పనిచేసిన అనుభవం ఉన్నందున, అనంతపురం రెవెన్యూ డివిజన్ సమస్యలపై అవగాహన ఉందని అన్నారు. ముఖ్యంగా భూ సంబంధ సమస్యలు అధికంగా ఉన్నాయని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని అన్నారు. వివిధ ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందేలా కృషి చేస్తామన్నారు.

# ఎరువులు, పురుగు మందులు, విత్తనాల విక్రయ కేంద్రం లో తనిఖీలు

ప్రజా భూమి,రామచంద్రపురం.



వ్యవసాయం చేసే రైతుల కోసం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన శ్రీ బాలమురుగన్ ట్రేడర్స్ ఎరువులు పురుగు మందులు, విత్తనాల విక్రయ కేంద్రాన్ని ( ఫర్టిలైజర్ దుకాణాన్ని) వ్యవసాయ అధికారిణి ప్రవంతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. సోమవారం పురుగు మందుల మరియు విత్తన విక్రయ కేంద్రంలో సేల్స్ అండ్ స్టాక్ రిజిస్టర్ లను , ఆమె పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. రబీ సీజన్ లో రైతులకు కావల్సిన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆమె షాప్ యజమాని ఆదేశించారు. రైతులకు ఎమ్మార్పీ ధరలకు కాకుండా అధిక ధరలకు పురుగు మందుల మరియు విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులను అందజేయాలన్నారు. విత్తనాలను అధిక ధరలకు అధిక ధరలకు విక్రయిస్తే వెంటనే వ్యవసాయ అధికారి దృష్టికి తీసుకురావాలని కోరారు.

# రోడ్ల మీద గుంతలు పూడ్చడం హర్షణీయం

## - ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి. డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి

ప్రజాభూమి, కడప



రోడ్ల మీద గుంతలు పూడ్చే కార్యక్రమం మంచి కార్యక్రమం హర్షణీయమని రాజ్యసభ మాజీ సభ్యులు, ఏపీసిసి ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లు ప్రగతికి,నాగరికతకు ప్రతిబింబాలు.గత వైకాపా ప్రభుత్వం రోడ్లను పూర్తిగా నిర్లక్ష్యం చేసింది.బిల్లులు చెల్లించని కారణంగా కాంట్రాక్టర్లు భిక్షాటన చేశారు.కాంట్రాక్టర్లు టెండర్లలో పాల్గొనేవారు కాదు.రాష్ట్ర వ్యాప్తంగా రోడ్లన్నీ గుంతలమయం.ఇవి రోడ్లా లేక చెరువులా అనే అనుమానం వచ్చేది.వాహనాలు దెబ్బతినేవి.ప్రయాణీకుల వళ్ళు హూనమయ్యేది. ప్రయాణ సమయం రెట్టింపయ్యేది.గమ్యం చేరుకుంటామన్న నమ్మకం వుండేది కాదు.గత ఎన్నికల్లో వైకాపా ఓటమికి రోడ్ల దుస్థితి కూడా ఒక ప్రధాన కారణం.ఈ వాస్తవాన్ని గుర్తించి ప్రస్తుత ప్రభుత్వం రోడ్ల మీద గుంతలు పూడ్చే కార్యక్రమం చేపట్టడం హర్షణీయం.ఇది ఒక నిరంతర ప్రక్రియ కావాలి.కార్యకర్తలకు ఉపాధి కార్యక్రమంకాకూడదు.గత వైకాపా పాలనలో రోడ్ల విస్తరణ పేరుతో అనేక చోట్ల వున్న రోడ్లను త్రవ్వి అలాగే వదిలి పెట్టారు.ప్రయాణికులు భూలోకంలో యమలోకం చూస్తున్నారు.కడప జిల్లాలో వేంపల్లి నుండి రాయ చోటి వరకు 50 కిలోమీటర్ల రొడ్డును విస్తరణ పేరుతో వున్న రోడ్డును 3 సంవత్సరాల క్రిందట త్రవ్వి అలానే వదిలిపెట్టారు.ఫాస్టెస్ట్ క్లియరెన్స్ రాక కొన్నిచోట్ల పనులు నిలిచిపోయాయి. కడప - రాజంపేట - కోడూర్ - రేణిగుంట జాతీయ రహదారిపనులు అటవీ అనుమతులు రానీ కారణంగా నిలిచి పోయాయి. వీటి మీద కూడా ప్రభుత్వం దృష్టి సారించాలి అని ఆయన పేర్కొన్నారు.

# ప్రజల పక్షాన పోరాడే నిజమైన ప్రత్యామ్నాయం సిపిఎం

## -ఇందిరమ్మ కాలనీలో మౌలిక సదుపాయలు కల్పించాలి

## -శాఖ మహాసభ సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్

ప్రజాభూమి, హిందూపురంటౌన్



కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాలు రానున్న కాలంలో ప్రజలకు మరింత భారంగా పరిణమిస్తాయని, ప్రజల జీవన పరిస్థితులు చిద్ర మౌతాయని, ప్రజల పక్షాన పోరాడే నిజమైన ప్రత్యామ్నాయం సిపిఎం పార్టీ ఒక్కటే అని సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్ పేర్కొన్నారు. పట్టణంలోని ఒకటవ వార్డు ఇందిరమ్మ కాలనీ శాఖ మహాసభకు హాజరైన ఇంతియాజ్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, పట్టణ పరిధిలో నూతనంగా గత 10 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కాలనీలో నేటికి ప్రజలకు అవసరమైన కనీస మౌలిక సదుపాయాలను పాలకులు కల్పించలేదన్నారు. కాలనీలో రోడ్లు, మురుగు కాలువలు, కనీసం నీటి సౌకర్యం సైతం పూర్తి స్థాయిలో కల్పించలేదన్నారు. ఈ ప్రభుత్వాలు పేదలను ఓటు బ్యాంకుగా మార్చుకుని పరిపాలన చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో టిడిపికి వైసిపి, వైసిపికి టిడిపి పార్టీలు ప్రత్యామ్నాయం కాదని, పేదల పక్షాన నిరంతరం పనిచేస్తున్న సిపిఎం ప్రత్యామ్నాయమని చెప్పారు. బిజెపి మతోన్మాదం తీవ్ర స్థాయికి వెళ్లిందని, దాని విధానాలకు రాష్ట్రంలోని టిడిపి, జనసేన, వైసిపి అనుకూలంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. అధిక ధరలు తగ్గించాలని, నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని, జమిలి ఎన్నికలు రద్దు చేయాలని, మహిళలపై దాడులు అరికట్టాలని, ప్రభుత్వ రంగ పరిశ్రమలను పరిరక్షించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఆస్తి పన్ను పెంపుపై తెచ్చిన 197, 198 జీఓలను రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వం తెచ్చిన విద్యుత్ సంస్కరణల చట్టాన్ని రద్దు చే యాలని, ఉపాధి హామీ చట్టాన్ని పట్టణ ప్రాంతాలకూ విస్తరించాలని, ఏడాదికి 200 పని దినాలు, రోజుకు రూ.600 కూలి ఇవ్వాలని, ఉచిత ఇసుక హామీని నిలబెట్టుకోవాలని, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులో నిధులను తిరిగి చెల్లించి పెండింగ్ లో ఉన్న కార్మిక సంక్షేమ క్లెయిములను పరిష్కరించాలని, మహిళలు, దళితులు, మైనారిటీలపై దాడులను అరికట్టేందుకు ప్రత్యేక చట్టం తేవాలని, పేదలకు ఇళ్ల నిర్మాణంతో పాటు టిడ్కో ఇళ్లను అర్హులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదే విధంగా గత ప్రభుత్వం ట్రూఅప్ చార్జీలకు వ్యతిరేఖంగా బాదుడే బాదుడు కార్యక్రమాన్ని చేపట్టిన టిడిపి, అధికారంలోకి వచ్చిన వెంటనే ట్రూ అప్ చార్జీల పేరుతో ప్రజలపై భారం వేయడం తగదన్నారు. శాఖ, పట్టణ మహా సభలను నిర్వహించి, ఆయా ప్రాంతాలలో నెలకున్న సమస్యలపై చర్చించి, డిసెంబర్ 1,2వ తేదీలలో పుట్టపర్తిలో జరిగే జిల్లా మహాసభలో వీటిపై చర్చించి, సమస్యల పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలను చేపడుతామన్నారు. అనంతరం శాఖ మహా సభలో పలు సమస్యలపై చర్చించి తీర్మానాలను అమోదించారు. ఈ సందర్భంగా శాఖ కార్యదర్శిగా మల్లయ్యను ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు జెడ్ పి శ్రీనివాసులు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రమణ, నాయకులు రాము, మల్లయ్య, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలులో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-19 టోర్నమెంట్ విజయవంతం

ప్రజాభూమి, అనంతపురము




ఈ ఏడాది అక్టోబర్ 26, 27 తేదీల్లో కర్నూలులోని జిల్లా క్రీడాధికారి ఆవరణలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్-19 బాలురు, బాలికల టోర్నమెంట్ ఘన విజయాన్ని అందుకుంది.బాలుర జట్టుకు కెప్టెన్ ఆదిత్య రెడ్డి నేతృత్వం వహించగా, హన్నీ స్టీఫెన్, మిస్బా, విశ్వనాథ్, సాయి తరుణ్ అద్భుత ప్రదర్శనతో స్వర్ణ పతకాన్ని గెలుచుకుని, మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు. బాలికల జట్టుకు కెప్టెన్ అనన్యతో పాటు, అభిగ్న, క్లారా, భువన కృతి, సాహా అఫ్రీన్ అద్భుతంగా ఆడి, మూడవ స్థానంలో నిలిచి కాంస్య పతకాన్ని సాధించారు.ఈ విజయంతో అనంతపురం జిల్లా జట్టు 16 సంవత్సరాల తర్వాత టైటిల్ సాధించిన గర్వాన్ని అందించింది. సోమవారం అనంతపురం కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో అనంతపురం జిల్లా జట్టు బాల, బాలికలు జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మను కలిశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ విజేతలను అభినందించారు. జాయింట్ కలెక్టర్ తోపాటు అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిఆర్ఓ ఏ.మలోల, డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ షఫీ, ఇతర ఉన్నతాధికారులు జట్లను ప్రత్యేకంగా అభినందించారు. కోచ్ హుస్సేన్ ఖాన్ మార్గదర్శకత్వం, డీఎస్డీఓ షఫీ సార్ మద్దతు ఈ విజయంలో కీలకంగా నిలిచిందని అధికారులు ప్రశంసించారు. జిల్లా తరపున ప్రతినిధులుగా నిలిచి గౌరవాన్ని తీసుకువచ్చిన ఈ జట్ల క్రీడా స్ఫూర్తి, పట్టుదలను అధికారులు ప్రశంసించారు.

# సమస్యలను సత్వరం పరిష్కరించాలి

## డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహించిన కమిషనర్ భావన

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ




డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థకు వచ్చే సమస్యల అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఐఎఎస్ నగరపాలక అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయంలో ఉదయం 9.30 నుంచి 10.30 గంటల వరకు నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికిఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా సుమారు 15 మంది ఫోన్ చేసి తమ సమస్యలను ఆధికారులకు వివరించారు. అనంతరం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో కమిషనర్ భావన నేరుగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వారి సమస్యలను స్వయంగా విని.. పరిష్కరించాలని సంబంధిత శాఖల అ ది కా రు ల కు సూచించారు. టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, శానిటేషన్ ఇలా పలు సమస్యలపై సుమారు 30 వరకు అర్జీలు అందాయి. పలువురు కాంట్రాక్టర్లు కూడా నేరుగా కమిషనర్కు బిల్లుల చెల్లింపు విషయమై అర్జీలు అందజేశారు. వాటిపై కమిషనర్ సానుకూలంగా స్పందించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడానికి అధికారులు కృషి చేయాలని సూచించారు. పరిష్కరించిన అర్జీల వివరాలు ఆన్లైన్లో పొందుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ కె.టి.సుధాకర్, డిప్యూటీ కమిషనర్ మనోహర్, ఎంహెచ్ డాక్టర్ పృథ్వీచరణ్, మేనేజర్ శిరీష్, టీపీఆర్వో శైలజ, మెప్మా సిటీ మిషన్ మేనేజర్ డి.వెంకట్రాజు, ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ వద్దసామాజిక వేత్త నిరాహార దీక్ష

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ




కాకినాడ జిల్లా కలెక్టరేట్ వద్ద ప్రముఖ సామాజిక వేత్త దూసర్లపూడి రమణరాజు సోమవారం సాయంత్రం 5 గంటలకునిరాహార దీక్ష చేపట్టారు. కాకినాడలో 14ఏళ్లుగా పెండింగ్ వున్న 8గ్రామాల విలీనం పూర్తి చేసి సత్వరమే 5నెలల్లోగా కార్పోరేషన్ ఎన్నికలు పూర్తి చేయాలని 2025-26 ఆర్థిక సంఘం నిధులు తీసుకు రావాలని ప్రభుత్వం ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. రెండేళ్లుగా ఎన్నికలు లేక నగరానికి రావాల్సిన 20కోట్ల ఆర్థిక సంఘం నిధులు రాలేదన్నారు. విలీన గ్రామాల తాత్సారం వలన గతంలో 2010 నుండి 16వరకు ఎన్నికలు జరగక 60కోట్ల ఆర్థిక సంఘం నిధులు వెనక్కి పోయాయన్నారు. తూరంగి ఇంద్రపాలెం చీడిగ రమణయ్య పేట వాకలపూడి వలస పాకల స్వామి నగరం టీచర్స్ కాలనీ గ్రామాలకు ఎన్నికలు జరగక 140కోట్ల రూపాయల నిధులు వెనక్కిపోయాయన్నారు. జమిలీ ఎన్నికల బిల్లు తీసుకువస్తున్న తరుణంలో తక్షణమే విలీన గ్రామాల పెండింగ్ పూర్తి చేసి ఎన్నికలు నిర్వహించకుంటే మరో మూడున్నర ఏళ్ల పాటు ఆర్థిక సంఘం నిధులు తీసుకు రావడం సాధ్యం కాదన్నారు. అసెంబ్లీ సమావేశాలకు ముందుగా ప్రభుత్వం ప్రకటన చేయాలని కోరారు. జిల్లా మంత్రి డిప్యూటీ ముఖ్య మంత్రి జిల్లా పర్యటనకు వచ్చినందున స్పందించాలని కోరారు. అప్పటి వరకు నిరాహార దీక్ష కొనసాగుతుందని తెలిపారు.

## మాజీ ప్రభుత్వ సలహాదారుడు నాగార్జునరెడ్డికి అమెరికాలో గ్రేటర్ అట్లాంటా తెలుగు అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో సన్మానం

ప్రజాభూమి పోరుమామిళ్ల



అమెరికాలోని అట్లాంటాలో గ్రేటర్ అట్లాంటా తెలుగు అసోసియేషన్ వారు దీపావళి వేడుకల్లో అతిథిగా మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి పి ఆర్ అండ్ ఆర్ డి .ఏపీ.ని సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్లాంటా లోని తెలుగువారు దీపావళి పండుగ పురస్కరించుకొని సాంస్కృతి కార్యక్రమాలు ఎంతో ఘనంగా ఏర్పాటు చేయడం జరిగిందని ఆ కమిటీ సభ్యులు వెంకట్రామిరెడ్డి. భూపాల్ రెడ్డి. శ్రీనివాసులు రెడ్డి సత్యనా రాయణరెడ్డి. గిరీష్ రెడ్డి శివ. రమేష్ రవీంద్ర.ఇంకా కొందరు నాగార్జున రెడ్డిని సన్మానించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో వైఎస్ఆర్పిపి అధికారం కోల్పోవడం ఇక్కడ ఉన్న వైసిపి అభిమానులు. నాయకులు . జీర్ణించుకోలేక పోతున్నారని జగనన్న ఎన్నికల ముందు ఇచ్చిన నవరత్నాలకు పూర్తిగా అమలు చేయడం సచివాలయ వ్యవస్థను పూర్తిగా అమలుపరచడం నాడు నేడు ద్వారా ఇంగ్లీష్ విద్యను పేద విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావడం ఆరోగ్యశ్రీ 25 లక్షలు వరకు పెంచడం జరిగిందని ఇంత మంచి పని చేసిన జగనన్న ఎలా ఓడిపోయారని ఈవీఎంలు లో మోసం జరిగిందని అందరూ అనుమానం వెలబుచ్చడం జరిగిందని ఓటమికి గల కారణాలు జగనన్న విశ్లేషించాలని మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్న ను చూడాలని ప్రజలు కోరుకుంటున్నారని నాగార్జునరెడ్డి పేర్కొన్నారు.

## విద్యార్థి దశ నుండే సృజనాత్మకత, సంఘ సేవ అలవర్చుకోవాలి

ప్రజా భూమి ఒంటిమిట్ట:




మండల కేంద్రమైన సిద్దవటం ఎగువపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏకలవ్య ఫౌండేషన్ మరియు షిరిడి సాయి ఎలక్ట్రికల్ వారి సహకారంతో విద్యార్థులకు అక్టోబర్ నెలలో "ఇంటింటి పరిశుభ్రత" ఈ అంశంపై సర్వే నిర్వహించి, ఉత్తమ అభిప్రాయం తెలిపిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. శ్రీరాములు మాట్లాడుతూ విద్యార్థులు బాల్యం నుంచే చదువుతో పాటు సృజనాత్మక కార్యక్రమాల్లో, సంఘ సేవ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏకలవ్య ఫౌండేషన్ విద్యా వాహిని కోఆర్డినేటర్ వెంకట సుదర్శన్, ఉపాధ్యాయులు, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## స్టేట్ క్రికెట్ అండర్ 15కి సెలెక్ట్ అయిన సవరం యోష సహస్ర

ప్రజాభూమి పోరుమామిళ్ల:



స్టేట్ క్రికెట్ అండర్15కి సెలెక్ట్ అయిన పోరుమామిళ్ళకు చెందిన కెప్టెన్ రాముడు మనమరాలు మాజీ సైనికుడు రమేష్ కుమార్తె అయిన సవరం యోష సహస్ర గుంటూరు ఆంధ్రా క్రికెట్ అకాడమీ నుండి సెలెక్ట్ కావడం జరిగిందని తెలియజేశారు. ఒక మారుమూల ప్రాంతం అయిన పోరుమామిళ్ల మండలం నుండి స్టేట్ టీమ్ కి సెలెక్ట్ కావడం సంతోషకరం అని కుటుంబసభ్యులు తెలియజేశారు. ఈ నెల 21 తేదిన ఆంధ్రప్రదేశ్ తరపునుండి ఒడిశా లోని కతక్ లోని ఇంటర్నేషనల్ స్టేడియంలో మ్యాచులు జరగనున్నాయి. ఈ మ్యాచ్ లో యోష సహస్ర ఆడనున్నారని కుటుంబ సభ్యులు తెలియజేశారు.

## మినీ అంగన్వాడి కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీటీసీ, సిడిపిఓ

ప్రజాభూమి పోరుమామిళ్ల:




పోరుమామిళ్ల మండలంలోని రంగసముద్రం2 లో సోమవారం మినీ అంగన్వాడి కేంద్రాన్ని రంగసముద్రం ఎంపిటిసి కల్వకూరి రమణ, ఇన్చార్జి సిడిపిఓ లక్ష్మీదేవి ప్రారంభించారు. ముందుగా అంగన్వాడి కేంద్రాన్ని కట్ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంగసముద్రం పంచాయతీ 2 లో మినీ అంగన్వాడి కేంద్రం ప్రారంభించడం జరిగిందని ఈ అవకాశాన్ని ఈ ప్రాంత ప్రజలు తల్లిదండ్రులు సద్వినియోగ పరచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ లక్ష్మి వాణి,కేశవ, పాపయ్య, నాయబ్, శివ, నాగేంద్ర, బాషా, కిషోర్ మరియు తదితరులు పాల్గొన్నారు.


## విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా బాగా రాణించాలి

### - ఎమ్మెల్సీ రామ్ గోపాల్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల

విద్యార్థులు విద్యతో పాటు క్రీడలలో కూడా బాగా రాణించాలని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. పట్టణంలోని ధ్యాన్చంద్ క్రీడా మైదానంలో గత రెండు రోజుల నుంచి రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సాఫ్ట్ టెన్నిస్ రాష్ట్రస్థాయి పోటీలు ఎంపికలను ఘనంగా నిర్వహించారు.ఈ రాష్ట్ర స్థాయి సాబ్ టెన్నిస్ పోటీలలో కడప జట్టు విజయం సాధించింది అనంతరం సోమవారం జరిగిన బహుమతి ప్రధానోత్సవ సభలో గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ముఖ్య అతి థిగా హాజరై విజయం సాధించిన క్రీడాకారులకు బహుమతులను ప్రధానం చేశారు .అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలు ప్రతి మనిషి జీవితంలో అంతర్భాగమని మనిషి పుట్టుకతోనే క్రీడలు ప్రారంభిస్తాడని అలాగే ప్రతి మనిషికి క్రీడలు అవసరమని అన్నారు. క్రీడలు అనేవి ఎంతో పేరు ప్రఖ్యాతలు సాధించి పెడతాయని అన్నారు. తల్లి దండ్రులు తమ ఊరు తమ చదివిన పాఠశాలకు ఎంతో పేరు కీర్తిని సాధిస్తాయని అన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసం శారీరక దృఢత్వం కలుగుతుంద న్నారు.తెలుగుదేశం ప్రభుత్వంలో క్రీడలకు పెద్దపీట వేశామని ఏడాది నుంచి క్రీడాకారులకు క్రీడా దుస్తు లు,చార్జీలు ఉచితంగా అందజేస్తున్నామని అన్నా రు .క్రీడా చరిత్రలో ఏదో ఒక గొప్ప మైలురాయి అని కొనియాడారు అలాగే తమ ప్రాంతంలో సాఫ్ట్ టెన్నిస్ అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు ప్రభాకర్, ఎం శ్రీకాంత్ రెడ్డి లు మాట్లాడుతూ తమ ప్రాంతంలో ఎలాంటి క్రీడలైన నిర్వహించేందుకు తాము ఎప్పుడు సిద్ధం గా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ డివి కొండారెడ్డి,విద్యాధర పాఠశాల కరస్పాండెంట్ భాను ప్రకాష్,జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి అరుణకుమారి, జిల్లా సాఫ్ట్ టెన్నిస్ ఆర్గనైజేషన్ సెక్రటరీ ప్రవీణ్ కిరణ్, ఫిసికల్ డైరెక్టర్ పి గణేష్ బాబు,సాజిద్,వ్యాయామ ఉపా ధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు





## యువతా ఓ శక్తిగా మారాలి

ప్రజాభూమి పోరుమామిళ్ల :




దళిత జాతిలో పుట్టిన యువతా అన్యాయాన్ని ఎదిరించి నీకు, నీకుటుంబానికి, పుట్టిన ఊరికి ఒక శక్తి వంతమైన రక్షణ కవచం లా నిల వాలని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధన సమితి వ్యవస్థాపకుడు సగిలి జాకోబ్, ప్రముఖ న్యాయవాది జాలా ప్రభాకర్, లెక్చరర్ నరసింహులు పేర్కొన్నారు. పోరుమామిళ్ల పట్టణంలోని అంబేద్కర్ భవనంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో మాదిగ యువత చైతన్య సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో యువత అన్నింటినీ వదిలి సెల్ ఫోన్లకు కట్టఅయ్యి చేయాల్సిన కర్తవ్యాన్ని మరచిపోతున్నారన్నారు. కాలాన్ని దుర్వినియోగం చేసుకుంటున్నారన్నారు. నిర్మాణాత్మకమైన ఆలోచనలు, ప్రణాళికను, కుటుంబ అభివృద్ధికి ఆలోచనలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పేదవారికి న్యాయం కల్పించమని రాజ్యాంగంచెబు తోందని, నీవు ఆవిదంగా ఉన్నావా అనిప్రశ్నించారు. నీజాతికోసం, ఊరుకోసం పాటు పడి నిజమైన నాయకుడిగా ఉంటావన్నారు. నీకు నమ్మకం కలిగిఉంటే దేనినైనా సాధిస్తావన్నారు. యువత ప్రపంచమణి కిరీటం అన్నారు. ఇప్పటికైనా యువత మేలుకొని సమాజాన్ని నడిపించే నాయకుడివి కావాలని పిలుపునిచ్చారు. చదువులో పెయిల్ అయ్యామని భాదపడొద్దని, అదే నీ విజయానికి పునాదిమెట్టన్నారు. సాదించేంత వరకు విస్మరించొద్దన్నారు. సమాజానికి సేవ చేయాలి అందరిని ప్రేరేపించేలా, ఉద్ధరించేలా ఊరిలో ఒకరినైన లా చదివిం చాలన్నారు. లా కున్న శక్తి, రక్షణ, బలం దేనికి లేదన్నారు. గ్రామంలో ఏవైనా సంఘటనలు జరిగితే క్లుప్తం గా పిర్యాదు ఉండాలన్నారు. మాదిగ జాతిలో ఇంతవరకు ఐఎఎస్ లు, ఐపీఎస్ లు లేకపోవడం దౌర్భాగ్యమన్నారు.

ఏదైనా కేసు పెట్టేముందుఆలోచించాలి కేసులు పెట్టాక రాజీ కావద్దన్నారు. రాజీపడి అభాసుపా లుకావొద్దన్నారు. ఎస్సి,ఎస్టీ, అట్రాసిటీ కేసుల్లో ఉన్నది ఉన్నట్లురాయాలన్నారు. లా చదువుతా మంటేమేము సహాయం అందిస్తామన్నా రు. నీజాతికి అన్యాయం జరిగితే పోరాటం చేయాలని పిలుపునిచ్చా రు. చనిపోయేది ఒకసారి మాత్రమే అది సమాజం కోసం చనిపోదామ న్నారు. ఈ కార్యక్రమంలో ఎం.పిచ్చయ్య, రాజు, ఏసురత్నం, విజయకుమార్, ఆర్.ప్రసాద్ యువకులు హాజరయ్యారు.

## పోరుమామిళ్లలో వి.జి ఆఫీసు ఏర్పాటు చేయాలి

ప్రజాభూమి పోరుమామిళ్ల:



కడప ఆర్సీఎమ్ మేత్రాసనములో అతిపెద్దదైన పోరుమామిళ్ల డీన్ నందు వికార్ జనరల్ కార్యాలయం ఏర్పాటు చేయాలని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధన సమి తి వ్యవస్థాపకుడు సగిలి జాకోబ్ కడప ఆర్సీఎమ్ పీఠాధిపతులకు విజ్ఞప్తి చేశారు. ఆయన పోరుమా మిళ్లలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ కడప తర్వాత పోరు మామిళ్ల డీన్ పరిధిలో అధికంగా క్రైస్తవులు ఉన్నారన్నారు. మేత్రాస నంలో ప్రతి విచారణలో 3 సంవత్స రాలకు ఒకసారి విచారణ కమిటీ లు ఏర్పాటు చేయాలన్నారు. వికార్ జనరల్ కార్యాలయం ఇక్కడ ఏర్పా టు చేసి విద్యావ్యవస్థను కాపాడాలని కోరారు. ఇక్కడఉన్న నిరుద్యో గులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, ఉచిత కంప్యూటర్ శిక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రధానమైన విచారణలో మహిళలు అభివృద్ధి కొరకు టైలరింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. తల్లి దండ్రులు లేని పిల్లలకు ప్రత్యేక శ్రద్ధ చూపి ఆదుకోవాలని కోరారు. పెద్ద విచారణలో కళ్యాణ మండపం నిర్మించి, సంవత్సరంనకు ఒకసారి ఉచిత వివాహాలు జరిపించాలని, గ్రూప్ 1,గ్రూప్ 2, చదివే విద్యార్థుల కు, కౌన్సెలింగ్ కు పోయేవారికి ఆర్థిక సహాయం అందించాలని కోరారు. గ్రామఉపదేశులకు 3 వేలు, పెద్దఉపదేశులకు 8 వేలు జీతాలుఅందించాలని, వ్యవసాయ పనులు చేసుకునే వారికి ప్రోత్సాహకాలు ఇవ్వాలని, ఇంగ్లీషు మీడియం చదివే పిల్లలకు 50 శాతం పీజురియంబర్స్మెంట్ ఇవ్వాలని కోరారు. ప్రతి విచారణ లో మరుగుదొడ్లు సౌకర్యం కల్పించాలని కోరారు. అనంతరం విచార ణ కమిటీలు ఎన్నుకున్నారు. పోరు మామిళ్ల విచారణ కమిటీ కన్వీనర్ గా సగిలి జాకోబ్, పి.నరసింహులు, ఎం.పిచ్చయ్య, బి.కోడూరు కు అనిల్ (రాజు), టెకూరుపేట కు వి.బాలుడు(ఏసురత్నం) లను ఎన్నుకున్నారు. తదుపరి కార్యాచరణ త్వరలో అమల్లోకి తీసుకొస్తామన్నారు.

## నైపుణ్య గణన కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు

### - ఒంటిమిట్ట ఎంపీడీవో బి సోమశేఖర్

ప్రజా భూమి ఒంటిమిట్ట:





రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలలో ఒకటైనటువంటి నైపుణ్య గణన కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి అందులో భాగంగా సచివాలయ ఉద్యోగుల ద్వారా సర్వే చేయాలని నిర్ణయించారు ఈ సందర్భంగా సోమవారం నాడు ఒంటిమిట్ట మండలంలో నైపుణ్య గణన కి సంబంధించిన స్థానిక ఎంపీడీవో సభా భవనంలో శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసి సచివాలయ ఉద్యోగులందరికీ శిక్షణ ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఎంపీడీవో బి సోమశేఖర్ మాట్లాడుతూ2024 ఎన్నికలలో గెలిచిన కూటమి,ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా జూన్ 12 వ తేదీన ప్రమాణ స్వీకారం చేసారు,ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత 5 కీలకమైన అంశాలకు సంబందించిన దస్త్రాలపై సంతకాలు చేసి హామీ నిలబెట్టుకున్నారు. నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించేలా మెగా డియస్సి పై తొలి సంతకం, వృద్ధాప్య పెన్షన్లు 3000 రూపాయల నుంచి 4000 రూపాయలకు పెంపు,ల్యాండ్ టైటిలింగ్ ఆక్ట్ రద్దు,అన్న కాంటీన్ల పునరుద్ధరణ,నైపుణ్య గణన హామీల దస్త్రాలపై సంతకాలు చేసారు,అందులో భాగంగా నైపుణ్య గణన కోసం ఒక ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి,అందులో భాగంగా సచివాలయం ఉద్యోగుల ద్వారా నైపుణ్య గణన సర్వే చేయాలనీ నిర్ణయించారు, అందుకోసం రాష్ట్రవ్యాప్తంగా నైపుణ్య గణన కి సంబంధించి ఆయా మండలాలలో శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేసి సచివాలయ ఉద్యోగులందరికీ శిక్షణ ఇవ్వడం జరిగింది,ఈ శిక్షణ ని ఇవ్వడానికి హరీష్ రెడ్డి మండల సమన్వయ కర్త గా వ్యవహరిస్తారని,డిజిటల్ అసిస్టెంట్ అశోక్ కుమార్, రాఘవేంద్ర మండల ఎంపీడీవో, బి.సోమశేఖర్ ఒక ప్రకటన లో తెలిపారు,ఈ శిక్షణ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ బి శాంతమ్మ,ఎంపీడీఓ బి సోమశేఖర్, ఈఓ పి ఆర్,ఆర్ డి. కె ఆర్ ఎం ప్రసాద్ మండల సమన్వయ కర్త హరీష్ రెడ్డి మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చక్రాయపేటను కరువు మండలంగా ప్రకటించాలి

### - కౌన్సిలర్ మేంబర్ కె.రామచంద్రారెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి ప్రసాద్

ప్రజాభూమి, చక్రాయపేట





కరువు మండలాల జాబితాలో చక్రాపేట మండలం లేకపోవడం శోచనీయమని బిజెపి నేషనల్ కౌన్సిలర్ మేంబర్ కె.రామచంద్రారెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి ప్రసాద్ లు పేర్కొన్నారు. సోమవారం ఉదయం చక్రాయపేట మండల కేంద్రంలో వేంపల్లి - రాయచోటి రహదారిపై బిజెపి ఆధ్వర్యంలో వారు రైతులతో కలిసి నిరసన ప్రదర్శన చేశారు. రాష్ట్రంలో దాదాపు 54 కరువు మండలాలు ప్రకటించగా ఈ జాబితాలో చక్రాయపేట మండలం లేకపోవడం దారుణంమని, ఎంతో వెనుకబడిన కరువు మండలం ఎటువంటి సాగునీటి వనరులు లేని దుర్భిక్ష ప్రాంతం ఈ చక్రాయపేట మండలమని, ఈ మండలాన్ని వెంటనే కరువు ప్రాంతంగా ప్రకటించాలని కోరుతూ..ఈ మండల సాగునీటి ప్రాజెక్ట్ అయిన కలేటి వాగును వెంటనే పూర్తి చేసి మండలంలోని అన్ని చెరువులకు సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలనీ, అదే విధంగా రాయచోటి వేంపల్లి ప్రధాన ప్రధాన రోడ్డు ఆర్ అండ్ బి రోడ్డును పూర్తి చేసి అదనపు బస్ సర్వీసులను పెంచాలనీ, రైతులకు, రైతు కూలీలకు, చేతి వృత్తి వాళ్లకు, పంట నష్టం కరువు సహాయక ఉపాధి పనులు చేపట్టాలనీ, పాడి రైతులకు పాలధరను పెంచి గిట్టుబాటు ధరలు కల్పించాలనీ అన్నారు. అందులో భాగంగా ఈ కరువు మండలాన్ని ప్రకటించాలని కోరుతూ మండల తాసిల్దార్ మరియు మండల ఎంపీడీవో కి వినతి పత్రంన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు లక్ష్మీ రెడ్డి, జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు దొంతు సుమన్, బీజేవైఎం జిల్లా వైస్ ప్రెసిడెంట్ దశరథ, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి, ఉపాధ్యక్షులు బండి రెడ్డి రామచంద్రారెడ్డి, మండల బిజెపి కార్యదర్శి వేమారెడ్డి, కిసాన్ మోక్ష మండల అధ్యక్షులు కోవూరు మహేశ్వర్ రెడ్డి, మండల బిజెపి ఎస్సీ మోర్చా కన్వీనర్ హరి ప్రసాద్ మరియు మాజీ సర్పంచ్ వెంకటరామిరెడ్డి బిజెపి కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాభూమి, పులివెందుల

పులివెందులమండలపరిధిలోనికణంపల్లి ,మోట్నూ తల పల్లి గ్రామాల లో మంగళవారం ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు రూరల్ ఏఈ మురళీకృష్ణ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైవే రోడ్డు పనులు జరుగుతున్న వల్లన విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజల సహకరించాలని ఆయన కోరారు.

## యువతకు భరోసా నైపుణ్యాభివృద్ధి



ప్రజాభూమి ముద్దనూరు

యువతకు భరోసా నైపుణ్యాభివృద్ధి తోనే అని,ఎంపీడీవో ముకుంద రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సచివాలయ సిబ్బందికి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వం యువత అభివృద్ధికి నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో "ఇంటింటా నైపుణ్య గణన....యువత భవితకు భరోసా" అనే మండల స్థాయి శిక్షణా కార్యక్రమాన్ని ఎంపీడీవో నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ యువతలో దాగివున్న నైపుణ్యాన్ని వెలికితీసి దేశ భవితకు పునాదులు వేయడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న వినూత్న కార్యక్రమంగా అభివర్ణించారు. మండలములోని 12 సచివాలయాల మొత్తం ఉద్యోగులు 118 మంది పాల్గొన్నారు. అలాగే ఈ శిక్షణలో %ూజూంంఎ% ట్రైనర్ రాజగోపాల్ రెడ్డి, డిజిటల్ అసిస్టెంట్లు నాగేంద్ర బాబు, సాయిలత సర్వేపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈఓ ఆర్డి వీరభద్రుడు, పరిపాలన అధికారి పరిపూర్ణ అరుంధతి పాల్గొన్నారు.

## దోమల నివారణ కొరకు ఆయిల్ బాల్స్ విడుదల

### సబ్ యూనిట్ అధికారి: సిద్దయ్య



ప్రజాభూమి పులివెందుల టౌన్

పులివెందుల మండలం పరిధిలోనినల్లపురెడ్డిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తుమ్మలపల్లె గ్రామములో నీరు నిలిచిన ప్రదేశంలో దోమల నివారణ కోసం ఆయిల్ బాల్స్ వదిలినట్లు సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా మలేరియా అధికారి మనోరమ ఆదేశాలు ఇవ్వడంతో ఇందుకోసం అవసరమైన ఆయిల్ బాల్స్ తయారు చేయించినట్లు తెలిపారు. సోమవారం తుమ్మలపల్లె లో ఆయిల్ బాల్స్ ను మురుగునీటి కుంటల్లో, వర్షపు నీరు చేరే ప్రదేశాల్లో వైద్య సిబ్బందితో వేయించినట్లు తెలిపారు. నీరు నిలిచిన ప్రదేశాల్లో, పెద్ద పెద్ద మురికి కాలువలో దోమల నివారణ చర్యల్లో భాగంగా దోమల లార్వా (గుడ్డు) ని నివారించేందుకు ఆయిల్ బాల్స్ విడుదల చేస్తున్నాము అని. ఇలా చేయడం వల్ల ఆయిల్ బాల్స్ నుండి ఆయిల్ అనేది విడుదల అయ్యి దాని యొక్క చమురు నీటి పైన ఒక చిన్న పొర లాగా ఏర్పడి దోమల యొక్క లార్వా పుట్టుక దశలోనే తొలగించ బడుతుందని తెలిపారు. ప్రజలు కూడా తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా, చెత్తాచెదారం మురికి కాల్వలో ఎక్కడపడితే అక్కడ వేయకుండా ప్రజలు సహకరించాలన్నారు. తద్వారా ప్రజలు అనారోగ్యాల బారిన పడకుండా తమను తాము కాపాడుకోవచ్చు అని ఆయన తెలిపారు. ఆరోగ్య కార్యకర్త ప్రశాంతి ఆశా కార్యకర్త సురేఖ పాల్గొన్నారు.

## వాహనదారులకు రికార్డులు తప్పనిసరి- సీఐ.సురేష్ రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె

వాహనదారులకు రికార్డులు తప్పనిసరి అని సీఐ. సురేష్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన పట్టణంలోని కడప రోడ్డు, హనుమాన్ జంక్షన్ తదితర ప్రాంతాలలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రైవింగ్ లైసెన్సులు, వాహనాలకు సరైన పత్రాలు లేని వాహనదారులకు జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు ఇంటి నుండి బయటకు వచ్చేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. వాహనాలకు సంబంధించిన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్సులు వాహనంలో ఉంచుకోవాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకపోతే జరిమానాలు తప్పవని హెచ్చరించారు.



ప్రజాభూమి
సత్యసాయి, అనంతపురం

# ప్రెస్ క్లబ్ నిర్మాణానికి ఆర్థిక సహకారమందించిన నాయకులు

ప్రజా భూమి ,లేపాక్షి:



లేపాక్షి దుర్గాదేవి ప్రెస్ క్లబ్ నిర్మాణానికి మండల పరిధిలోని కోడిపల్లి పంచాయితీకి చెందిన పలువురు నాయకులు సోమవారం ఆర్థిక సహకారం అందజేశారు. కోడి పల్లి సర్పంచ్ మంజునాథ్ 20 వేల రూపాయలను ప్రెస్ క్లబ్ నిర్మాణానికి అందించారు. విభూతి పల్లి గ్రామానికి చెందిన మాజీ సింగిల్ విండో అధ్యక్షులు రమేష్ రెడ్డి పదివేల రూపాయల చెక్కును పాత్రికేయులకు అందించారు. కోడిపల్లి ఎంపీటీసీ గంగాధర్, టిడిపి నాయకులు నాగరాజు పదివేల రూపాయలను ప్రెస్ క్లబ్ నిర్మాణానికి అందజేశారు. పి కొత్తపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జయ కృష్ణారెడ్డి పదివేల రూపాయలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన శ్రీనివాసరెడ్డి పదివేల రూపాయలను అందజేశారు. నాగేపల్లి గ్రామానికి చెందిన శంకర్ రెడ్డి పదివేల రూపాయలు, కోడి పల్లి గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ రెడ్డి 5000 రూపాయలను లేపాక్షిలో పాత్రికేయులు నిర్మించనున్న ప్రెస్ క్లబ్ నిర్మాణానికి ఆర్థిక సహకారం అందజేశారు. త్వరలో ప్రెస్ క్లబ్ నిర్మాణపు పనులను ప్రారంభించడం జరుగుతుందని పాత్రికేయులు గోవర్ధన్ బాబు, శివకుమార్, సుబ్బరాయుడు, నటేష్ ప్రకాష్ లు పేర్కొన్నారు.

# ఇండ్లపై ఉన్న విద్యుత్ వైర్లను తొలగించండి

## కౌలురైతు సంఘం అధ్యక్షుడు వి .టీ .రామాంజనేయులు.

ప్రజాభూమి, పుట్లూరు



పుట్లూరు మండలంలోని అనేక గ్రామాల్లో ప్రమాద కరమైన స్తాయిలో, ఇండ్లు పైన ఉన్న విద్యుత్ వైర్లను మార్పులు చేర్పులు చేయాలని కౌలు రైతు సంఘం అధ్యక్షుడు వి టి రామాంజనేయులు తెలిపారు.అనంతపురం జిల్లా పుట్లూరు మండలంలోని ఎల్లుట్ల , నారాయణరెడ్డి పల్లి,సురేపల్లి, ఇలా అనేక గ్రామాల్లో ఇండ్ల పైన ఉన్నటువంటి విద్యుత్ వైర్ల వలన గతంలో చాలా ప్రమాదాలు జరిగినవి, జరుగుతున్నాయి, ఇలాంటి సమస్యలను పరిష్కరించాలని భాదితులు విద్యుత్ అదికారులు విన్నవించినా ఇలాంటి సమస్యలు కొన్ని అలాగే ఉన్నాయి వీటిని పరిష్కరించాలని ఈరోజు మండలంలోని తహసిల్దార్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగినది విద్యుత్ లైన్ల సమస్య పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో బాధితులతో కలిసి సిపిఐ అనుబంధ సంఘమైన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మరియు కౌలు రైతు సంఘం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీటి రామాంజనేయులు, మరియు రైతు సంఘం మండల అధ్యక్షుడు టి బాల గురవయ్య రైతు సంఘం మండల ఉపాధ్యక్షుడు చిన్న కృష్ణుడు రైతు సంఘం జిల్లా కమిటీ నాయకులు ఎన్ గోపాలకృష్ణ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చిన్న కుల్లాయప్ప రైతు సంఘం మండల సహాయ కార్యదర్శి టి ఓబులయ్య రై సంఘం నాయకులు అంకిరెడ్డి మరియు విద్యుత్ లయన్ల బాధితులు టి ఓబులయ్య రాజుకుల్లాయప్ప గోపాల్ నాగ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# వీరభద్రాలయంలో కార్తీకమాస పూజలు ప్రారంభం

ప్రజా భూమి, లేపాక్షి





ప్రపంచ పర్యాటక కేంద్రంగా పేరొందిన లేపాక్షి వీరభద్రలయంలో సోమవారం కార్తీక మాస పూజలు భక్తజన సందోహం మధ్యన ప్రారంభ మయ్యాయి. ప్రత్యేక పూజల్లో భాగంగా ఉదయం దుర్గాదేవి, వీరభద్ర స్వాములకు ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహ శర్మ, శ్రీనివాస్ కుమార్ అభిషేకార్చనలు నిర్వహించారు. అనంతరం దుర్గాదేవి, వీరభద్ర స్వాములకు వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా దుర్గాదేవికి కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో ఆంధ్ర, కర్ణాటక ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో సోమవారం రోజున స్వామివార్లకు విశేష పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. గత ఏడాదికాలంగా వీరభద్రాలయ ధర్మకర్తల మండలి చైర్మన్గా రమానందన్ పదవి బాధ్యతలు చేపట్టిన తరువాత ఆలయం మరింత ప్రాచుర్యం పొందింది. దీంతో భక్తులు రోజుకు గణనీయంగా పెరుగుతున్నారు. గత శివరాత్రి రోజున జరిగిన ప్రత్యేక కార్యక్రమాలు బాగా ప్రాచు ర్యం పొందాయి. దీంతో పర్యాటకుల సంఖ్య గణనీయంగా పెరిగినట్లు పలువులు పేర్కొంటు న్నారు. ఈ పూజా కార్యక్రమాల్లో ఆలయ కార్యనిర్వహణాధికారి నరసింహమూర్తి, దేవాదాయశాఖ సహాయ కులు మల్లికార్జున, పురావస్తు శాఖ సహాయకులు రాములతోపాటు భక్తులు పాల్గొన్నారు.

# రీ సర్వే వివరాలు సిద్ధంగా ఉంచుకోవాలి

## -కార్యదర్శుల సమావేశంలో కమిషనర్ సంఘం శ్రీనివాసులు

ప్రజాభూమి, హిందూపురంటౌన్

పట్టణ వ్యాప్తంగా రీ సర్వేను త్వరతగితిన పూర్తి చేసి, దానికి సంబంధించిన వివరాలను కార్యదర్శులు సిద్ధంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు ఆదేశించారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో ప్లానింగ్, విఆర్ఓ, అడ్మిన్ కార్యదర్శులతో రీ సర్వేపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, కార్యదర్శులు బృందంగా ఏర్పడి రీ సర్వేను పూర్తి చేసి, దానికి సంబంధించిన వివరాలను సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం లాగిన్ ఇచ్చిన వెంటనే వివరాలను అప్ లోడ్ చేయాలన్నారు. ఇందులో ఎవరు నిర్లక్ష్యంగా వ్యవహరించినా వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో టిపిఎస్ అలివేలమ్మ, రెవెన్యూ అధికారి సుధాకర్, ఆర్ ఐలు రాము, రామాంజినేయులు, జకావుల్లా పాల్గొన్నారు.




# పుట్లూరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించండి

## - సిపిఐ మండల కార్యదర్శి పెద్దయ్య

ప్రజాభూమి, పుట్లూరు




భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో పుట్లూరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని పొట్లూరు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా పుట్లూరు మండల సిపిఐ కార్యదర్శి పెద్దయ్య మాట్లాడుతూ పుట్లూరు మండలం లో సరైన టైంలో వర్షాలు లేక చాలా మంది రైతులు పంటలు సాగు చేయలేదు. అదును తప్పి వచ్చిన వర్షాలు వల్ల కొంతమంది రైతులు అప్పులు చేసి పంటలు సాగు చేశారు సాగుచేసిన పంటలు సరిగా పండని పరిస్థితి ఇలాంటి పరిస్థితుల్లో పుట్లూరు మండలాన్ని కరువు మండలముగా ప్రకటించకపోవడం దారుణం. కావున ప్రభుత్వం వెంటనే పుట్లూరు మండలాన్ని కరువు మండలంగా ప్రభుత్వ%శీ% వెంటనే ప్రకటించి తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టాలి. అలాగే రైతుల బ్యాంకులలో తీసుకున్న పంట రుణాలను వెంటనే ప్రభుత్వం రద్దు చేయాలి. కూటమి ప్రభుత్వం చెప్పిన వాగ్దానం రైతు పెట్టుబడి సాయం 20 వేల రూపాయలు వెంటనే రైతుల బ్యాంకు ఖాతాలలో జమ చేయాలి. రైతుల పంటల బీమా ఇన్సూరెన్స్ రైతులు సాగు చేసిన ప్రతి ఎకరాకి ప్రభుత్వమే ఇన్సూరెన్స్ చేసి రైతులను ఆదుకోవాలి. మండలానికి త్రాగు, సాగు నీటిని మండలంలోని అన్ని చెరువులకు హెచ్ ఎల్ సి కాలువల ద్వారా నీటిని నింపాలి. జిల్లాలో ని కరువు మండలాలుగా ప్రకటించని 24 మండలాలను అలాగే కరువు మండలాలుగా ప్రకటించిన ఏడు మండలాలను కలుపుకొని మొత్తం జిల్లాలోని 31 మండలాలను కరువు మండలాలుగా వెంటనే ప్రకటించాలని చెప్పి భారత కమ్యూనిస్టు సిపిఐ పార్టీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నియోజవర్గ అధ్యక్షులు పెద్దిరాజు, పెద్దన్న,నాగేంద్ర, ఓబుళపతి, బాలు, నారాయణ, సురేంద్ర, దావీదు, దేవుడు, బాల రంగప్ప, చిన్న కులాయప్ప, ఓబులమ్మ, చిన్న ఓబులమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వ తప్పిదాల వల్ల ప్రతి రైతు కుటుంబం పై 2.45 లక్షల రుణం

## ప్రతి రైతుకు 25 వేలు పెట్టుబడి సాయం అందించాలి
## ఏపీ రైతు సంఘం డిమాండ్

ప్రజా భూమి, లేపాక్షి:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్ల ప్రతి రైతు కుటుంబం పై 2.45 లక్షల రూపాయలు పడిందని ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గోవిందరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పిలుపు మేరకు సోమవారం మండల కేంద్రమైన లేపాక్షిలో రైతు సంఘం సహాయ కార్యదర్శి గోవిందరెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రతి రైతుకు పెట్టుబడి సాయం కింద 25 వేల రూపాయలు ప్రకటించడం జరిగిందని వెంటనే ప్రతి రైతు ఖాతాకు పెట్టుబడి సాయం నిధులు జమ చేయాలని డిమాండ్ చేశారు. రాయలసీమ జిల్లాల్లో కరువు విలయతాండవం చేస్తుంటే, కోస్తా జిల్లాల్లో భారీ వర్షాలు వచ్చి పంటలు బాగా




దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. దీంతో రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోవడం జరిగిందని తెలిపారు. ఖరీఫ్ సీజన్లో రాయలసీమ ప్రాంతాల్లో వర్షం లేక 12 లక్షల ఎకరాల్లో రైతులు పంటలు వేయలేకపోయారని ఆవేదన చెందారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ముగిసిందని రబీ సీజన్ ప్రారంభమైందని వెంటనే ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయం కింద 25 వేల రూపాయలను రైతుల ఖాతాల్లోకి జమ చేయాలని డిమాండ్ చేశారు. ఉత్తరాంధ్ర, కోస్తా జిల్లాల్లో అర్ధాంతరంగా ఆగిన సాగునీరు, తాగునీరు ప్రాజెక్టుల నిర్మాణానికి రానున్న బడ్జెట్లో నిధులు కేటాయించాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో దాదాపు 40 వేల చెరువులు ఉండగా, కేవలం ఉత్తరాంధ్ర జిల్లాల్లో 21 వేలు చెరువులు ఉన్నాయన్నారు. గ్రామ, పట్టణ ప్రాంత సమీపంలోని చెరువులు కబ్జాలకు గురవుతున్నాయని వాటిని ప్రభుత్వమే రక్షించాలని సూచించారు. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటుపరం కాకుండా సంరక్షించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో సభ్యుల సెజ్ ల పేరుతో రైతుల నుండి సేకరించిన భూములను ఆ రైతులకు అప్పగించాలని డిమాండ్ చేశారు. అనంతరం లేపాక్షి పంచాయతీ కార్యదర్శి రమేష్ కు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గోవిందరెడ్డి, నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు నాగేంద్ర, శ్రీరామప్ప, వెంకటేశులు ,రహమత్ బీ, సంజీవప్ప, కూడా తదితరులు పాల్గొన్నారు.

# గుబులు రేపుతున్న కానిస్టేబుళ్లసస్పెన్షన్..!!!-దొంగలకు సహకరించడం పై విమర్శలు

## -లోతుగా దర్యాప్తు సాగిస్తున్న పోలీసు ఉన్నతాధికారులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న ఇద్దరు పోలీస్ కానిస్టేబుళ్ల వైఖరిని తీవ్రంగా పరిగణించిన పోలీసు ఉన్నతాధికారులు ఆ ఇద్దరి పై సస్పెన్షన్ విధించడం తీవ్ర చర్చనీయాంశమవుతోంది. ఇటీవల చిలమత్తూరు మండలం నల్ల బొమ్మన పల్లి సమీపంలో అత్తా కోడళ్ళ పై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డ సంఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర దుమారం లేపిన విషయం విదితమే. అప్పట్లో దీన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు హోం మంత్రి వంగలపూడి అనిత, డిజిపి ద్వారకా తిరుమలరావు లు తీవ్రంగా పరిగణించడంతో గంటల వ్యవధిలోని నిందితులను అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరు పరిచారు. తీగ లాగితే డొంక కదిలినట్లు ఈ వ్యవహారంపై లోతుగా దర్యాప్తు సాగించిన పోలీసు ఉన్నతాధికారులు సొంత శాఖలోని ఉన్న లొసుగులు బయటపడ్డాయి. ముఖ్యంగా సామూహిక అత్యాచారానికి పాల్పడ్డ నిందితులు అనేక దొంగతనాలు, దోపిడీలకు పాల్పడినట్లు పోలీసు రికార్డులు చెబుతున్నాయి. ఆయా సంఘటన వెనుక కొందరు పోలీసు శాఖలో పనిచేస్తున్న సిబ్బంది సహకారం అందించాలన్న అనుమానంతో ఆ దిశగా




దర్యాప్తు సాగించిన ఉన్నతాధికారులు ఇద్దరు కానిస్టేబుళ్ల ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ఈ తతంగం వెనుక మరో కొంతమంది పోలీస్ కానిస్టేబుళ్లు ఉన్నట్లు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. దొంగలను గుర్తించి వారిని పట్టుకోవాల్సిన పోలీసులు ఇలా వారికి సహకరించడం పై తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. కొందరు పోలీసులు సిఐ, ఎస్ఐలకు అనుకూలంగా ఉంటూ తమదైన శైలిలో వసూళ్లకు పాల్పడుతున్నట్లు విమర్శలు ఉన్నాయి. మరికొందరు మట్కా, జూదం వంటి వాటికి సహకారం అందిస్తూ వారం, నెలసరి మామూళ్లతోపాటు పండుగ మామూళ్లను కూడా వసూలు చేస్తున్నట్లు ఆ శాఖలో గుసగుసలు వినిపిస్తున్నాయి. అసాంఘిక కార్యకలాపాలు పాల్పడి వ్యక్తులకు సహకారం అందించడం పట్ల పోలీసు ఉన్నతాధికారులు తీవ్రంగా పరిగణించి ఆ దిశగా దర్యాప్తు సాగిస్తూ ఇంకా ఇలాంటి కార్యకలాపాలకు ఏఏ పోలీసులు సహకారం అందిస్తున్నారు, వారి వ్యక్తిగత జీవితం, ఆర్థిక లావాదేవీలు, తదితర వాటిపై కూడా పోలీసు ఉన్నతాధి కారులు దర్యాప్తు సాగిస్తున్నట్లు సమాచారం. హిందూపురం నియోజకవర్గం లో పనిచేసే కొందరు పోలీసులు కనీసం యూనిఫాం కూడా ధరించకుండా వసూళ్లే ధ్యేయంగా ఎప్పుడూ మఫ్టీ లోనే ఉంటూ దొంగలను పట్టుకుంటున్నట్టు నటిస్తూ అక్రమార్జనకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇలా వ్యవహరించే కానిస్టేబుళ్ల జాబితాను సిద్ధం చేసిన పోలీసు ఉన్నతాధికారులు ఆయా పోలీసుల పనితీరు, ప్రజలతో సంబంధాలు, వారు గడుపుతున్న విలాసవంతమైన జీవితం, వినియోగిస్తున్న కార్లు, ద్విచక్ర వాహనాలు, నివాసముంటున్న ఇళ్లు, నిర్మాణం చేసిన ఇళ్లు ఇలా ప్రతి అంశం పైన ఆరా తీస్తున్నట్లు సమాచారం. పలువురు పోలీసు అధికారులను ఉన్నతాధికారులు ప్రత్యేకంగా నియమించి ఆయా అంశాలపై సమగ్రంగా వివరాలు తెప్పించుకుని విచారణ సాగించినట్లు అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం. ఇందులో భాగంగానే తొలి విడతలో ఇద్దరు పోలీసు కానిస్టేబుళ్లపై చర్యలకు ఉపక్రమించిన ఉన్నతాధి కారులు మరో కొందరిపై కూడా వేటువేసే అవకాశం లేకపోలేదు అన్న అభిప్రాయాలు పోలీసు శాఖలో వ్యక్తమవు తున్నాయి. ఏదేమైనా ప్రజలను కాపాడాల్సిన పోలీసులే ఇలా దొంగలకు సహకరించడం పై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# త్వరలో 'పురం' మున్సిపల్ చైర్మన్ ఎన్నిక -క్యాంపుకు బయలుదేరిన కౌన్సిలర్లు

## -టిడిపి తో జతకట్టిన 16 మంది వైకాపా కౌన్సిలర్లు

ప్రజాభూమి, హిందూపురం టౌన్






హిందూపురం మున్సిపల్ చైర్మన్ ఎన్నిక రసవత్తరంగా మారిన నేపథ్యంలో తిరిగి వైకాపా నుంచి పలువురు కౌన్సిలర్లు తెలుగుదేశం పార్టీలోకి చేరడంతో ఏకపక్షంగా మారే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. త్వరలోనే హిందూపురం మున్సిపల్ చైర్మన్ ఎన్నికకు లైన్ క్లియర్ అయినట్లు సమాచారం రావడంతో ఆ పార్టీ అధిష్టానం కౌన్సిలర్లను క్యాంపుకు తరలించింది. టిడిపి కౌన్సిలర్లతోపాటు 16 మంది వైకాపా కౌన్సిలర్లు టిడిపిలోకి చేరి ఆ పార్టీ కౌన్సిలర్ తో సోమవారం సాయంత్రం క్యాంపుకు బయలుదేరారు. గత మున్సిపల్ ఎన్నికల సందర్భంగా వైకాపా ప్రభుత్వం అధికారంలో ఉండగా హిందూపురం మున్సిపాలిటీలో ఉన్న 38 వార్డుల్లో ఏకంగా 30 వార్డుల్లో అధికార వైకాపా కౌన్సిలర్లు విజయం సాధించగా ఆరు వార్డుల్లో తెలుగుదేశం, చెరో ఒక వార్డులో బిజెపి, ఎంఐఎం అభ్యర్థులుగా గెలుపొందారు. ఎన్నికల అనంతరం బిజెపి, ఎంఐఎం అభ్యర్థులు తెలుగుదేశం పార్టీలోకి చేరిపోయారు. దీంతో టిడిపి బలం 8 కి చేరింది. అప్పట్లో బీసీ సామాజిక వర్గానికి చెందిన కౌన్సిలర్ ఇంద్రజను మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్నుకోవడం జరిగింది. ఇదిలా ఉండగా సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఒక్కసారిగా మున్సిపాలిటీలో ముఖచిత్రం మారిపోయింది. ఎలాగైనా మున్సిపాలిటీలో పట్టు సాధించాలని స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రతిష్టాత్మకంగా తీసుకుని మున్సిపాలిటీని కైవసం చేసుకోవాలని భావించి ఈ దిశగా పావులు కదిపారు. దీంతో పదిమంది వైకాపా కౌన్సిలర్లు తెలుగుదేశం పార్టీ కండువా ను ఎమ్మెల్యే బాలకృష్ణ సమక్షంలో కప్పుకొన్నారు. దీంతో ఎమ్మెల్యే, ఎంపీ ఓటుతో తెలుగుదేశం పార్టీ బలం 20కి చేరుకుంది. తెలుగుదేశం పార్టీ చైర్మన్ అభ్యర్థిగా ఆరో వార్డు కౌన్సిలర్ డిఈ. రమేష్ కుమార్ పేరును ఎమ్మెల్యే ప్రతిపాదించారు. అయితే విజయవాడలో తుఫాన్ బీభత్సం కారణంగా మున్సిపల్ చైర్మన్ ఎన్నిక ఆలస్యం కావడంతో టీడీపీలోకి చేరిన పదిమంది వైకాపా కౌన్సిలర్లలో నలుగురు తిరిగి వైకాపాలోకి వెళ్లిపోయారు. దీంతో మళ్లీ తెలుగుదేశం బలం పడిపోయింది. ఈ నేపథ్యంలో తెలుగుదేశం శ్రేణులు ఒకింత ఢీలా పడ్డాయి. అయితే ఎమ్మెల్యే అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ఎలాగైనా మున్సిపల్ చైర్మన్ స్థానాన్ని తెలుగుదేశం ఖాతాలో వేసుకోవాలని భావించి తమదైన శైలిలో పావులు కలిపారు. తెలుగుదేశం పార్టీ చైర్మన్ స్థానాన్ని చేజిక్కించుకునేలా సీనియర్ నేతలకు బాధ్యతలు అప్పగించారు. దీంతో మళ్లీ వైకాపాకు చెందిన ఎనిమిది మంది వైకాపా కౌన్సిలర్లు తెలుగుదేశం పార్టీలోకి చేరారు. దీంతో కూటమి కౌన్సిలర్లతోపాటు వైకాపాలోకి చేరిన వారితో కలుపుకొని టిడిపి బలం 24 చేరుకుంది. దీంతో మున్సిపల్ చైర్మన్ స్థానం మళ్లీ తెలుగుదేశం పార్టీ కి అనుకూలంగా మారింది. ఇకపోతే మరో వారం లోపు మున్సిపల్ చైర్మన్ ఎన్నిక నిర్వహించే అవకాశం ఉండడంతో కౌన్సిలర్లు ఎవరు చేజారి పోకుండా ఉండేలా తెలుగుదేశం అధిష్టానం ఆదేశం మేరకు స్థానిక సీనియర్ నేతలు కౌన్సిలర్లను క్యాంపుకు తరలించారు. కూటమి కౌన్సిలర్లతోపాటు వైకాపాకు చెందిన 16 మంది కౌన్సిలర్లు క్యాంపుకు వెళ్లినట్లు సమాచారం. కాగా మరో ఆరుగురు వైకాపా కౌన్సిలర్లు సైతం లోపాయికారి ఒప్పందం మేరకు చైర్ పర్సన్ ఎన్నిక జరిగితే గైర్హాజరు అవుతారన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశం మేరకు సీనియర్ టిడిపి నాయకులు ప్రత్యేక బస్సులో కౌన్సిలర్లతోపాటు పలువురు కుటుంబ సభ్యులను క్యాంపుకు తీసుకెళ్లారు. ఎన్నికల కమిషన్ తేదీ ప్రకటించిన వెంటనే నేరుగా కౌన్సిలర్లను మున్సిపల్ కార్యాలయానికి తోడుకొని వచ్చేలా ప్రణాళిక రూపొందించుకున్నట్లు తెలుస్తోంది.ప్రస్తుతం క్యాంపుకు వెళ్లిన 24 మంది కౌన్సిలర్లతోపాటు ఎంపీ, ఎమ్మెల్యే ఓటుతో తెలుగుదేశం పార్టీకి 26 సంఖ్యాబలం ఉండడంతో ఆ పార్టీ చైర్మన్ గా డిఈ.రమేష్ కుమార్ ఎన్నిక లాంఛనమే. ఎన్నిక సజావుగా జరిగితే తిరిగి మున్సిపాలిటీలో తెలుగుదేశం పాగా వేయడం ఖాయం.

v Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677